సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఆదివారం | 7 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 217

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi
విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం శుద్ధ విదియ తె.4.16, పుష్యమి పూర్తి, వర్జ్యం మ.1.23 నుంచి 3.04 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.50 నుంచి 5.42 వరకు

# విభజన సమస్యలే అజెండా



- ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం
- నలభై ఐదు నిమిషాల పాటు భేటీ
- రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా పరిష్కారాలకు అన్వేషణ
- మంత్రుల కమిటీ ఏర్పాటుకు అన్ని రంగాలు సిద్ధం
- ఇరు రాష్ట్రాల నేతలకు అన్ని రంగాలపై అవగాహనకు రెడీ అవుతున్న నేతలు



6లో

జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో శనివారం నిర్వహించిన ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిల కీలక భేటీ ముగిసింది. దాదాపు గంటా నలభై ఐదు నిమిషాల పాటు వీరి భేటీ కొనసాగింది. పది ఏళ్లుగా పరిష్కారం కాని రాష్ట్ర విభజన సమస్యలపై పరిష్కారానికి ఏపీ, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని భేటీలో నిర్ణయించారు. మంత్రులతో ఓ కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని రెండు రాష్ట్రాల సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. మంత్రుల కమిటీలో తెలంగాణ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉండే అవకాశం ఉంది. షెడ్యూల్ 9, 10లోని అంశాలపై చర్చించారు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా పరిష్కారం చూడాలని భావిస్తున్నారు. మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. భేటీ ముగిసిన తరువాత రెండు రాష్ట్రాల సీఎంలు, వారి బృందం డిన్నర్ చేస్తున్నట్లు సమాచారం. డిన్నర్ అనంతరం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో భేటీకి సంబంధించిన నిర్ణయాలు వెల్లడించారు.

### ప్రధానంగా చర్చించిన అంశాలు

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు పెండింగ్ విద్యుత్తు బిల్లులు విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాలు, ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు, హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం, లేబర్ సెస్ పంపకాలు ఉద్యోగుల విభజన అంశాలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కేంద్ర బడ్జెట్‌పై బాబు ఆశలు

- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు
- అమరావతి, పోలవరం వంటి భారీ ప్రాజెక్టులు
- రుణ పరిమితి పెంపుతోపాటు గ్రాంట్లపై ఆశలు
- బాబు తొలి పర్యటనలో వీటిపై కేంద్ర మంత్రులతో చర్చలు
- సానుకూలంగా ప్రధాని నరేంద్ర మోడీ



3లో

ఈ నెల 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెంచుకుంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, అమరావతి, పోలవరం వంటి భారీ ప్రాజెక్టులకు నిధులు పెద్ద ఎత్తున అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టు ప్రారంభానికి అవసరమైన నిధులతోపాటు నిర్మాణ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు తప్పనిసరి.

## జూలై 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు



6లో

23న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## ఇదేనా మీ పాంచ్ న్యాయ్?



6లో

- ఫిరాయింపుదార్లతో రాజీనామా చేయించి ఎన్నికల్లోకి వెళ్లే దమ్ముందా?
- ఉప ఎన్నికలొస్తే అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం
- బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాల్సిందే
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది
- నిరుద్యోగులకు ఉద్యోగాల్లేవు... కాంగ్రెసోళ్లకు మాత్రం ఉద్యోగాలొచ్చాయ్

## అంతా ఇంతే!




అందర్నీ అడిగి ఒకేసారి అక్కడికి పంపిస్తే పోలా

## వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలి

- గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాప్ ఏర్పాటు చేయండి
- సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ప్రదర్శన పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



2లో

వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృాష్టి చేయవచ్చునీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృాజనాత్మకంగా ఆలో చించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమిచవచ్చుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు.

## బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



6లో

- బోనాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు మంజూరు
- తెలంగాణ బోనాల దశాబ్ది ఉత్సవాల పేరుతో నిర్వహణ
- దేవాలయ కమిటీలకు చెక్కుల పంపిణీ
- ఉజ్జయినీ మహంకాళి బోనాలలో పాల్గొననున్న సిఎం రేవంత్ రెడ్డి
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో

## అటు నితీష్ ఇటు చంద్రబాబు



2లో

- మోడీకి బడ్జెట్ కత్తి మీద సాము ?
- కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్నడూ చూడని విచిత్ర పరిస్థితి

కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్నడూ చూడని విచిత్రమైన పరిస్థితిని చూస్తున్నారు. ఒక వైపు ప్రత్యేక హోదా ఇవ్వమని జేడీయూ అధినేత బీహార్ సీఎం నితీష్ కుమార్ అల్టిమేటం లాంటిదే జారీ చేశారు.



## ఇద్దరు సీఎంలు కలిసిన వేళ

హైదరాబాద్.... రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీపై సర్వత్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ప్రత్యేక భేటీకి హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికైంది. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలతో పాటు షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజనపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగుతోంది. సమావేశం ముగిసిన అనంతరం ఉమ్మడి ప్రెస్‌మీట్ ఉండే అవకాశం ఉంది. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రులో భేటీలో ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు కందుల దుర్గేష్, సత్యప్రసాద్, బీసీ జనార్థన్‌రెడ్డి పాల్గొనగా..తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఏపీ,తెలంగాణ సీఎస్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబును సన్మానించి..కాళోజీ రాసిన నా గొడవ పుస్తకాన్ని బహూకరించారు రేవంత్‌రెడ్డి. నిజాం కాలం నుంచి 1980ల వరకూ పాలన..ఏళ్లతరబడి సాగిన తెలంగాణ ప్రజాఉద్యమాలపై ఈ పుస్తకంలో ప్రస్తావించారు ప్రజాకవి కాళోజీ. ఇక చంద్రబాబు.. రేవంత్‌రెడ్డికి తిరుమల శ్రీవారి ప్రతిమతో పాటు శ్రీవారి ప్రసాదాన్ని అందించారు. ప్రజాభవన్ భేటీలో విభజన సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది.

# అటు నితీష్ ఇటు చంద్రబాబు

### ● మోడీకి బడ్జెట్ కత్తి మీద సాము ?
### ● కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్నడూ చూడని విచిత్ర పరిస్థితి



న్యూఢిల్లీ,,, కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్నడూ చూడని విచిత్రమైన పరిస్థితిని చూస్తున్నారు. ఒక వైపు ప్రత్యేక హోదా ఇవ్వమని జేడీయూ అధినేత బీహార్ సీఎం నితీష్ కుమార్ అల్టిమేటం లాంటిదే జారీ చేశారు. అది కనుక వీలు కాకపోతే ఏకంగా లక్షా పాతిక వేల కోట్ల అతి పెద్ద ఆర్ధిక ప్యాకేజి ఇవ్వమని కూడా మరో షరతు పెట్టారు. జేడీయూకు 12 మంది ఎంపీలు ఉన్నా లోక్ జన్ శక్తి పార్టీ మాజీ సీఎం మాజీ పార్టీకి కలుపుకుని మరో అయిదు ఎంపీలు ఉన్నారు. ఇలా చూస్తే 17 మంది ఎంపీలతో జేడీయూ ఎన్డీయే ప్రభుత్వాన్ని పరీక్షిస్తోంది.

కార్పొరేష్ట్లు టీడీపీ క్కు..మంచిదేనా? ఇక మూడు రోజుల పాటు ఢిల్లీ టూర్ వేసిన చంద్రబాబు ప్రత్యేక హోదా అన్న మాట వాడలేదు కానీ ఆయన కూడా భారీ ఆర్ధిక ప్యాకేజీ ని కేంద్రం నుంచి కోరుతున్నారు అని తెలుస్తోంది. అది అన్నీ కలుపుకుని లక్ష కోట్ల రూపాయల దాకా ఉండొచ్చు అని అంటున్నారు. ఈ మేరకు ఆర్థిక ప్యాకేజీ ఇస్తే తప్ప ఏపీ అభివృద్ధి పథంలో సాగేలా లేదు అని చంద్రబాబు కేంద్ర పెద్దలకు నివేదించినట్లుగా తెలుస్తోంది. ఇందులో యాభై వేల కోట్ల రూపాయల దాకా అమరావతి రాజధానికే నేరుగా నిధులు కోరినట్లుగా తెలుస్తోంది. అలాగే పోలవరం ప్రాజెక్టుకు అర్జెంటుగా 12 వేల కోట్ల రూపాయలు ఇతర ప్రాజెక్టులకు కూడా భారీ మొత్తాలు కలుపుకుని లక్ష కోట్లు ఉండాలని బాబు సీఎం హోదాలో కేంద్రానికి వినతి చేసినట్లుగా ఉంది.

నితీష్ కుమార్ కాస్తా డిమాండ్ చేసే లెవెల్ లో కోరుతున్నారు. చంద్రబాబు కేంద్ర పెద్దలను స్మూత్ గా కోరుతున్నారు. అంతే మిగిలినది అంతా సేం టూ సీం అని అంటున్నారు. ఈ నిధులు ఇవ్వాలీ అంటే కేంద్రం ఆలోచించుకోవాల్సిందే. ఎందుకంటే కేంద్రం వద్దా నిధుల సమస్య ఉంది. ఏకంగా ఒ150 వేల లక్షల కోట్ల దాకా అప్పు కేంద్రం చేసి ఉంది. అందులో లక్ష కోట్ల రూపాయల దగ్గరగా పదేళ్లలోనే చేసినా అప్పుగా ప్రచారం లో ఉన్న మాట.

ఇక కేంద్ర బడ్జెట్ అయితే ఇరవై లక్షల దాకా ఉంటుంది. అందులో బీహార్ కి లక్షా పాతిక వేల కోట్ల ఆర్ధిక ప్యాకేజి ఏపీకి లక్ష కోట్ల ఆర్ధిక ప్యాకేజీ ఇవ్వాలంటే కేంద్ర బడ్జెట్ ఏ మాత్రం అవకాశం ఇస్తుందో తెలియదు. ఒకవేళ అనుకున్న విధంగా ఆర్థిక ప్యాకేజి ఇవ్వకపోతే జేడీయూ టీడీపీ ఏమి చేస్తాయన్నది కూడా ఆలోచించాల్సి ఉంది. మొత్తం మీద కేంద్ర బడ్జెట్ ని ఈ నెల 22 లేదా 23వ తేదీలలో ప్రవేశపెడతారు అని అంటున్నారు. ఈ బడ్జెట్ లో బీజేపీ ప్రయార్టీలు వేరేగా ఉన్నాయి. అయితే ఎన్డీయే ప్రభుత్వానికి ప్రాణ వాయువుని ఇస్తున్న టీడీపీ జేడీయూ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుకోక పోతే ఆగస్ట్ సంక్షోభం కేంద్రంలో తప్పేట్లు లేదు అని అంటున్నారు. ఇవన్నీ గమనించిన మీదటనే బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం కూలిపోతుంది అని కామెంట్స్ చేస్తున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ మీద గంపెడు ఆశలు పెట్టుకుంది. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ఉదారంగా నిధులను కేటాయిస్తే దానిని బట్టి రాష్ట్ర బడ్జెట్ సంగతి ఒక కొలిక్కి తేవాలనుకుంటోంది. మొత్తానికి మోడీకి ఈసారి బడ్జెట్ కత్తి మీద సాముగా మారుతోంది అని అంటున్నారు.

## కాళేశ్వరం పంప్ హౌస్ ఇంజినీర్లను విచారించనున్న పీసీ ఘోష్ కమిషన్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ హౌస్ ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి పంప్‌హౌస్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించనుంది. ఈ మూడు పంప్‌హౌస్‌లకు చెందిన సీఈ నుంచి ఏఈఈల హోదాల్లో పనిచేసే ఇంజినీర్లు సోమవారం కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. కాళేశ్వరానికి సంబంధించిన దస్త్రాలు ఇవ్వాలని ఇదివరకే ప్రభుత్వానికి కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రెండు వారాల్లోగా అన్ని దస్త్రాలు అప్పగించాలని స్పష్టం చేసింది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నుంచి తుది నివేదికలు కోరింది. పుణెలోని సీడబ్ల్యూపీఆర్‌కు తమ ప్రతినిధిని పంపించి కమిషన్ అధ్యయనం చేయించింది.

నిపుణుల కమిటీ నుంచి కూడా పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కోరింది. అఫిడవిట్ల పరిశీలన తర్వాత నోటీసులు జారీ చేయనుంది.

## మంత్రితో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ

తెలంగాణ ఐటీ శాఖ మంత్రిని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం సచివాలయంలో కలిశారు. వీరి భేటీ గురించి గులాబీ అధిష్టానం గుబులు పడుతుందేమో. అస్సలు అవసరం లేదు. ఎందుకంటే వీళ్లది మర్యాదపూర్వక భేటీ అట! వారి వారి నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రిగారిని అడిగారట.. 'మర్యాద'పూర్వకంగానే సుమీ. కానీ నమ్మకాల్లేవ్ దొర. ఇలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిశామంటారు. నాలుగు రోజుల్లో కండువాలు మార్చేస్తారు.. ఇవన్నీ మాకు తెలియవా అని జనాలు మాట్లాడుకుంటున్నారు. అసలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరతారు అని చెప్పింది మొదలు వరుసపెట్టి నలుగురు ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. రేపు ఇంకో ఐదు మంది చేరతారు అని పొద్దున్న కాంగ్రెస్ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. ఇలాంటి సమయంలో కచ్చితంగా ఐదుగురు ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గుంపుగా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశాము అని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది.

రంగారెడ్డి జిల్లా ఇంచార్జి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని సచివాలయంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేలు బండారు లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణ రావు, అరికెపుడి గాంధీ, మర్రి రాజశేఖర్, వివేకానంద లు మంత్రితో భేటీ అయ్యారు.

## కేరళను భయపెడుతున్న బ్రెయిన్ ఈటింగ్ అమీబియా



న్యూఢిల్లీ ... కేరళలో చిన్నారులు బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు పిల్లలు చనిపోయారు. తాజాగా ఉత్తర కేరళ పయోలిలో నివసిస్తున్న 14 ఏళ్ల బాలుడు ఇన్‌ఫెక్షన్ బారినపడ్డాడు. ఇన్‌ఫెక్షన్‌ను త్వరగా గుర్తించి విదేశాల నుంచి తెప్పించిన మందుల వాడడం వల్ల ప్రాణాపాయం తప్పిందని వైద్యుడు తెలిపారు. కలుషిత నీటిలో జీవించే అమీబా బ్యాక్టీరియా వల్ల అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ వస్తుంది. ఇది అరుదైన బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్. కేరళలో ఈ తరహా కేసులు మే నుంచి నమోదవుతున్నాయి. ఇప్పటికవరకూ ఇన్‌ఫెక్షన్ బారినపడ్డ వారంతా పిల్లలే. ఇప్పటికే ముగ్గురు చనిపోయారు. ప్రస్తుతం 14 ఏళ్ల బాలుడికి చికిత్స చేస్తున్నాం. ఇన్‌ఫెక్షన్‌ను త్వరగా గుర్తించి, విదేశాల నుంచి తెప్పించిన మందుల వాడడం వల్ల ప్రాణాపాయం తప్పింది అని వైద్యుడు తెలిపారు. ఈ పరాన్నజీవి ముక్కు ద్వారా లోపలికి ప్రవేశిస్తుంది. కాబట్టి స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వెళ్లినపుడు నోస్ క్లిప్‌లు ధరించాలని చెబుతున్నారు. క్లోరినేటెడ్ స్విమ్మింగ్ పూల్స్‌లో మాత్రమే ఈతకు వెళ్లాలని సూచిస్తున్నారు. ఈ తరహా కేసులు గతంలో 2023, 2017లో రాష్ట్రంలోని తీరప్రాంత అలప్పుజా జిల్లాలో నమోదయ్యాయి.

## వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలి



### ● గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయండి ● సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజెమెంట్ ప్రదర్శన పరిశీలించిన పవన్ కళ్యాణ్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చునీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమించవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాలిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ (ఎస్.ఎల్.ఆర్.ఎం.) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, ఎస్.ఎల్.ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సి.శ్రీనివాసన్, శాసనమండలి సభ్యులు శ్రీ పి.హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాసన్ పర్యావరణహితంగా వ్యర్థాల నిర్వహణకు చేపట్టాల్సిన విధానాలను తెలియచేశారు. చెట్ల నుంచే రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తరవాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతోందనీ, వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగపడుతుందనీ, ఈ విషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఇబ్రహీంపట్నం సమీపంలోని జూపూడిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, అనంతరం అక్కడ చేపట్టిన మొక్కల పెంపకాన్ని వివరించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ స్థానిక సంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్ గా మారుతోందనీ, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అనుభవం ఉన్న నిపుణులతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేశారు. ఈ విధమైన వర్క్ షాపులు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగి చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలు పెరుగుతాయన్నారు. ఉపాధి అవకాశాలు వస్తాయనీ, పర్యావరణానికీ మేలు కలుగుతుందన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో సహకార శాఖ ఉద్యోగులు ప్రభుత్వానికి అన్ని విధాల అండగా ఉంటాం




ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈరోజు ఏపి కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఫణి పేర్రాజు గారి అధ్యక్షతన విజయవాడలో సహకార భవన్ నందు జరిగినది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 26 జిల్లాలు మరియు కమిషనర్ కార్యాలయం యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్రంలో గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తూ ముఖ్యమంత్రి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు. అదేవిధంగా సహకార ఉద్యోగులు ఎల్లవేళలా రాష్ట్ర పురోభివృద్ధికి ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని తీర్మానం ద్వారా తెలియచేశారు. ఈ సమావేశంలో, గత నెలలో పదవీవిరమణ పొందిన జనరల్ సెక్రటరీ స్థానంలో కొత్త జనరల్ సెక్రటరీ గా గుంటూరు జిల్లాకు చెందిన జి.సురేష్ నాయుడు ఎన్నికయ్యారు. అదే విధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాశం జిల్లా నుండి కె. వెంకటేశ్వర్లు, జోనల్ సెక్రటరీ గా అన్నమయ్య జిల్లాకు చెందిన ఎం. శ్యాంప్రకాష్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ లుగా రాజమహేంద్రవరం కి చెందిన వి.సత్యనారాయణ. హెడ్ ఆఫీస్ కి చెందిన కె శివయ్య సెక్రటరీలుగా హెడ్ ఆఫీస్ కి చెందిన కె.రాజు మరియు అనకాపల్లి జిల్లా కు చెందిన బి. గీతావాణి మరియు కేడర్ సెక్రటరీలుగా కె.సుభాష్ చంద్ర అజాద్ , జి. హుస్సేన్ భాషా ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఫణి పేర్రాజు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని దానికి సహకార శాఖ ఉద్యోగులందరూ అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న విధానాలు వలన క్షేత్రస్థాయిలో సహకార ఉద్యోగులు తీవ్రమైన ఒత్తిడికి గురువడమే కాకుండా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడవలసి వచ్చిందని జగనన్న పాలవెల్లువ పథకానికి సంబంధించి ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు సహకార ఉద్యోగులను ఇబ్బంది పెట్టడమే కాకుండా నెలకి 15 నుంచి 20వేల రూపాయలు ప్రయాణ ఖర్చులకు7 జీతం నుండి చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడిన ఏర్పడింది అని ఒక్క రూపాయి కూడా బిల్లులు చెల్లించడం కానీ రవాణా సదుపాయం కల్పించడం గానీ చేయలేదని అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా ఎన్సీడీసీ నుండి రాష్ట్రానికి వచ్చిన 139 కోట్ల ్రూ ఫండ్స్ జిల్లాలకు విడుదల చేయకుండా ఆ పథకం కింద పనిచేసే ఉద్యోగులకు 22 నెలలు జీతాలు చెల్లించకుండా ఆపేసారని వాపోయారు.

## వైసీపీ కార్యకర్త అజయ్‌ను పరామర్శించిన జగన్

### ● అండగా ఉంటానని భరోసా ఇచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్ ● నిర్ధాక్షణ్యంగా దాడికి దిగడం దారుణం ● పులివెందులలో ఇలాంటి సాంప్రదాయం లేదు ● ఈ చెడు సాంప్రదాయ బీజం రేపు టీడీపీ కార్యకర్తలకు చుట్టుకొంటుంది ● ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పులివెందులలో పాతికేళ్ల యువకుడు అజయ్ మీద తెలుగుదేశం పార్టీ నేతలు నిర్ధాక్షిణ్యంగా దాడిచేసిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్.జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. పులివెందులలో ఇంతవరకు ఇలాంటి సాంప్రదాయం లేదని ఎన్నికలు అయిపోయిన తర్వాత తమకు ఓటు వేయని వారి పై దాడి చేసి కొట్టే కార్యక్రమం ఎప్పుడూ జరగలేదన్నారు. కేవలం రాష్ట్ర వ్యాప్తంగా ఒక భయానక వాతావరణం క్రియేట్ చేయడానికే ఈ తరహా దాడులు దగ్గరుండి చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ తరహా దాడులతో ఏం సాధిస్తారని శ్రీ వైయస్.జగన్ అధికార తెలుగుదేశం పార్టీని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు ఈ రకమైన దాడులకు పాల్పడ్డం ద్వారా చెడు సాంప్రదాయానికి బీజం వేస్తున్నారని రేపు పొద్దున్న మరల టీడీపీ కార్యకర్తలకు ఇది చుట్టుకొంటుందని జగన్ హెచ్చరించారు. ఈ మాదిరిగా భయాందోళనలు క్రియేట్ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారిపై దాడులకు పాల్పడ్డం ద్వారా చంద్రబాబు నాయుడు ఒక తెలియని ఆనందం పొందుతున్నారన్నారు. ఈ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక భయాన్ని క్రియేట్ చేయాలనుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసిన జగన్ మోహన్ రెడ్డి, ఇలాంటి దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరని అధికారం మారిన రోజున చంద్రబాబు నాయుడు చేస్తున్న ఈ అన్యాయాలు శిశుపాలుని పాపాలు మాదిరిగా పండే రోజు వస్తుందని హెచ్చరించారు. ఆ రోజున ఇవాళ చేస్తున్న చెడు సాంప్రదాయం తనకే చుట్టుకుంటుందన్నారు. ఇవాళ అధికార తెలుగుదేశం పార్టీ చేతిలో దెబ్బలు తగిలిన ప్రతి ఒక్కరూ కూడా రేపొద్దున్న ఇదే మరలా అటువైపు చేసేదానికి మీ అంతట మీరే బీజం వేస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నాయుకులుగా ఉన్న మనలాంటి వాళ్లం ఇలాంటివి ప్రోత్సహించాల్సిన పని రాకూడదు, జరగకూడదదని హితవు పలికారు. ఈ తరహా దాడులకు పాల్పడే సాంప్రదాయం సరికాదని వీటిని ఆపమని చంద్రబాబునాయుడు గారిని మరొక్కసారి హెచ్చరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంతో సహా, ఏ వ్యవస్థ సరిగ్గా జరగడం లేదని, వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. తెలుగుదేశం పార్టీ చేసిన మోసపూరిత వాగ్దానాల వలన మాకు రావాల్సిన పదిశాతం ఓట్లు మీకు వచ్చాయన్న జగన్.. ప్రజలు మీ దగ్గర నుంచి మీరిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆశిస్తున్నారన్న విషయాన్ని అధికార పార్టీకి గుర్తు చేశారు. రైతుభరోసా డబ్బులు అందక అన్నదాతలు, అమ్మఒడి అందక పిల్లల తల్లులు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. నెలనెలా అక్కచెల్లెమ్మలకు రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటింటికీ ఉద్యోగం, అది ఇవ్వలేకపోతే రూ.3వేలు నిరుద్యోగభృతి ఇస్తామన్న విషయాన్ని గుర్తు చేసిన జగన్, వాటి కోసం ఆ పిల్లలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు ఏవీ చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా భయాందోళనలు మాత్రమే క్రియేట్ చేసే దుర్బుద్ధిని, చేసే దుశ్చర్యలను ఆపాలన్నారు. శిశుపాలుని పాపాల పండినట్టుగా వేగంగా చంద్రబాబు పాపాలు పండుతున్నాయన్న విషయాన్ని తను మర్చిపోవద్దని మరొక్కసారి హెచ్చరిస్తున్నానన్నారు.

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి పీతల సుజాత

### ● సాక్షిలో తప్పుడు రాతలపై మాజీ మంత్రి పీతల సుజాత ఆగ్రహం ● రాష్ట్రాన్ని అప్పుల కూప్పగా మార్చి... అప్పుడే అన్ని అమలు చేయాలంటూ పెడబొబ్బలు ● వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం చేశారు ● మాచర్లలో అరాచకం సృష్టించిన ఖైదీని పలకరించేందుకు వెళ్లిన జగన్ రెడ్డి ఎలాంటి వాడో ప్రజలే అర్థం చేసుకున్నారు ● మాట తప్పడం... మడమ తిప్పడం జగన్ రెడ్డికి మాత్రమే తెలుసు ● చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తారు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు సాక్షి, జగన్ రెడ్డి తీరు ఉందని అధికారంలో ఉన్న ఐదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి... అరాచకాలు, హత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్ కు ఏపీని కేరాఫ్ గా మార్చి.. నేడు కూటమి అధికారం చేపట్టి నెల కూడా గడవకముందే అప్పుడే హామీలన్నీ అమలు చేయాలంటూ పెడబొబ్బలు పెట్టడం సిగ్గుచేటని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

**పీతల సుజాత మాట్లాడుతూ :** మాట తప్పడం మడమ తిప్పడం జగన్ రెడ్డికి మాత్రమే తెలుసు... మా నాయకుడు మాట ఇస్తే తప్పరు ఖచ్చితంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం. ఒక్కొక్కటిగా నెరవేరస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రజలు ఛీ కొట్టినా జగన్ కు బుద్ధి రాకపోవడం సోచనీయం. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు తీసుకొని నెలకూడా కాకుండానే సాక్షిలో తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు. వైసీపీ, సాక్షి దిగజారుడు తననానికి నిదర్శనం ఇది. వైసీపీ పాలనలో అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రజలకు వైసీపీ కల్పించిన ఇబ్బందులను చంద్రబాబు తొలగిస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు పెట్టారు. దాదాపు 65 లక్షల మందికి రూ. 4,408 కోట్లు అట్టహాసంగా రికార్డు స్థాయిలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేశారు. పెంచిన వెయ్యితో కలిపి రూ. 7000 పింఛన్ ఇంటి వద్దే అందించారు. ఇవి మీ కంటికి కనిపంచడంలేదా..? వాలంటీర్లు లేకుంటే పింఛన్ల పంపిణీ చేయలేని మీరు 60మంది అవ్వతాతలను చంపిన మీరు తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు. ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి మీకు లేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పాం ... ఖచ్చితంగా అమలు చేస్తాం. సాక్షిలో రాసిన ఆడబిడ్డ నిధిని కూడా అందిస్తాం ... జగన్ రెడ్డిలా మాట ఇచ్చి మడమ తప్పే ప్రభుత్వం కాదు. ఆడ బిడ్డ నిధి నియమ నిబంధనలకు అర్హులైన వారందరికి అందిస్తాం. సాక్షిలో రాతలు జగన్ రెడ్డి భార్య భారతి రెడ్డి ఒక మహిళా ఓటర్ అని ఆమెకు కూడా ఆడబిడ్డ నిధిని వర్తింప చేయమని రాసినట్లు ఉంది. 2019 లో వైసీపీ గవర్నమెంట్ వచ్చాక అమ్మఒడి కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పారు. మరి ఎప్పుడు అమలు చేశారు? ఎంత మందికి ఇచ్చారు? అందులో స్కూల్ మెయింటెన్స్ అంటూ కోతలు పెట్టి పిల్లలను మోసం చేశారు. అదికూడా అధికారం చేపట్టిన సంవత్సరం తారువాత అమ్మఒడిని అమలు చేశారు. పత్రిక, టీవీ ఉందని తప్పుడు రాతలు రాస్తే ప్రజలు నమ్ముతారని అనుకోకండి. ఇకనైనా జగన్ భ్రమనుండి బయటకు రావాలి. ఆకాశం మీద ఉమ్మివేస్తే తిరిగి మీ మీదే పడుతుంది అది మీరు గుర్తు పెట్టుకోవాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో నెట్టారు. దాదావు రూ. 2 లక్షల కోట్ల బకాయిల పెట్టారు అవి ఎవరు తీర్చాలి? మీరు దోచుకుని దాచుకుని పోయారు మీరు తిన్న సొమ్ములకు కూటమి భాద్యత వహించాలా? అభివృద్ధి సంక్షేమానికి కూడా తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు. చంద్రబాబును గాని కూటమి ప్రభుత్వాన్ని గాని ప్రశ్నించే హక్కు మీకు లేదు. ఆసరా పేరుతో మహిళలకు అన్యాయం చేశారు. చేయూత పేరుతో చేతివాటం చూపించారు. వంద హామీలు ఇచ్చి 80 హామీలు అమలు చేయలేదు. అందుకే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారు. మీకు ఉన్న 151 ఎమ్మెల్యేల్లో మధ్యలో ఉన్న ఐదును తీశారు. ఈసారి ఉన్న పదకొండులో ఒకటి లేపేస్తారు. వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు. ఆ కుటుంబాల బాధ ఎవరు తీరుస్తారు. చంద్రన్న మహిళా పక్షపాతి. మహిళలకు కోసం చంద్రబాబు ఏదైనా చేస్తారన్న నమ్మకంతోనే చంద్రబాబుకు ప్రజలు అవకాశం ఇచ్చారు. మిస్ అయిన అమ్మాయిలను చట్టం ద్వారా కనుక్కుని వారి దగ్గరకు చేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది.

## డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి : మొక్కలు నాటిన బిజెపి నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించిన ఏక్ పేడ్ మా కే నామ్ , హెల్త్ ఇండియా, క్లీన్ ఇండియా కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల, సురభి రవీందర్ రావు, భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు, డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో శంశిగూడ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం మరియు క్లీన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ చెరువును సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని, అలాగే ఆగిపోయిన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని, మరియు మహంకాళి నగర్‌లో కాలనీ రోడ్లకు నిధులు మంజూరైన ఇంతవరకు పూర్తి చేయలేదని ఇలాంటి సమస్యలు స్థానిక కాలనీ వాసులు మా దృష్టికి తీసుకువచ్చారని, ప్రజల కోసం , ప్రజా సమస్యలపై పోరాడడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలువుతూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మణిభూషణ్, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ చెన్నమనేని స్రవంతి, బిజెపి నాయకులు రామరాజు, నరేందర్ రెడ్డి ,కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, అరుణ్ కుమార్, కేశవులు, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి రఘు, గోపాల్ రావు, బాలు యాదవ్, సాయి ,నరేష్, సురేష్, సుధాకర్, నరసింహ చారి , భాస్కర్ రెడ్డి,,విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్, శ్రీనివాసులు ,చాంద్, రాజు, నరసింహ మొదలగు వారు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై బాబు ఆశలు

- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు
- అమరావతి, పోలవరం వంటి భారీ ప్రాజెక్టులు
- రుణ పరిమితి పెంపుతోపాటు గ్రాంట్లపై ఆశలు
- బాబు తొలి పర్యటనలో వీటిపై కేంద్ర మంత్రులతో చర్చలు
- సానుకూలంగా ప్రధాని నరేంద్ర మోడీ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెంచుకుంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, అమరావతి, పోలవరం వంటి భారీ ప్రాజెక్టులకు నిధులు పెద్ద ఎత్తున అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టు ప్రారంభానికి అవసరమైన నిధులతోపాటు నిర్మాణ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు తప్పనిసరి. ఇప్పటికే 80 శాతం పూర్తయిన అమరావతిలోని ప్రభుత్వ భవనాల పనులను తిరిగి ప్రారంభించడానికి నిధులు అవసరం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తదితరులు వీటిని పరిశీలించి, అసంపూర్తిగా ఉన్న ఈ భవనాలను త్వరగా పూర్తి చేయాలనే భావనకు వచ్చారు. ఈ నిర్మాణాలు ప్రారంభం అయితే శాసన సభ్యులు, హై కోర్టు జడ్జిలు, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు వాటిల్లో నివాసం ఉంటారు. తద్వారా రాజధాని పనులు వేగంగా జరుగుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో కలుగుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఉన్నారు. వీటిని సత్వరం పూర్తి చేయడానికి నిధులు విడుదల తప్పనిసరి. అటు పోలవరం, ఇటు అమరావతి పనులు త్వరగా ప్రారంభం అయితేనే కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో నమ్మకం కలుగుతుంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లి పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదితోపాటు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లకు ఈ విషయాలను స్పష్టం చేశారు. ప్రధాని కూడా రాష్ట ప్రతిపాదనల పట్ల సుముఖత వ్యక్తం చేయడంతో కేంద్ర బడ్జెట్ పై కూటమి ప్రభుత్వం ఆశలు పెంచుకుంది. ఎన్నికల ముందు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు. ఇప్పుడు మిగిలిన ఎనిమిది నెలల కాలానికి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రతిపాదించనున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పెన్షన్ రూ 4 వేలకు పెంచి అమలు చేస్తున్నారు. ఆర్థికంగా పరిస్థితి ఆశాజనకంగా లేకపోవటంతో ఇతర హామీల అమలు పైన ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెన్షన్ పొందుతున్నవారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించడానికి ఒకవైపున చర్యలు తీసుకుంటూనే మరో వైపు ఖర్చులు తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే 2.50 మంది బోగస్ పెన్షన్ దారులున్నట్టు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ నెల 1వ తేదీన పెన్షన్లు చెల్లింపు సమయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు కూడా సచివాలయ సిబ్బందితో ఉండటంతో అనర్హుల బండారం బయట బడింది.

పార్టీ నాయకులే బోగస్ పెన్షన్ దారుల వివరాలను అధికారులకు అంద చేశారు. వీరిని తొలగించడం ద్వారా ప్రభుత్వంపై కొంత ఆర్థిక భారం తప్పుతుంది. కేంద్ర బడ్జెట్ కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

కేంద్రం ప్రతిపాదించే బడ్జెట్ అంచనాల్లో ఏపీకి సహకరించే విధంగా కేంద్ర నిర్ణయాలు ఉంటాయనే ఆశతో ఏపీలోని అధికార కూటమి నేతలు ఉన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితుల గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు.

రుణపరిమితి పెంపుతో పాటుగా గ్రాంట్ల పైన చర్చలు చేసారు. ఇప్పుడు కేంద్రం ప్రతిపాదించే ఈ బడ్జెట్ ద్వారా ఏపీలో ప్రభుత్వం తమ హామీల అమలు..పాలనా పరంగా కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేసే అవకాశం ఉంది.

## డ్రగ్స్ నియంత్రణకు కొత్త వ్యూహం
# ఇక యాంటీ డ్రగ్స్ కమిటీలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆదేశాలతో మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. డ్రగ్స్ కు యువతీ, యువకులు బానిసలుగా మారకుండా చూసే ప్రయత్నంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పకడ్బందీ వ్యూహాలను అమలు చేస్తోంది.

**డ్రగ్ కేసుల్లో పాత నేరస్థులపై నిఘా :** తెలంగాణ రాష్ట్రం నుంచి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించడానికి వీలుగా డ్రగ్ కేసుల్లో పాత నేరస్థులపై నిఘా వేయాలని నిర్ణయించారు. తెలంగాణలోని డ్రగ్స్ పెడ్లర్లు, సరఫరాదారులను లక్ష్యంగా చేసుకొని దాడులు ముమ్మరం చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యా ఫెడరల్ తెలంగాణకు చెప్పారు. నిషేధిత డ్రగ్స్ ను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇక నుంచి అన్ని సాధారణ డ్రగ్స్ సింథటిక్, నాన్-సింథటిక్ వినియోగదారుల కదలికలను ట్రాక్ చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. డ్రగ్స్ రాకెట్ లో ప్రధానపాత్రధారులను పట్టుకోవడానికి తాము నిఘా వేయనున్నట్లు సందీప్ శాండిల్యా వివరించారు.

**డ్రగ్స్ కేసుల్లో నేరస్థులకు శిక్షలు పెంపు :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఇటీవల పోలీసు కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ రవి గుప్తా, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ సందీప్ శాండిల్యలతో జరిపిన సమావేశంలో డ్రగ్స్ నియంత్రణపై కీలక నిర్ణయం తీసుకున్నారు.యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు లాజిస్టిక్,టెక్నికల్ ఫైనాన్షియల్ సపోర్టు ఇస్తామని ప్రకటించారు.

**డ్రగ్స్ ను నియంత్రించకుంటే చట్టబద్ధంగా చర్యలు**

ఉస్మానియా మెడికల్ కళాశాలలోనే మెడికోలు గంజాయిని సేవిస్తున్న నేపథ్యంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పాఠశాలలు,నివాస సంస్థలు, మాదకద్రవ్యాల వినియోగం ప్రబలంగా ఉన్న వాణిజ్య సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వినియోగం లేకుండా నియంత్రించకుంటే తాము అధికారులకు సహకరించడానికి నిరాకరిస్తే లేదా వారి ప్రాంగణంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని కొనసాగించడాన్ని కొనసాగించినట్లయితే, ఆయా సంస్థలను స్వాధీనం చేసుకునేందుకు, వారిని ప్రాసిక్యూట్ చేయడానికి తమకు చట్టబద్ధంగా అధికారం ఉందని సందీప్ శాండిల్య చెప్పారు.

**డ్రగ్స్ స్మగ్లర్ల కదలికలపై నిఘా :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రగ్స్ పెడ్లర్లు, సరఫరాదారుల రికార్డులను సేకరించారు. డ్రగ్స్ స్మగ్లర్ల కదలికలను నిశితంగా పరిశీలించాలని నిర్ణయించారు. డ్రగ్స్ కేసులకు సంబంధించిన దోషులు, మాజీ ఖైదీలపై నిరంతరం నిఘా ఉంచాలని నిర్ణయించారు.

# మున్సిపల్ శాఖలోని అవకతవకలపై విచారణ




- పేద పిల్లలకి హై క్వాలిటీ ఎడ్యుకేషన్
- త్వరలోనే వీఆర్ స్కూల్, కాలేజ్ రెసిడెన్షియల్ ఓపెన్ చేస్తాం
- వచ్చే అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభించేందుకు కృషి చేస్తాం
- లేఅవుట్లలోనే అధికం
- ఎవరిని వదిలి పెట్టం
- ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశాం
- నివేదికలు రాగానే...లీగల్ యాక్షన్ తీసుకుంటాం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో... అధికారులతో సమీక్షించిన మంత్రులు ఆనం, నారాయణ, అబ్దుల్ అజీజ్
- అధికారులకి దిశా నిర్దేశం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్ల విషయంలో చాలా జరిగాయని...ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశామని...నివేదికలు రాగానే...లీగల్ యాక్షన్ తీసుకుంటామని...ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని... రాష్ట్ర పురపాలక, పట్టణాభివృఎద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. నెల్లూరు మంత్రి క్యాంప్ కార్యాలయంలో...రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్లు... అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మున్సిపల్ శాఖలో జరిగిన అవినీతి, అవకతవకలు, లేఅవుట్ల విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్ల విషయంలో చాలా జరిగాయన్నారు. ఒక్క నెల్లూరు జిల్లానే కాదని...అనేక జిల్లాల్లో ...అర్బన్ అథారిటీస్, మున్సిపాలిటీల్లో అక్రమాలు జరిగాయని...వాటిపైన ఎంక్వైరీ చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు, కడప జిల్లాలకి త్రిమెన్ కమిటీ వేశారన్నారు. ఆ నివేదికలు వచ్చిన తరువాత....ఎలాంటి లీగల్ యాక్షన్ తీసుకోవాలో తీసుకొని ముందుకెళుతామని స్పష్టం చేశారు. మున్సిపల్ శాఖలో అవకతవకలు పాల్పడిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని నారాయణ హెచ్చరించారు.

**పేద పిల్లలందరికి హై క్వాలిటీ హెడ్యుకేషన్ ఇస్తా :** వీఆర్ లా కాలేజీ మిద్దెపైన సుమారు 300 మంది విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ క్యాంప్ పెట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో నారాయణ విద్యా సంస్థల నుంచి స్టాఫ్ ని పెట్టి వారికి నెలకి రూ. 6 లక్షలు జీతాలు కూడా ఇచ్చామని చెప్పారు. విద్యార్థులందరికి ఐఐటీ, నీట్ లో కోచింగ్ కూడా ఇప్పించామని తెలిపారు. సుమారు 150 మంది పిల్లలు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిబుల్ ఐటీ, బిట్స్ పిలానీ, గవర్నమెంట్ కాలేజీల్లో మెడికల్లో చేరడం చాలా సంతోషమన్నారు. అనంతరం దేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.... ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులపై చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో తాగునీటి సమస్యపై పురపాలకశాఖ మంత్రితో చర్చించామని చెప్పారు. అదేవిధంగా అర్థాంతరంగా మున్సిపాలిటీలో ఆగిపోయిన భవనాల స్థితిగతులపై మాట్లాడామన్నారు. మరో వారం రోజుల్లోపు సమగ్రంగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని పురపాలకశాఖమంత్రి ఆదేశించారని ఆనం చెప్పారు.

## ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ దిశగా ఏపీ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ దిశగా ముందుకు సాగుతోందని, పేదలకు అవసరమైన వైద్య సదుపాయాల కల్పనకు దాతలు సహకారం అందించాలని రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మంత్రి పెనమలూరు మండలం యనమలకుదురులో నూతంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును (పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం), రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ ఎంటి కృాఎష్ణబాబు, స్థానిక శాసన సభ్యులు బోడే ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన ఆస్పత్రిలోని పలు విభాగాల వార్డులు, అదునాతన పరికరాలు, ఇతర వైద్య సదుపాయాలను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వికసిత్ భారత్ మాదిరిగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణ ప్రక్రియలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వామ్యం అవుతూ సహకారం అందించాలని కోరారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అనేక అధునాతన వైద్య పరికరాలు, సౌకర్యాలను సమకూర్చడం జరిగిందని, అదనంగా వైద్యులు, స్టాఫ్ నర్స్ లు, ఇతర వైద్య సిబ్బందిని నియమించామన్నారు. ఆసుపత్రులు ప్రాణం పోసే నిజమైన దేవాలయాలన్నారు. ప్రజలకు వచ్చే వ్యాధులను అందుబాటులో ఉన్న వైద్య పరీక్షల ద్వారా గుర్తించి ప్రాథమిక దశలోనే చికిత్స పొందాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.యనమలకుదురుతో పాటు పటమట, తాడిగడప ప్రాంత పేద ప్రజల సౌకర్యార్థం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర నిర్మాణమునకు సహకారం అందించిన సామాజిక బాధ్యత, స్పూఎహ కలిగిన వెలగపూడి ట్రస్ట్ వారి కృాఎషి అభినందనీయమన్నారు. రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ ఎంటి కృాఎష్ణబాబు మాట్లాడుతూ ప్రతి నలుగురులో ఒకరు బిపి, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. వాటి పట్ల అశ్రద్ధ చేయకుండా గ్రామాల్లోనే అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలు ద్వారా నిర్ధారించుకొని ముందు నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్సీ అశోక్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృాఎషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ పద్మావతి, డిఎంహెచ్వో డాక్టర్ జి గీతాబాయి, వెలగపూడి ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజకుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న వారసుల మధ్య రాజకీయ రచ్చ



అమరావతి,బ్యూరో ప్రతినిధి : ఏపీ లో రాజన్న బిడ్డల మధ్య మళ్లీ వారసత్వ పోరు హాట్ టాపిక్ గా మారింది.పోటాపోటీగా దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు నిర్వహించునున్న జగన్,షర్మిల.ఏపీలో ఎన్నికలు ముగిసినా రాజన్న బిడ్డల మధ్య పోరుమాత్రం ఆగడం లేదు.వైఎస్ఆర్ వారసత్వంపై ప్రస్తుతం అన్నా చెల్లెల మధ్య రాజకీయ రచ్చ మొదలైంది.రేపు వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఇరు పార్టీలు సమాయత్తమవుతున్నాయి.ఇప్పటి వ్రు అటు ఫ్రైమిల్, ఇటు ఫ్ణ్న్ ఎవ్రికి వారు ఇడువుల పాయ వెళ్లి వైఎస్‌కు నివాళి అర్పించేవారు.కానీ ఇప్పుడు తొలిసారి వైఎస్ జ్యంతిని షర్మిల తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మరోవైవు ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ సైతం ఈ విషయంలో తగ్గేదేలేదంటోంది.సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్‌ను వరుసగా రెండు సార్లు అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ఆర్ తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, 108 వంటి సేవల పేరు చెబితే ముందుగా గుర్తుకువచ్చేది వైఎస్ఆరే.దురదుష్టవశాత్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలలకే 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ మరణించారు.వైఎస్ రాజశేఖర రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన జగన్ కాంగ్రెస్‌తో విభేదించి ఆ పార్టీ నుండి బయటకు వచ్చారు.అనంతరం తండ్రి పేరు కలిసొచ్చేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు.2014 ఎన్నికల్లో కొద్దిలో అధికారాన్ని అందుకోలేకపోయిన జగన్ 2019 ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు.

ఏపీ చరిత్రలో ఏ పార్టీకి సాధ్యం కాని రీతిలో 151 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేపట్టారు.జగన్ బలపడిన సమయంలోనే ఏపీలో కాంగ్రెస్ పార్టీ మెల్లగా అంతరించిపోయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిన తీరు నచ్చని ప్రజలు మెల్లగా వైఎస్సార్సీపీ వైపు మొగ్గారు. ఇప్పటికీ జగన్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ కాంగ్రెస్ పార్టీదే.

151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలతో మొన్నటి వరకూ బలంగా కనిపించిన జగన్ పార్టీ ఇప్పుడు బలహీనపడింది. 151 సీట్లతో అధికారం లోకి వచ్చిన వైసీపీ ఐదేళ్లు తిరిగే సరికి రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ కూడా ఓడిపోని రీతిలో 11 సీట్లకే పరిమితమయింది. ఇదే అదనుగా కాంగ్రెస్ పార్టీ ఏపీలో బలపడే ప్రయత్నం చేస్తోంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ఏపీలో వైఎస్సార్సీపీ తరవున ప్రచారం నిర్వహించిన షర్మిల ఇప్పుడు పీసీసీ చీఫ్ హోదాలో హస్తం పార్టీని బలోపేతం చేయడానికి వ్యూహాలు రచిస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో కాంగ్రెస్ కనుమరుగైంది. ఈ క్రమంలో రాష్ట్ర పార్టీపగ్గాలను వైఎస్ షర్మిల చేపట్టారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి దారుణ ఓటమే ఎదరయింది. గతంతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగినా సీట్లు మాత్రం రాలేదు. అయినా వెనకడుగు వేయని షర్మిల 2029 ఎన్నికలకు పార్టీని ఇప్పటి నుండే బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకు వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇప్పటి దాకా వైఎస్ వారసత్వాన్ని, ఆయన ద్వారా వచ్చిన ఓటు బ్యాంకును కాపాడుకున్న జగన్‌కు ఇకపై షర్మిల గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తున్నారు. వైఎస్ జగన్, షర్మిల ఇద్దరూ వైఎస్ రాజశేఖర రెడ్డి వారసులే. కష్టాల్లో ఉన్న అన్నకు అండగా నిలబడటం కోసం రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల వైఎస్సార్సీపీ విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. అయితే అన్నతో దూరం పెరగడంతో కాంగ్రెస్ గూటికి చేరారు. వైఎస్ తనయగా ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చే బాధ్యతను తలకెత్తుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైఎస్సార్సీపీ నుంచి వైఎస్ అభిమానులను గతంలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్న వర్గాలను తిరిగి హస్తం వైపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ఈ క్రమంలో తొలి అడుగుగా తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను షర్మిల ఉపయోగించు కోబోతున్నారు. రేపు విజయవాడలో వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు హాజరు కావాలని కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి కీలక నేతలను షర్మిల స్వయంగా ఆహ్వానించారు.

## చంద్రబాబు చొరవ, రేవంత్ రెడ్డి సానుకూల
# స్పందన ఫలితమే నేటి సమావేశం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇవాళ తెలుగుజాతి అంతా హర్షించే ఒక మంచి రోజు. ఎందుకంటే... తెలంగాణను పురోగామి పథంలోకి తీసుకెళ్లడానికి కృాఎషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు, వారి సహచర మంత్రులు... ఇటు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులుగా మేం ఈ సమావేశానికి హాజరై రెండు తెలుగు రాష్ట్రాలకు మేలు చేసే నిర్ణయాల దిశగా కీలక ముందడుగు వేశాం. తెలుగు వారు ఎక్కడున్నా సుభిక్షంగా ఉండాలని కోరుకునే వ్యక్తి చంద్రబాబు గారు. విభజన అంశాల పరిష్కారం కోసం ఆయన చొరవ తీసుకుని ఓ లేఖ పంపడం... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ లేఖపై వారి క్యాబినెట్ లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ఫలితమే నేటి సమావేశం. ఈ సమావేశంలో అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించాం. మంత్రులందరి సలహాలు, అధికారుల నుంచి సూచనలు స్వీకరించాం... ఆయా సలహాలు, సూచనలపైనా చర్చించాం. నిధులు, విధులు, కేటాయింపులు... ప్రాతిపదికన తెలంగాణ ఉద్యమం ప్రారంభమై, రాష్ట్రం ఏర్పాటైందన్న సంగతి అందరికీ తెలుసు. అదే సమయంలో ఆంధ్రపదేశ్ అభివృాఎద్ధి, సెంటిమెంట్ ను పరిగణనలోకి తీసుకుని... ఎవరి మనోభావాలు దెబ్బతినని రీతిలో, అందరి భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకుని, ఉభయ రాష్ట్రాల ఆకాంక్షలను నెరవేర్చుకోవాలన్న లక్ష్యంతో నేటి చర్చల సరళి సాగింది.

# మాజీ విద్యాశాఖ మంత్రి బొత్సపై విచారణ జరిపించాలి

**విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వైసిపి ప్రభుత్వంలో మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ వందల కోట్ల రూపాయలు జగనన్న విద్యా కానుక పథకంలో కుంభకోణం చేశారని, వారిపై విచారణ చేపట్టాలని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ను పార్లమెంట్ కార్యదర్శి, మాజీ ఫ్లోర్ లీడర్ కొట్టేటి హనుమంతురావు కోరారు. వైసిపి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ కలిసి జగనన్న పథకంలో చేసిన అవినీతి పై శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విద్యార్థులకి అందించాల్సిన విద్యా కానుక కిట్లకి టెండర్లు నిర్వహించకుండానే కమీషన్ల కోసం రూ.772 కోట్లు విలువ చేసే కాంట్రాక్ట్ ను పాత వారికే కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్నికలు వుంటాయి...టెండర్లు నిర్వహించాలని తెలిసినా ఉత్తరాంధ్ర మంత్రి, ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ కలిసి పాత కాంట్రాక్టర్లకే ఎలాంటి టెండర్లు లేకుండా ఇచ్చేశారని మండిపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా 36.54 లక్షల మంది విద్యార్థులు ఉంటే 39.51 లక్షల కిట్లకు ఆర్డర్లు ఇచ్చి ఆ సొమ్మును వారి జేబుల్లో నింపుకున్నారన్నారు. విద్యార్థులకిచ్చే విద్యాకానుక సామాగ్రి సొమ్ము దోచుకున్న మాజీ మంత్రి బొత్సకి ఓడిపోయినా బుద్ధి రాలేదు. బొత్సతో పాటు అవినీతికి పాల్పడిన ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ ఇప్పుడు రీల్స్ చేసుకునే స్థితికి దిగజారిపోయాడు.

వైసిపితో అంటకాగిన అధికారుల అందరి పరిస్థితి అలానే వుందని ఎద్దేవా చేశారు. బొత్స, ప్రవీణ్ ప్రకాష్ కలిసి చేసిన అవినీతి పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి విచారణకు ఆదేశించాల్సిందిగా కోరారు. అనంతరం విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ మాజీ ప్రెసిడెంట్ మహ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ అవినీతి చేసిన బొత్స నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి బొత్సకి లేదన్నారు. వాళ్లు చేసిన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవటానికే టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులపై బురద జల్లుతున్నారన్నారు.

సూర్య
సంపాదకీయం
విజయవాడ
ఆదివారం
7 జూలై 2024
editpage@suryaa.com


# అమరవీరుల త్యాగం అజరామరం

● దండోరా ఉద్యమం పురుడుపోసుకుని 30 ఏళ్లు ● తమ హక్కుల సాధనకు స్వరం విప్పిన మాదిగలు ● అస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం జరిగిన అనేక పోరాటాలు ● ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని నేటికీ తొక్కిపెట్టి అన్యాయం చేస్తున్న పాలకులు ● అన్ని ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందాలి

బూర్గుల నాగేందర్ మాదిగ
9963008745

తెలుగు నేలమీద మాదిగ దండోరా ఉద్యమం పురుడుపోసుకుని 30 ఏళ్లు పూర్తవుతుంది. పొడుస్తున్న పొద్దు మీద చి(రా చిటికెన పుల్లతో దరువేస్తూ అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ధిక్కరిస్తూ మాదిగ డప్పు పై దండోరా మోగిస్తూ తమ హక్కుల సాధనకు స్వరం విప్పి మూడు దశాబ్దాలు గడిచింది .అయినా నేటికీ దిక్కులు పిక్కటిల్లెల మాదిగ, మాదిగ ఉప కులాల గొంతులు ఎస్సి ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాడుతూనే ఉన్నాయి. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ ఉద్యమం నిర్మాణం జరగడానికి ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉందని చెప్పక తప్పదు. 30 ఏళ్ల ఉద్యమంలో మాదిగలు తమ అస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం జరిగిన అనేక పోరాటాల్లో మాదిగలు పాల్గొని తమ విలువైన ప్రాణాలను సైతం త్రుణప్రాయంగం వదిలేశారు. 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమం చేసిన పోరాటాల్లో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు అజరామరం. 1985 జూలై 17న కారంచేడులో అమరులైన కారం చెడు అమరవీరుల త్యాగాలను ఎత్తిపడుతూ తెలుగు నేలమీద ఎమ్మార్పీఎస్ ఉద్యమం దండు కట్టి దండోరా వేసి తెలుగు నేల మీద దళితులపై జరుగుతున్న దాడులు, అణిచివేతలపై ఎనలేని పోరాటాలు చేసింది. ఏ బి సి డి వర్గీకరణ కాకుండా ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేక సామాజిక ఉద్యమాలకు బాసటగా నిలిచి పెద్దన్న పాత్ర పోషించింది. వృద్ధాప్య పింఛన్ల పెంపు, ఆరోగ్యశ్రీ ,విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో పథకాలను రూపొందించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చింది కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమమేనన్న సంగతి అందరికీ తెలిసిందే .ఇవే కాకుండా దళిత, బహుజనులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, బూటకపు ఎన్కౌంటర్లను నిరసించింది. ఎస్సీ ఎస్టీ బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై ధిక్కరించి హక్కుల కోసం ఉద్యమించింది. మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని పాలకులు నేటికీ తొక్కిపెట్టి అన్యాయం చేస్తున్నారు. వర్గీకరణ జరిగితే ఎస్సీ కులాల్లోని అన్ని ఉపకులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అంది అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. కానీ నేటి వరకు కేంద్రాల్లో రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు వర్గీకరణ చేస్తామని చెబుతూ ఎన్నికలలో ఓట్లు వేయించుకొని కాలయాపన చేస్తున్నారే తప్ప వర్గీకరణ మాత్రం చేయడం లేదు. గత 30 ఏళ్లుగా జరిగిన పోరాటాల ఉద్యమ తీవ్రత ఫలితంగా 1997లో న్యాయమూర్తి రామచంద్ర రాజు నేతృత్వంలోని కమిషన్ ఎస్సీలను వర్గీకరించాలని సిఫారసు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 15% ఎస్సీ కోటాను విభజిస్తూ జీవో విడుదల చేసింది .ఏ గ్రూపులో రెల్లి కులం తో పాటు 12 కులాలను కలిపి ఒక శాతం కోట ఇవ్వగా బి గ్రూపులో మాదిగ మరో 18 కులాలను చేరుస్తూ ఏడు శాతం కోటాను సి గ్రూపులో మాల దాని ఉపకులాలు మరో 25 కులాలను చేర్చి ఆరు శాతం కోటాగా డి గ్రూపులో ఆది ఆంధ్రుల తో పాటు నాలుగు ఉప కులాలను చేర్చి ఒక శాతం కోటగా నిర్ణయించారు. అప్పటికే మాల మహానాడు ఈ విషయంపై కోర్టుకు వెళ్ళింది. ఈ జీవో రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిమితికి మించిందని, రాజ్యాంగ విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆనాడు ప్రకటించింది. ఆ తర్వాత 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసి అసెంబ్లీ తీర్మానించింది. అప్పటి రాష్ట్రపతి కే ఆర్ నారాయణన్ ఆమోదంతో అమలులోకి వచ్చింది. అప్పట్లో జనాభా దామాషా ప్రకారం ఆ కులాలకు కోటాను నిర్ణయించారు. నాలుగు సంవత్సరాల పాటు వర్గీకరణ ఫలాలు అందాయి. కానీ తిరిగి 2004లో సుప్రీంకోర్టు ఆ అంశాన్ని కొట్టివేయడంతో మళ్లీ మొదటికొచ్చింది. ఆ తర్వాత 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో ఎస్సీ వర్గీకరణపై ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసింది. దీనికి ప్రతిస్పందనగా సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ ఆనాడు ఉషా మెహర కమిషన్ ఏర్పాటు చేసింది. 2008లో మంత్రి మీరా కుమారికి కమీషన్ ప్రత్యేక నివేదికను సమర్పించింది .రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 సవరించాలని, ఆర్టికల్ 3 వ క్లాజ్ ను చేర్చడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం చేసిన పక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చునని ఉషా మెహర కమిషన్ సిఫారసు చేసింది. అయితే కేంద్రంలో ఉన్న ఉషా మెహర కమిషన్ సిఫారసులను సీరియస్ గా తీసుకోకపోవడంతో నేటికీ సమస్య పరిష్కారంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్ని పాయలుగా విడిపోయిన



అమరుల స్ఫూర్తితో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా బి ఎన్ రమేష్ మాదిగ, మేడి పాపయ్య మాదిగ ,పిడమర్తి రవి మాదిగ, ఇటుక రాజు మాదిగ, వంగపల్లి శ్రీనివాస్ మాదిగల నాయకత్వంలో మాదిగలు తమ హక్కులకై పోరాటాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మూడోసారి ప్రధాని అయిన నరేంద్ర మోడీ ఈసారైనా పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం డిమాండ్ చేస్తుంది. మాదిగల ఆత్మగౌరవ ఉద్యమానికి 30 ఏళ్ళు నిండిన సందర్భంగా ఆ అమరవీరులను స్మరించుకోవడం వారి త్యాగాలను ఎత్తిపట్టడం ఎంతైనా అవసరం ఉంది. మొదటిసారిగా మందకృష్ణ మాదిగ ఆమరణ నిరాహార దీక్ష కు పూనుకున్న సందర్భంలో అమరుడైన తెల్లబండ్ల రవి, గాంధీభవన్ ముట్టడి సందర్భంగా మంటల్లో చిక్కుకొని అమరులైన పొన్నాల సురేందర్, నడిమిట్టి దామోదర్, ములుగు మహేష్, చలో కలెక్టరేట్ పిలుపులో భాగంగా సికింద్రాబాద్లో జరిగిన ధర్నా కార్యక్రమంలో పోలీసుల తోపులాటలో గుండెపోటుకు గురై అమరులైన దర్శనాల భారతి వివిధ సందర్భాల్లో అమరులైన సిర్ర నాగేశ్వరరావు, మీరా సాహెబ్ ,పెద్దడ ప్రకాష్ రావు, ప్రభాకర్ లాంటి అమరవీరులతోపాటు సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసి అనారోగ్య, ఇతర కారణాలతో అమరులైన సుంకపాక దేవన్న, బాష ప0గు రామన్న, బియన్ ఎల్లయ్య, మారపంగు మైసయ్య, పెబ్బ జీవ, కొండూరి రాజ ఎల్లయ్య, సిరిపురం సోమన్న, నకిరేకంటి యాకన్న, వీరన్న బాకీ యాదయ్య వంటి ఎంతోమంది అమరులయ్యారు. వారి త్యాగాలను, పోరాటాలను ఎత్తి పడుతూ మాదిగల ఆత్మగౌరవ ఉద్యమం 30 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా వారిని స్మరించుకునేందుకు జులై 7న హైదరాబాద్ లోయర్ ట్యాంకు బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నాం.

# విశ్వవిద్యాలయాలకు ఏమయ్యింది

● సంక్షోభంలో చిక్కుకున్న ఉన్నత విద్య ● నిన్నటి పాలకుల సేవలో ఉపకులపతులు, రిజిస్ట్రార్లు, రెక్టార్ లు ● ప్రభుత్వం పోగానే రాజీనామాల పరంపర షురూ ● నేనే రాజు నేనే మంత్రి అన్న చందాన వ్యవహరించిన కోవిదులు ● అభివృద్ధి లో పెడతా అని మేకపోతు గంభీర్యం ఏమైంది నేడు ● ఎన్నో వివాదాలకు యూనివర్శిటీలు కేరాఫ్గా మార్చిన వైనం

అమెరికాలో ఒక ప్రభుత్వం దిగిపోగానే అధ్యక్షుడితో పాటు తన సెక్రెటరీలు, అనుచరగణం ప్రైవేటు సైన్యం మొత్తం ఇంటికి పోయినట్లు, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో విశ్వవిద్యాలయాలకు ఆ పరిస్థితి దాపురించింది. గత నెలలో జగన్మోహన్ ప్రభుత్వం దిగిపోగానే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, రిజిస్ట్రార్లు, రెక్టార్ కీలక పదవుల్లో ఉన్న డైరెక్టర్ డీన్ లు రాజీనామాలు సమర్పించి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఆరు నెలలు కిందట అప్పుడు అధికారంలో ఉన్న నాయకులు కాళ్ళు పట్టుకొని మేము చాలా వీరులు, సురులు, మేధావులు, మాకు అవకాశం ఇస్తే యూనివర్సిటీ ని పరుగులు పెట్టిస్తాం, అభివృద్ధి లో పెడతా అని మేకపోతు గంభీర్యం ప్రకటించి వచ్చిన వారు. ఉన్నత విద్య మండలి లో కూడా అరకొర శాశ్వత సిబ్బంది తప్ప వీళ్ళ రాజీనామా పత్రాలు ఆ శాఖ మంత్రికి అందవేసే వారు కూడా లేరు. అకడమిక్ క్యాలెండర్ మొదలైంది, ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమై మూడు నెలలవుతోంది. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు ప్రైవేటు యూనివర్సిటీ లో కూడా డబ్బు కట్టి కర్చీఫ్ వేసుకుని కూర్చున్నారు. రాయలసీమలోని విశ్వవిద్యాలయాలలో 30 కి మించి అధ్యాపకులు లేరు. శాశ్వత అధ్యాపకులు లేక ఉర్దూ యూనివర్సిటీ, రాయలసీమ యూనివర్సిటీ, ద్రావిడ్ యూనివర్సిటీ, విక్రమ సింహపురి, ఆదికవి నన్నయ, కృష్ణ యూనివర్సిటీ, అంబెద్కర్ యూనివర్సిటీ , ట్రైబల్ యూనివర్సిటీ అఘోరిస్తున్నాయి. ఇక 50 సంవత్సరాల క్రిందట వెలసిన శ్రీకృష్ణదేవరాయ, వెంకటేశ్వర, పద్మావతి, యోగివేమన, ఆంధ్ర, నాగార్జున జేఎన్టీయూ కాకినాడ, అనంతపురం, గురజాడ లాంటి విశ్వవిద్యాలయాలు 50 లోపు అధ్యాపకులతో నేనే రాజు నేనే మంత్రి అన్న చందాన అతనే రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, డైరెక్టర్, విభాగ అధిపతి, చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. పది సంవత్సరాల కిందట దేశంలోనే అగ్రగామిగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ నేడు పూర్తిగా ప్రమాదపు అంచున ఉన్నట్లు కనిపిస్తుంది.గత తొమ్మిది సంవత్సరాలు ఇంత అధోగతికి కారకులెవరు? రాష్ట్రం విడిపోయిన తరువాత రెండు రాష్ట్రాల్లో విద్య ప్రమాణాలు నీచ స్థితి చేరుకున్నాయి.సాంకేతిక విద్యలో అగ్రగామిగా చెప్పుకునే జేఎన్టీయూ అనంతపురం, కాకినాడ విశ్వవిద్యాలయంలో దాదాపు 70 దాక అడ్మినిస్ట్రేటివ్ పోస్టులు టీచింగ్ స్టాఫ్ తో భర్తీ చేయబడ్డాయి . జేఎన్టీయూ లో అధ్యాపకుల కొరత ముందు నుంచి ఉన్నది దీనికి తోడు అరకొర అధ్యాపకులను రిజిస్ట్రార్ , రెక్టార్ , డైరెక్టర్లుగా , ప్రిన్సిపల్స్ గా వినియోగించుకుంటే బోధన ఎవరు చేస్తారు ప్రతి డిపార్టుమెంటులో కేవలం 5 మించి ప్రొఫెసర్లు లేరు మరి ఉన్న అధ్యాపకులు ఇలా పని చేసుకుంటూ పోతే ఇక పాఠాలు ఎవరు బోధిస్తారు? అంతేకాక వారు దాదాపు అనుబంధ కళాశాలలు ఇన్స్పెక్షన్ కు వెళ్ళాలి , బీటెక్ ఎం.టెక్ వైవా వీరే వెళ్ళాలి,డెఫిషియన్సీ ఉన్న కళాశాలలకు మరియొకసారి తనిఖీ చేయాలి. ఈ పనులు చేయడానికి నాలుగు నెలలు సరిపోతుంది.ఇంకా బయట ఉన్న విశ్వవిద్యాలయాలకు ఎక్స్టర్నల్ ఎక్సమినర్, కాన్ఫరెన్సు చైర్, జ్యూరీ మెంబర్, పిహెచ్డి అడ్జుడికేషన్ , కాన్ఫరెన్సు ప్యానెల్ స్పీకర్, కళాశాలల ఇండక్షన్ ప్రోగ్రాం , ఫ్రెషర్ డే , కాలేజీడే , ఇతరత్రా ఫంక్షన్ చీఫ్గెస్ట్ ఇలా పనిచేస్తూ ప్రైవేటు కళాశాల వారు ఇచ్చే పారితోషికం / బహుమానాలు ఎంతో హాయిగా(ఆనందంగా ) ఉంది. కొందరు పక్క రాష్ట్రాల్లో వీసీలుగా పనిచేసినవారు పనిచేస్తున్నవారు ఉన్నారు, వీరు బిఒఎస్ చైర్మన్లుగా, మెంబర్లు , యూనివర్సిటీ నామినీ గా ఉంటున్నారు. మరికొందరు ఎన్బిఏ, న్యాక్, ఏఐసిటిఇ మెంబర్లుగాఉన్నారు , వారుదేశంలో ఎలాంటి ఇన్స్పెక్షన్ ఉన్న పోవడానికి సిద్ధంగా ఉంటారు. ఈ అధ్యాపక వర్గం జీతం మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. గత పదిహేను సంవత్సరాలుగా అధ్యాపకుల రిక్రూట్మెంట్ జరగలేదు. 2005 లో 2010 జరిగిన నియామకాలు ఇంతవరకు అక్రమమా లేక సక్రమమా ఇంతవరకు తేలలేదు. ప్రతి నియామక ప్రకటన రోస్టర్ ప్రతిబంధకంగా మారింది.కొన్ని విశ్వవిద్యాలయాల్లో ఇంజనీరింగ్ ఫార్మసీ ఎడ్యుకేషన్ విభాగాలు ఏర్పడి పది వసంతాలు పూర్తయినా శాశ్వత అధ్యాపకులు లేరు. ఇక సైన్స్ ఆర్ట్స్



కళాశాలల్లో ముప్పై విభాగాలు ఉన్నాయి, 37 పీజీ కోర్సులు ఉన్నా పట్టుమని యాభై శాశ్వత అధ్యాపకులు లేరు. బోధన అనేది లేక చాలా రోజులవుతుంది. చాలా భాగాలు మూసివేతకు గురవుతున్నాయి- పొలిటికల్ సైన్సు, పాలిమర్ సైన్సు, స్టాటిస్టిక్స్, సెరికల్చర్, జువాలజీ, బయోకెమిస్ట్రి , ఇంగ్లీష్, తెలుగు, హిందీ, ఎకనామిక్స్, హిస్టరీ, సోషియల్ వర్క్, రూరల్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్ , జియాలజీ, మ్యాథమెటిక్స్ , ఇన్స్ట్రుమెంటేషన్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని విభాగాల్లోనూ ఒకే ఒక్కరితో నడుపుతున్నారు. ఇక్కడ పని చేసే శాశ్వత అధ్యాపకులు మైనర్,మేజర్ రీసర్చ్ ప్రాజెక్టులకు అప్లై చేసిన పాపాన పోవడం లేదు. రీసర్చ్ గ్రాంట్ అనేది తెలియని స్థితిలో అధ్యాపకులు ఉన్నారు. రీసర్చ్ గ్రాంట్లు కాదు కాన్ఫరెన్సు లు, సెమినార్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలకు, స్టాఫ్ డెవలప్మెంట్ కోర్సులు, రిఫ్రెషర్ , ఓరియంటేషన్ కోర్సులు ఈ దశాబ్ద కాలంలో ఒక్కటీ జరగలేదు. అధ్యాపకులకు బోధన సామర్థ్యాలు లేక కొత్త విషయాల పట్ల ఆసక్తి చచ్చిపోయింది. ఇక ఫిజిక్స్, కెమిస్ట్రీ , ఇంజనీరింగ్, ఇన్స్ట్రుమెంటేషన్, ఎలెక్ట్రానిక్స్, జువాలజీ,వృక్ష శాస్త్ర విభాగాలలో టెక్నీషియన్లు, ల్యాబ్ అటెండర్ లేక ప్రయోగ శాలలు మూతపడ్డాయి. ఇరవై సంవత్సరాల క్రిందట విశ్వవిద్యాలయంలో సీటు రావాలంటే గగనంగా ఉండేది. ఒకప్పుడు విశ్వవిద్యాలయంలో సీటు కలగా ఉండేది కానీ ఇప్పుడు గుదిబండగా మారింది. పది సబ్జెక్టులు, నాలుగు ప్రాక్టికల్స్ ఉన్న విభాగంలో ఇద్దరు అధ్యాపకులు ఎలా చెప్పగలరు? చాలా మంది అధ్యాపకులు ఎవడెట్లా పోతే నాకెందుకు ఇంకా రెండు సంవత్సరాలు ఉంటే నేను రిటైర్ అయిపోతాను ఈ లోగా ఏదో అదృష్టం బాగుండి దిక్కుమాలిన విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా వెళితే సరిపోతుంది అనుకుంటున్నారు. విద్య ప్రమాణాలు పెంచుదాం, విద్యార్థులకు పాఠాలు బోధి ద్దాం అనే తపన ఎవరికీ లేదు. పేపర్లు, పుస్తకాలు వ్రాసి అకడమిక్ గా అభివృద్ధి పొందుదాం అని అనుకోవడం లేదు. అధ్యాపకుల సమస్య ఉందని తెలిసిన ప్రభుత్వాలు ఉదాశీనంగా ఉండడం చూస్తుంటే ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని చెప్పవచ్చు.

# నకిలీ ఔషధం.. నమ్మితే ప్రమాదం

తెలంగాణ రాష్ట్రంలో నకిలీ ఔషధాలు తరచూ పట్టుబడుతున్నాయి. కొన్ని స్థానికంగానే తయారు చేస్తుండగా, మరికొన్ని ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లాంటి రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేరుతో ఎవరికీ అనుమానం రాకుండా వీటిని మెడికల్ షాపులకు చేరవేస్తున్నారు. ఎక్కువ లాభాలు వస్తుండటంతో కొంతమంది వీటిని విక్రయిస్తూ రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. చాక్ పీస్ పౌడర్, మొక్కజొన్న పిండితో కూడా నకిలీ మెడిసిన్స్ తయారు చేస్తున్నట్లు ఔషధ నియంత్రణ శాఖాధికారులు గతంలో గుర్తించారు. డాక్టర్ రెడ్డీస్, అబౌట్, సన్ ఫార్మా గ్లెన్ మార్క్, అరిస్టో, టోరెంట్ కంపెనీల బ్రాండ్లను అతికించి నకిలీ మందులను విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. అంతేకాకుండా మోతాదు కంటే అతి తక్కువ రసాయనాలతో మెడిసిన్స్ తయారు చేస్తున్నట్లు, ఒక ఫార్ములాకు బదులు మరో ఫార్ములా వాడుతున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. మరోవైపు ప్రభుత్వ డిస్పెన్సరీలకు సైతం నకిలీ మందులు సరఫరా చేసిన ఘటనలు గతంలో వెలుగు చూశాయి. అయితే ఒకటికి రెండు సార్లు క్రాస్ చెక్ చేసుకొని మందులను కొనకపోతే.. ఉన్న రోగం పోవడమేమో కానీ.. కొత్త రోగాలు వచ్చే ప్రమాదమున్నది.

**పరిణామాలు ఇలా :** ఔషధాల్లో ఉండే 'యాక్టివ్ ఇంగ్రేడియెంట్' మన శరీరంలోకి చేరిన తర్వాత వ్యాధిని నియంత్రిస్తుంది. అయితే.. నకిలీ మందుల్లో యాక్టివ్ ఇంగ్రేడియెంట్ ఉండదు. పిండి, మక్కజొన్న పొడి, ఆలుగడ్డ పొడి వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో తప్పుడు యాక్టివ్ ఇంగ్రేడియెంట్ వాడుతున్నారు. ఉదాహరణకు 'అమాక్సిసిల్లిన్' ట్యాబ్లెట్లలో 'పారాసిటమాల్' నింపుతున్నారు. లేదా తగినంత పరిమాణంలో యాక్టివ్ ఇంగ్రేడియెంట్ వేయడం లేదు. అంతేకాకుండా కేన్సర్, గుండె జబ్బు ట్రీట్మెంట్లో ఉపయోగించే మందులకు కూడా నకిలీలను తయారు చేసి అమ్ముతున్నట్టు గుర్తించారు. క్యాన్సర్, గుండె జబ్బుల్లో ఉపయోగించే మందుల ధరలు ఎక్కువగా ఉంటాయి. పేషెంట్లు ఏండ్ల తరబడి వీటిని వాడాల్సి ఉంటుంది. దీంతో కేటుగాళ్లు వీటికి నకిలీలను తయారు చేసి, తక్కువ ధర ఆశ చూపి పేషెంట్లకు అంటగడుతున్నారు. నకిలీ మందులు రోగి ఆరోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలో పడేస్తాయి. ఇవి వ్యాధిని నయం చేయడంలో విఫలం కావడమే కాకుండా, కాలక్రమేణా రోగికి వినాశకరమైన పరిణామాలు సృష్టిస్తాయి. ఆర్థికంగానూ నష్టాన్ని చేకూరుస్తాయి. కొత్త అనారోగ్య సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది.

**'పరిశీలన' అవసరం:** నకిలీ ఔషధాలు అసలు మందులను పోలి ఉంటాయి. దాదాపు ఒరిజినల్ ప్రొడక్ట్ తీరుగానే ప్యాకేజ్ చేస్తున్నారని, మెడిసిన్ను ల్యాబ్కు పంపించి టెస్ట్ చేస్తే తప్ప కొన్నిసార్లు నకిలీదని గుర్తించలేమని డీసీఏ అధికారులు చెబుతున్నారు. అయితే మందులు కొనేముందు ప్రతి ఒక్కరు ఒకటికి, రెండు సార్లు పరిశీలించాలి. దీర్ఘకాలిక రోగాలతో తరచూ మందులు వినియోగిస్తున్నట్లయితే గతంలో కొనుగోలు చేసిన మందులతో ప్యాకేజింగ్ ను పోల్చుకోవాలి. పేర్లలో స్పెల్లింగ్స్ ను కూడా జాగ్రత్తగా పరిశీలించాలి. తయారీ తేదీ, గడువు తేదీని తనిఖీ చేయాలి. పేరున్న కంపెనీల ఉత్పత్తులను మరీ చౌకగా అమ్ముతుంటే అది



నకిలీ ఉత్పత్తి కావొచ్చని అనుమానించాలి. అంతేకాకుండా మెడికల్ షాపులో కొనుగోలు చేసిన మందుల బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలి. కేంద్రం ఔషధాలకు సంబంధించి 300 బ్రాండ్ మెడిసిన్ను నోటిఫై చేసి, వాటికి బార్, క్యూఆర్ కోడ్ను ఇచ్చింది. ఆ బ్రాండ్స్ జాబితాను రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి వెబ్సైట్లో ఉంచింది. అంతేకాకుండా ముందులతో అనారోగ్య సమస్యలు, అలర్జీ, ఇతర దుష్ప్రభావాలు కనిపిస్తే వాటిని అనుమానించాలి. కాగా.. భారతదేశంలో 25 శాతం మందులు నకిలీ లేదా తక్కువ నాణ్యత ఉన్నవేనని 2022లో అసోచామ్ అధ్యయనం తేల్చింది. ప్రపంచంలో అమ్ముడవుతున్న కల్తీ మందుల్లో 35 శాతం ఇండియా నుంచి ఎగుమతి అయినవేనని భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య 2007 లోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది.

**'ఆన్లైన్'కు దూరమే మంచిది:** వెబ్సైట్లు లేదా ఇతర ఇంటర్నెట్ ఆన్లైన్ ప్లాట్ఫారమ్ల నుంచి మందులు కొనుగోలు చేయకపోవడమే శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని వెబ్ సైట్లు భారీ డిస్కౌంట్లతో ఫార్మా ప్రొడక్టులను అమ్ముతుండగా.. ఇటువంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. తగిన టెంపరేచర్లో నిల్వ చేయకపోవడం, రవాణా చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మందుల సామర్థ్యం తగ్గవచ్చని చెబుతున్నారు. ఆర్ఎంపీలు, డ్రగ్ కంట్రోల్ అనుమతి లేని ఆన్లైన్ ప్లాట్ఫామ్స్ ద్వారా పేషెంట్లకు నకిలీ మందులను చేరవేస్తున్నట్లు గుర్తించారు. ఇందుకోసం వాట్సాప్ గ్రూపులను సైతం వినియోగించుకుంటున్నట్లు తెలుస్తున్నది. అయితే నకిలీ ఔషధాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 6969కు సమాచారం అందించాలి. గడువు తీరిన ఔషధాలు అమ్మినా దగ్గరలో ఉన్న డ్రగ్ ఇన్స్ పెక్టర్కు గానీ లేదా టోల్ఫ్రీ నెంబర్కైనా ఫోన్ చేసి విషయాన్ని చెప్పాలి.

సింగిడిఅమృత్, 9849973404

# దొరికినవాడుదొంగ ...దొరకనివాడుదొర.

గుమ్మడికాయల దొంగలెవరంటే ఎవరిభుజాలు వారు తవుడుకున్నట్లు , మొన్న యూపీ లో జరిగిన సంఘటనతో స్వాములు , బాబాలు , పీఠాధిపతులు అందరినోళ్లు పడిపోయాయి.ఆశ్రమంలో 120 మందికిపైగా చనిపోయారంటే ఒక్కబాబా , ఒక్క స్వామీజీ కనీసం మాటలాడలేదు.ఎందుకంటె దొరికినవాడు దొంగ ...దొరకానివాడు దొర .కాషాయగుడ్డలు వేసుకొని , గడ్డమో , జుట్టో ఇంకెదోకటి పెంచుకొని , ముఖానవిభూదిరేఖలు , మెడలో రుద్రాక్షలు వేసుకునేవాడేకాదు బాబా అంటే .బోలె బాబాలాగా అందంగా క్రాపు ,వైట్ అండ్ వైట్ డ్రస్ , టక్ , మెడలొ టై , నూనూగుమీసాలు ఇలాకూడా బాబావుండొచ్చు , మహిళాభక్తులను ఆకర్షించవచ్చు అనేదానికి నిదర్శన ఈ బోలెబాబా .ఇలాంటివారిదగ్గరకు అమాయక సామన్య జనం పోతున్నారంటే పాపమనుకోవచ్చు.బాగాచదువుకున్న ఐఏఎస్ లు , ఐపీఎస్ లు , ప్రధానులు , ముఖ్యమంత్రులు వెళ్తున్నారంటే ఏమనుకోవాలి ? మావద్దమహిమలున్నాయి రండి అని చెపితే వెళ్లేంత అమాయకులా మననాయకులు ? కానేకాదు. బాబాలవద్దకు వచ్చే భక్తుల ఓట్లకోసమె నాయకులపాట్లు . ఆమధ్య ఏదోరాష్ట్రంలో ఎన్నికలసందర్భంలో డేరాబాబాకు బైలు ఇచ్చి ఆబాబానువాడుకున్నారు.అంతెందుకు మొన్న కర్ణాటకలో ఒక కులంవారికి ఈసారి ముఖ్యమంత్రిపదవి , ఉపముఖ్యమంత్రిపదవి ,మరిన్ని మంత్రిపదవులు ఇవ్వాలి అని ఒక కుల స్వామిజీ అన్నాడంటే ఈస్వామీజీలకు రాజకీయనాయకుల అండ ఎంతఉన్నదో అర్థంచేసుకోవచ్చు.ఇంకాచెప్పాలంటే ఢిల్లీలో నూతన పార్లమెంటుభవనం ప్రారంభం సమయంలొ దాదాపు వందమంది భేతాళ మాంత్రికులు పార్లమెంటుభవనంలోకి వచ్చి ప్రధానిచేత పూజలుపొందారంటే బాబాల , మాంత్రికుల కెపాసిటీ ఎమిటో అర్థమవుతుంది. రాజకీయనాయకులే ఈబాబాలను పెంచిపోషిస్తున్నారు. సో మొన్నటిసంఘటనకు ప్రభుత్వాలుకూడా బాధ్యతవహించాలి. ఎవరివద్ద మహిమలు ఉండవన్న శాస్త్రీయ సూత్రాన్ని ప్రభుత్వాలు ప్రచారంచేయాలి. అపుడే ఇలాంటి గుంటనక్కల ఆగడాలకు అడ్డుకట్ట వేయబడుతుంది.

నాఆన్నెవెంకటసుబ్బయ్య 9290617819

# 010 పద్దు జీతాలను ఆమోదించాలి

ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్స్ లో రెగ్యులర్ టీచర్స్ కు 010 పద్దు జీతాలు చెల్లించే తుది సాంకేతిక ప్రక్రియకు ప్రభుత్వం ఆమోదించాలని సిబ్బంది కోరుతున్నారు. సుమారుగా 11 సంవత్సరాలుగా చేస్తున్న మోడల్ స్కూల్స్ స్టాఫ్ న్యాయమైన విజ్ఞప్తిని పరిశీలించి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ లో జీతాలు చెల్లించాలని, ఇతర సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న ప్రాతినిద్యాలను పరిగణన లోకి తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం 164 మోడల్ స్కూల్స్ లో 2650 మంది డీఎస్సీ ద్వారా నియామకమైన రెగ్యులర్ స్టాఫ్ పని చేస్తున్నారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్, పీజీటీలు, టీజీటీలు కేడర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా సర్వీస్ నిబంధనలు విడుదల కాకపోవడం వల్ల చాలా నష్టపోయారు. విధుల్లో ఉండి సర్వీస్ లో మరణించిన ఉపాధ్యాయులు కుటుంబాలకు కారుణ్య నియామకాలు అమలు కాలేదు. అటు హెల్త్ స్కీమ్, జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా నోచుకోలేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో 164 మోడల్ స్కూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే, పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఆరో తరగతి నుండి ఆంగ్ల మాధ్యమంలో ఇంటర్ వరకు బోధించే ఈ కళాశాలలో సిబ్బంది ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించి వీరి యొక్క న్యాయమైన అంశాలను కొత్త ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న సిబ్బంది అందరూ డీఎస్సీ 2012, డిఎస్సి 2018 ద్వారా నియమకమైన రెగ్యులర్ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. డీఎస్సీ 2024 ద్వారా కూడా మోడల్ స్కూల్స్ లో చేస్తున్న రెగ్యులర్ నియామకాల పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బి.సురేష్
8790897345

కేంద్రప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసి దాదాపు ఎనిమిది ఏళ్ళు అవుతున్న ఇంకను నకిలీ నోట్లకు పూర్తి స్థాయిలో కళ్లెం వేయలేకున్నారు వారి లక్ష్యం నెరవేరిన దాఖలాలు లేవు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.ముఖ్యంగా సమాంతర ఆర్థిక వ్యవస్థను అరికట్టి, నగదు రహిత లావాదేవీలను పెంచడానికి దేశం లో నకిలీ నోట్లను కనిపించకుండా చేయడానికి నోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో గొప్పగా, అట్టహాసంగా కేంద్రప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఎందుకనో ఆచరణలో వారు తీసుకున్న నిర్ణయాలు సమర్థవంతంగా అమలు చేయలేకపోయారు అనే చేదు వాస్తవం మన కళ్ళముందు కనపడుతూనే వుంది. ఒక వైపు సాక్షాత్తు రిజర్వుబ్యాంకు వారే గత 2022

## నకిలీ నోట్లకు కళ్లెం వేసేదెప్పుడో!

సంవత్సరంలో 102 శాతం మేర నకిలీ నోట్లు పెరిగాయి అని ప్రకటించడంతో నకిలీ నోట్లను అరికట్టడంలో కేంద్రం అనుసరించిన ఎత్తుగడ అంతగా సఫలీకృతం కాలేదు అనే పచ్చి నిజం మనందరికీ బోధపడుతూనే వుంది. దీన్నిబట్టి చూస్తే ఎన్ని చట్టాలు తెచ్చిన కట్టలు కట్టలుగా, గుట్టలు, గుట్టలుగా నకిలీ నోట్లు పుట్టుకొస్తూ మన ఆర్థిక వ్యవస్థకు సవాలు విసురుతుండటం ఎంతైనా ఆందోళనకరమైన విషయం, పైగా మనమంతా ఏమాత్రం జీర్ణించుకోలేని అంశం కూడా.ఇకపోతే పాత వెయ్యి, ఐదువందల నోట్లను రద్దు చేసి వాటికి బదులుగా కొత్త రెండువేలు, ఐదు వందల రూపాయల నోట్లను ప్రవేశపెట్టి ఇక ఈనోట్లకు నకిలీలు సృష్టించడం దాదాపు అసాధ్యం అని ప్రకటించిన, విర్రవీగిన కేంద్రప్రభుత్వానికి ఇప్పుడు దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా చలామణి అవుతున్న నకిలీ నోట్ల బెడదను అరికట్టడం ఒక శక్తికి మించిన పనిగా, తల బొప్పి కడుతున్న వైనంగా పరిణమించడం ఎంతైనా ఆలోచించాల్సిన, తీవ్ర కసరత్తు చేయాల్సిన పరిణామం. దీన్నిబట్టి చూస్తే కేంద్రప్రభుత్వం నకిలీ నోట్లకు చెక్ పెట్టడానికి అనుసరించిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలు బెడిసికొట్టి కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అవతరించడం కేంద్రప్రభుత్వం యొక్క పరిపాలన లోపాలను ఎత్తి చూపుతున్నది.ఒక విధంగా చెప్పాలంటే ఈ నకిలీ నోట్ల కరెన్సీ సమస్య అంతా తేలికగా వదిలించుకునే వ్యవహారం కాదు అని మనకు ఇదివరకే విశదమైన సత్యం, స్పష్టమైన విషయం. ఎందుకంటే నకిలీ కరెన్సీ తయారీలో కొద్దిమంది స్థానికుల పాత్ర ఉండటంతో పాటు చాలా వరకు విదేశీ గూఢచార సంస్థలు, మాఫియా ముఠాలు, ఉగ్రవాద మూకల పాత్ర సైతం ఇందులో ఉంటుండటం తో పాటు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న అగ్రరాజ్యాలకు సైతం ఈ నకిలీ కరెన్సీ బెడద తప్పడం లేదు అంటే నకిలీ కరెన్సీ వ్యవహారం ప్రపంచ దేశాలను ఎంతగా బేంబేలు ఎత్తిస్తుందో మనమంతా ఇట్టే ఊహించవచ్చు. ఏది ఏమైనా నకిలీ కరెన్సీ ప్రపంచవ్యాప్త సమస్యగా పరిణమించిన నేపథ్యం లో నకిలీ కరెన్సీ బెడదను అరికట్టడానికి, దాని పీడ విరగడ అవ్వడానికి ప్రతి దేశం తమ వంతు ప్రయత్నంగా తాము అధికారికంగా ముద్రించే కరెన్సీ లో ఎప్పటికప్పుడు సెక్యూరిటీ ఫీచర్స్ ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ నకిలీ నిపుణులు వాటికి దీటుగా నకిలీ కరెన్సీని చాప క్రింద నీరులా విస్తరింపచేస్తుండటం,చలామణి లోకి తెస్తూనే ఉండటం అత్యంత బాధాకరమైన,శోచనీయమైన విషయం. ఏమైనా ప్రపంచ వ్యాప్తంగా కరెన్సీ బెడద ఎక్కువగా వున్న అన్ని దేశాలు ముకుమ్మడిగా తమ ఆలోచనలకు, వివేకానికి పదునుపెట్టి ఈ నకిలీ కరెన్సీ ఆటకట్టించడానికి యుద్ధ ప్రాతిపదికన ఒక మాస్టర్ ప్లాన్ ను అనుసరించి ఈ నకిలీ కరెన్సీని చలామణి లోకి తెస్తున్న అక్రమార్కుల ఆగడాలకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఈ సందర్భంగా ' చట్టాలు అంటే వారి చుట్టం కాదు, వారి పాలిట యమపాశం ' అని చట్టలతో ఆటలాడుకోవాలని చూస్తే వారు ఏదో ఒక రోజు చట్టం చేతికి చిక్కి జైలు ఊచలు లెక్కబెట్టాల్సిందే, యావజీవ కారాగారశిక్ష అనుభవించాల్సిందే ' అనే నగ్న సత్యాన్ని, ఎవరు కాదనలేని వాస్తవాన్ని నకిలీ కరెన్సీ చలామణిదారులు వీలయినంత త్వరగా ఆకలింపు చేసుకొని,గుర్తుపెట్టుకొని, కాస్తంత ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఇలాంటి దుస్సాహసాలకు పునుకోకుండా ఉండటం వారి ఇంటికి, వంటికి మంచిది. లేకపోతే చట్టం చేతిలో వారు ఏదో ఒక చెడ్డ రోజు అత్యంత చావు దెబ్బ తినడం తథ్యం!ఒక విధంగా ' దొరికితే దొంగ, దొరక్కపోతే దొర ' అనే సామెత ఈ నకిలీ కరెన్సీ చలామణిదారులకు నూటికి నూరు పాళ్ళు వర్తిస్తుంది!జైహింద్! మేరా భారత్ మహాన్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

దేశంలో ఇవాళ బంగారం ధరలు భారీగా పెరిగాయి. బంగారం ధరలు పెరగడంతో కొనుగోలుదారులు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ. 67,000 ఉండగా.. నేడు రూ.650 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.67,650గా ఉంది. అలాగే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర శుక్రవారం రూ. 73,090 ఉండగా.. నేడు రూ.710 పెరగడంతో రూ.73, 800గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి.

నిన్న కేజీ వెండి ధర రూ.93,200 ఉండగా.. నేడు రూ.1600 పెరగడంతో రూ.94,800గా ఉంది.

దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు పెరిగాయి. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.67,800గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 73,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ. 67,650.. 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 73, 800గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ. 68,200.. 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 74, 400గా ఉంది.

కోల్కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ. 67,650.. 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 73, 800గా ఉంది.



### రైతులకు అన్నింటా

## వెన్నంటి గోద్రెజ్ ఆగ్రోవెట్




గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇటీవల తమ చానల్ భాగస్వాముల కోసం నిర్వహించిన కార్యక్రమంలో మూడు కొత్త ఉత్పత్తులను ప్రకటించింది. మొక్కజొన్న మరియు వరికి సంబంధించి ప్రస్తుతమున్న హైబ్రీడ్ విత్తనాల పోర్ట్ఫోలియోను మరింత పటిష్టం చేస్తూ కంపెనీ మొక్కజొన్నలో జీఎంహెచ్ 6034 మరియు జీఎంహెచ్ 4110లను, వరిలో నవ్యను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. తద్వారా తమ ఆర్అండ్డీ సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంపై, ప్రతికూల వాతావరణ పరిస్థితులను మరింతగా ఎదుర్కొనే హైబ్రీడ్లను ఉత్పత్తి చేయడంపై తమకు గల నిబద్ధతను పునరుద్ఘాటించింది. భారతీయ రైతాంగానికి సేవలందించడం, వారి అభ్యున్నతికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతను ఈ ఉత్పత్తులు పునరుద్ఘాటిస్తాయి. "రైతులకు అధిక దిగుబడులను అందించే ఉత్పత్తులను ప్రవేశపెట్టడంపై గోద్రెజ్ ఆగ్రోవెట్ నిరంతరం కృషి చేస్తోంది. విత్తనాల రంగంలో సొంత ఆర్అండ్డీ గల అతి కొద్ది కంపెనీల్లో మాది కూడా ఒకటి. పంట సంరక్షణ ఉత్పత్తుల వ్యాపార విభాగం కూడా తోడుగా ఉన్నందున విత్తు నాటడం నుంచి కోతల వరకు రైతులకు వెన్నంటి నిలవాలనేది మా లక్ష్యం" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సీఈవో (క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్) ఎన్.కె. రాజవేలు తెలిపారు. "మేము అందించే చాలా మటుకు హైబ్రీడ్లు, కరువు, తెగుళ్లు, వాలిపోవడాలు మొదలైన వాటిని తట్టుకోగలిగేవిగా ఉంటాయి. ప్రస్తుత హైబ్రీడ్లకు రైతులు, చానెల్ భాగస్వాముల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్యాక్ చేసి, రైతులకు విక్రయించడానికి ముందే విత్తనాలు అత్యంత నాణ్యమైనవిగా ఉండేలా నిర్ధారించుకోవడాన్ని కొనసాగిస్తాం" అని రాజవేలు తెలిపారు.

### ఇఫ్కో నానో ఫర్టిలైజర్

## ప్రమోషన్ క్యాంపెయిన్ ప్రారంభం



విజయవాడ : నానో ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడానికి, నానో ఫెర్టిలైజర్ యూసేజ్ ప్రమోషన్ మహాభియాన్ను ఇఫ్కో జూలై 1, 2024న ప్రారంభించింది. దీని కింద, ఇఫ్కో ద్వారా 200 మోడల్ నానో విలేజ్ క్లస్టర్లు ఎంపిక చేయబడ్డాయి. దీని ద్వారా 800 గ్రామాల రైతులకు ఇఫ్కో ద్వారా నానో యూరియా ప్లస్, నానో డీఏపీ, సాగరికలను ధర (ఎంఆర్పీ)పై 25 శాతం రాయితీ ఇస్తోంది, అందువల్ల రైతులు తమ పొలాల్లో నానో ఎరువులను ఎక్కువగా వాడటం చేయవచ్చును. దీనితో పాటు, డ్రోన్ వ్యవస్థాపకుడికి ఎకరాకు రూ. 100 గ్రాంట్ ఇఫ్కో ఇస్తుంది, ఇందువల్ల రైతులు తక్కువ ధరలకు పిచికారీ చేసే సౌకర్యాన్ని పొందుతారు. ఈ మోడల్ నానో గ్రామాల్లో పంట నాణ్యత, ఉత్పత్తి పెరగడంపై రైతులకు అవగాహన కల్పిస్తారు.వ్యవసాయంలో నానో ఎరువుల వాడకాన్ని పెంచేందుకు గౌరవనీయులైన ప్రధాన మంత్రి 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను కూడా ప్రారంభించారు. దీని కింద 413 జిల్లాల్లో 1270 నానో డిఏపి (లిక్విడ్) ప్రదర్శనలు మరియు 100 జిల్లాల్లో నానో యూరియా ప్లస్ (లిక్విడ్) 200 ట్రయల్స్ నిర్వహించబడతాయి. ఈ ట్రయల్స్లో, కృషి విజ్ఞాన కేంద్రం, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఇతర పరిశోధనా సంస్థల సహాయం తీసుకుని, భారత ప్రభుత్వం పర్యవేక్షిస్తుంది.సహకార సంఘం మరియు ఇతర విక్రయ కేంద్రాలకు ఇఫ్కో ద్వారా నానో ఎరువులను అందుబాటులో ఉంచుతారు. రైతుల కోసం నానో ఎరువులను పిచికారీ చేసేందుకు ఇఫ్కో 2500 వ్యవసాయ డ్రోన్లను అందజేస్తోంది. దీని కోసం 300 మంది 'నమో డ్రోన్ దీదీ' మరియు డ్రోన్ వ్యవస్థాపకులను సిద్ధం చేశారు. ఇది కాకుండా, ఇతర రకాల స్ప్రేయర్లను కూడా అందుబాటులో ఉంచారు, దీని ద్వారా రైతులు తమ పొలాల్లో నానో ఎరువులను సులభంగా పిచికారీ చేయవచ్చు. రైతుల పొలాల్లో పిచికారీ చేసే డ్రోన్ల ద్వారా 245 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పిచికారీ చేసేందుకు 15 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఒక్కో పిచికారీ కోసం ఎకరాకు రూ.100 ప్రోత్సాహకం కూడా అందించనున్నారు.

### హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కు

## 'ఇండస్ట్రీలో బెస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్'గా సర్టిఫికేట్




ముంబై : భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థ హెచ్డిఎఫ్సి లైఫ్, గ్రేట్ ప్లేస్ టు వర్క్ ద్వారా 2024లో 'వర్క్ టు వర్క్ టు ఇండియాస్ బెస్ట్ కంపెనీలలో' ఒకటిగా గుర్తింపు పొందింది. కంపెనీ మొత్తంగా 11వ స్థానాన్ని సాధించింది మరియు జీవిత బీమా కోసం 'పరిశ్రమలో ఉత్తమమైనది'గా గౌరవించబడింది. ఇది గ్రహీతలలో కూడా ఉంది, ఇది ఒక దశాబ్దపు గుర్తింపును సూచిస్తుంది. భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్లో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్ 32,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది మరియు ఎక్సలెన్స్, పీపుల్ ఎంగేజ్మెంట్, ఇంటిగ్రిటీ, కస్టమర్ సెంట్రిసిటీ & కొలాబరేషన్ విలువలపై స్థాపించబడిన బలమైన సంస్థాగత సంస్కృతిని సమర్థిస్తుంది.ఈ ధృవీకరణ సంస్థ యొక్క విలువ-ఆధారిత సంస్కృతిని మరియు వాటాదారులందరికీ విలువను అందించాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. హెచ్డిఎఫ్సి లైఫ్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ విభాష్ నాయక్ మాట్లాడుతూ, "2024లో 'పని చేయడానికి భారతదేశం యొక్క ఉత్తమ కంపెనీలలో' ఒకటిగా మరియు 'జీవిత బీమా కోసం పరిశ్రమలో ఉత్తమమైనది'గా గుర్తించబడినందుకు మేము గౌరవించబడ్డాము. మా బృందాల అంకితభావం మరియు నిబద్ధత మా విజయాన్ని నడిపిస్తుంది మరియు మేము వారి ఎదుగుదల మరియు శ్రేయస్సు కోసం అంకితభావంతో ఉన్నాము. మేము భారతీయులందరికీ ఆర్థిక భద్రత కోసం కృషి చేస్తున్నందున, 2047 నాటికి 'అందరికీ బీమా' అనే మా లక్ష్యంపై మేము దృష్టి కేంద్రీకరిస్తామన్నారు.

## కలినరీ హాట్‌స్పాట్‌గా మిచెలిన్ గైడ్ దుబాయ్ 2024

మిచెలిన్ తన వార్షిక మిచెలిన్ గైడ్ దుబాయ్ యొక్క మూడవ ఎడిషన్ను వన్%ఒ%ఓన్లీ వన్ జబీల్లో వద్ద జరిగిన ప్రతిష్టాత్మక వేడుకలో విడుదల చేసింది. రెండు మిచెలిన్ స్టార్లను అందుకున్న దుబాయ్లో నాల్గవ రెస్టారెంట్గా రో అన్ 45 నిలిచింది. ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకమైన మిచెలిన్ గైడ్ దుబాయ్లో మొత్తం 106 రెస్టారెంట్లు పాల్గొన్నాయి. 2024 ఎడిషన్ నాలుగు 2 స్టార్స్ మిచెలిన్ రెస్టారెంట్లను మరియు 15 వన్ స్టార్ మిచెలిన్ రెస్టారెంట్లను గుర్తించింది, దుబాయ్ ఇప్పుడు 18 బిబ్ గౌర్మాండ్ రెస్టారెంట్స్ మరియు మూడు మిచెలిన్ గ్రీన్ స్టార్లకు నిలయంగా ఉంది.మిచెలిన్ గైడ్ దుబాయ్లో వినూత్న కాన్సెప్ట్-డైనింగ్ రెస్టారెంట్లతో భారతీయ వంటకాలు సముచిత స్థానాన్ని ఏర్పరుచుకుంటూనే ఉన్నాయి. ఇవి 11 స్థానాలను పొందాయి. దుబాయ్ కార్పోరేషన్ ఫర్



టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డిసిటిసిఎం) యొక్క సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ "మిచెలిన్ గైడ్ దుబాయ్ యొక్క మూడవ ఎడిషన్ను మేము గర్వంగా వేడుక చేసుకుంటున్నాము, గుర్తించబడిన అన్ని రెస్టారెంట్లకు, అలాగే రెస్టారెంట్లు, చెఫ్లు మరియు వారి సంబంధిత విజయాల్లో పాల్గొన్న ఇతర ప్రతిభావంతులకు మేము మా అభినందనలు తెలియజేస్తున్నాము. మా సందర్శకులు మరియు నివాసితులకు అనుకూలమైన బడ్జెట్లను అందించే విభిన్నమైన గ్యాస్ట్రోనమిక్ ఆఫర్లతో దుబాయ్ ఇప్పుడు అత్యంత ఆకర్షణీయంగా మారుతుంది" అని అన్నారు. ది మిచెలిన్ గైడ్స్ యొక్క అంతర్జాతీయ డైరెక్టర్ గ్వెండల్ పౌలెన్నెక్ మాట్లాడుతూ "దుబాయ్ ఇప్పుడు నిజంగా అంతర్జాతీయ గ్యాస్ట్రోనమిక్ గమ్యస్థానంగా గుర్తించబడింది. అంతర్జాతీయ ప్రయాణికులు లేదా స్థానిక గౌర్మెట్లతో మాత్రమే కాదుబీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన చెఫ్లు మరియు రెస్టారెంట్లు ఇప్పుడు దాని శక్తివంతమైన భోజన దృశ్యం ద్వారా ఆకర్షితులవుతున్నారు. నగరంలో తమదైన ముద్ర వేయడానికి ఆసక్తి చూపుతున్నారు" అని అన్నారు.

## సిఎంఎఫ్ బ్రాండ్ అంబాసిడర్ గా రష్మిక మందన్న

న్యూఢిల్లీ : లండన్ కు చెందిన టెక్నాలజీ కంపెనీ నథింగ్ ఉప-బ్రాండ్ సిఎంఎఫ్ , నటి, రష్మిక మందన్నతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. సీఎంఎఫ్ ఉత్పత్తుల కోసం బ్రాండ్ అంబాసిడర్ గా, రష్మిక డిజిటల్, ప్రింట్, మరియు టీవీసీ కాంపైన్స్ లో ప్రముఖంగా కనిపిస్తుంది, వినూత్నమైన స్ఫూర్తి మరియు సిఎంఎఫ్ ఉత్పత్తుల యొక్క స్టైలిష్ సారాంశానికి ప్రాతినిధ్యంవహించింది. " సిఎంఎఫ్ కుటుంబంలోకి రష్మిక మందన్నను ఆహ్వానించడానికి మేము ఆనందిస్తున్నాము", అని విశాల్ భోలా, ప్రెసిడెంట్, నథింగ్ ఇండియా అన్నారు. " సిఎంఎఫ్ బై నథింగ్ రోజూవారి అనుభవాలను పెంచే అందమైన, పని చేసే మరియు ఆలోచనాత్మకమైన డివైజ్ లను సృష్టించే మా సిద్ధాంతానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. టెక్నాలజీ కేవలం వినూత్నంగా ఉండటమే కాకుండా ఆనందానికి మరియు స్వీయ-వ్యక్తీకరణకు ఆధారంగా




కూడా ఉండాలని మేము విశ్వసిస్తాం. రష్మిక మందన్న, ఆమె చురుకైన వ్యక్తిత్వం, ఆమె పనితనానికి ఆకర్షణీయమైన స్ఫూర్తి మరియు అంకితభావం సిఎంఎఫ్ బై నథింగ్ కోసం అద్భుతంగా సరిపోయేలా చేసింది, మరియు మా బ్రాండ్ కు ఆమె ప్రాతినిధ్యంవహించడానికి మరియు మా వినియోగదారులకు ప్రేరణ కలిగించడానికి ఆమె సిద్ధమైనందుకు మేము ఉత్సాహంగ ఉన్నామన్నారు. తన భాగస్వామ్యంపై రష్మిక మాట్లాడుతూ , "నేను సీఎంఎఫ్ బై నథింగ్ వారి బ్రాండ్ అంబాసిడర్ గా భాగస్వామ్యం చెందినందుకు ఆనందిస్తున్నారు. వినూత్నత యొక్క సంస్కృతిని నిజంగా ప్రతిబింబించే బ్రాండ్. ఒక కొత్త మరియ ఉత్తేజభరితమైన నా సొంత ప్రయాణాన్ని ఆరంభించడానికి సిఎంఎఫ్ ను కనుగొనడం నాకు గుర్తు చేసింది. ప్రభావితపరిచే రంగులు మరియు విల క్షణమైన ఉత్పత్తులు తక్షణమైన నన్ను ఆకర్షించాయి. ఈ సహకారం చాలా సహజమైనది ఎందుకంటే నేను గొప్ప అందాన్ని మరియు ఆధునిక డిజైన్స్ ను ఇష్టపడతాను. సిఎంఎఫ్ తో కలిసి సిబ్బందిలో చేరడానికి మరియు ఏదైనా అరుదైనది సృష్టించడానికి ఎంతో ఆతృతగా ఉన్నాను." అని వ్యాఖ్యానించారు.

## పొగాకు కు వ్యతిరేకంగా నటి-చిత్రనిర్మాత నందితా దాస్ ప్రచారం

'మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్', ఈ-సిగరెట్లు, వేప్లు, ఎలక్ట్రానిక్ నికోటిన్ డెలివరీ సిస్టమ్స్, హీట్- వంటి కొత్త-యుగం పొగాకు పరికరాల ప్రమోషన్పై పోరాడుతున్న సంబంధిత తల్లుల ఐక్య వేదిక. భారతీయ పిల్లలు మరియు యువతలో నాట్-బర్న్ ఉత్పత్తులు, ఇ-హుక్కాలు మరియు ఇలాంటి పరికరాలు, నందితా దాస్, నటి-సినిమా నిర్మాత మరియు జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత, వారి క్లిష్టమైన కారణానికి మద్దతు మరియు మద్దతు ఇస్తున్నట్లు ఈ రోజు ప్రకటించారు. నందితా దాస్ బైచుంగ్ భూటియా, దీపా మాలిక్, ద్యుతీ చంద్, నేహా ధూపియా, కుష్బూ సుందర్ మరియు కిశ్వర్ దేశాయ్లతో సహా ప్రభావవంతమైన రోల్ మోడల్ల సమూహంలో చేరారు, వారు మా పిల్లలు మరియు యువతలో పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా వారి ప్రచారంలో మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్కు మద్దతు ఇస్తున్నారు. పిల్లలు మరియు యువత వ్యాపింగ్ను ఎదుర్కోవడంలో నందిత ఆమోదం ముఖ్యమైనది. ఆమె ప్రభావం మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్ ప్రయత్నాలను పెంచుతుంది, ఈ ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించాల్సిన ఆవశ్యకతను హైలైట్ చేస్తుంది మరియు కొత్త-యుగం పొగాకు పరికరాల వినియోగానికి వ్యతిరేకంగా రక్షణ చర్యలను అమలు చేస్తుంది. నందిత యొక్క న్యాయవాదం మన పిల్లలు మరియు యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును పెంపొందించడం కోసం విస్తృత సామాజిక అవగాహన మరియు చర్య కోసం ఉత్ప్రేరకంగా కూడా ఉపయోగపడుతుంది.మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్లో ఆమె చేరడం గురించి నందితా దాస్ మాట్లాడుతూ, "మన పిల్లలు మరియు యువతలో ఆధునిక




కొత్త-యుగం పొగాకు పరికరాల ప్రాబల్యం మనందరికీ తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. యుక్తవయసులో ఉన్న తల్లిగా, పిల్లలందరి కోసం నేను చింతిస్తున్నాను మరియు అలాంటి హానికరమైన వ్యసనాల బారిన పడకూడదని ఆశిస్తున్నాను. సమస్య మా తక్షణ వ్యక్తిగత మరియు సామూహిక దృష్టిని కోరుతుంది. అందుకే ఇ-సిగరెట్లు, వేప్లు మరియు హీట్-నాట్-బర్న్ ఉత్పత్తుల వంటి పరికరాల ప్రమోషన్ను ఎదుర్కోవడానికి వారి ప్రయత్నాలలో 'మదర్స్ ఎగైనెస్ట్ వాపింగ్'కి నేను హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నానన్నారు.

## గచ్చిబౌలిలో హోం టౌన్ కొత్త స్టోర్

హైదరాబాద్ : భారతదేశంలో హోం రిటైల్, ఇంటీరియర్ డిజైన్ లో అగ్రగామిగా ఉన్న హోం టౌన్ హైదరాబాద్, గచ్చిబౌలిలోని ప్రిజం మాల్ లో తన సరికొత్త స్టోర్ హోంటౌన్ ను ఘనంగా ప్రారంభించింది. ఈ కొత్త స్టోర్ ఒక విలక్షణమైన, అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని వినియోగదారులకు అందిస్తుంది, ఆధునిక గృహ యజమానుల అవసరాలు, అభిరుచులను ఖచ్చితంగా తీరుస్తుంది. హోం టౌన్ ఆకర్షణీయమైన ధరల్లో హోం, ఇండిపెండెంట్ రూం ప్యాకేజీలను అందిస్తుంది, ఇంటి రెన్నోవేషన్, కొత్త హోం డిజైన్లను సులభంగా అందుబాటులో, సరసమైన, సౌకర్యవంతంగా అందిస్తుంది. లివింగ్ రూం ప్యాకేజీలు రూ.44,900, లివింగ్ అండ్ డైనింగ్ రూం ప్యాకేజీలు రూ.69,900, బెడ్ రూం ప్యాకేజీలు కేవలం రూ.29,900 నుంచి ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ప్రాక్సిస్ హోమ్ రిటైల్ లిమిటెడ్ సీఈఓ శ్వేతాంక్ జైన్ మాట్లాడుతూ, షహోం టౌన్ ను




హైదరాబాద్ కు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉంది. అంతర్జాతీయ డిజైన్ సొగసులను స్థానిక కస్టమైజేషన్ తో మిళితం చేసి, అందరికీ అందుబాటులో ఉంచడమే మా లక్ష్యం. ఈ కొత్త స్టోర్ లివింగ్ స్పేస్ లను ప్రేరేపించే, మార్చే సంపూర్ణ ఇంటి అనుభవాలను అందిస్తుంది" అని చెప్పారు.ఈ కొత్త స్టోర్ ప్రారంభంతో, హోంటౌన్ ఇప్పుడు భారతదేశంలోని 25 నగరాల్లో 28 స్టోర్లను నిర్వహిస్తుంది, 15 లక్షలకు పైగా సంతృప్తికరమైన కస్టమర్లకు సేవలు అందిస్తుంది. ఉచిత డెలివరీ, ఉచిత ఇన్ స్టలేషన్, మూడు ఉచిత సేవా శిబిరాలు, సమయపాలనతో కూడిన డెలివరీతో సహా డిజైన్ ఎక్సలెన్స్, నాణ్యత, అసాధారణ కస్టమర్ సర్వీస్, అమ్మకాల అనంతర మద్దతుకు ఈ బ్రాండ్ ప్రసిద్ధి చెందింది. మోడ్రన్: సమకాలీన న్యూయార్క్ శైలిని జపనీస్ జెన్ ప్రభావాలతో మిళితం చేసిన ఈ థీమ్ వెచ్చటి ఆకృతులు, పారిశ్రామిక లోహం, టెర్రా కోటా టోన్లు, మొజాయిక్ నమూనాలను కలిగి ఉంది.

## శాంసంగ్ ఇండియా 'సాల్వ్ ఫర్ టుమారో'100 టీమ్ల మొదటి జాబితా వెల్లడి




న్యూఢిల్లీ : భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , దేశంలో ఆవిష్కరణ వాతావరణం ప్రోత్సహించడానికి రూపొందించిన తన ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ కార్యక్రమం 'సాల్వ్ ఫర్ టుమారో' కోసం 100 టీమ్లను షార్టిస్ట్ చేసినట్లు వెల్లడించింది. ఈ షార్టిస్ట్లో 'స్కూల్' మరియు 'యూత్' ట్రాక్ నుండి ఒక్కో చోట 50 జట్లు ఉన్నాయి, వీరు ఇప్పుడు జాతీయ విద్య మరియు ఆవిష్కరణల పోటీలో మరింతగా పోటీ పడతారు.మరోవైపు 'స్కూల్' ట్రాక్ లో తమ ఆలోచనలను 'కమ్యూనిటీ అండ్ ఇన్క్లూజన్' థీమ్ కింద యువత సమర్పించింది. పాఠశాల విద్యార్థులలో మానసిక అనారోగ్యం, కమ్యూనిటీకి సమ్మిళిత వాతావరణం లేకపోవడం, సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలలో డిజిటల్ అక్షరాస్యతకు తక్కువ అవకాశాలు, అకడమిక్ లెర్నింగ్ మరియు ఉద్యోగానికి సిద్ధంగా మారడానికి సాంకేతిక నైపుణ్యం మధ్య ఉన్న అంతరం వంటి క్లిష్టమైన సమస్యలకు వినూత్న పరిష్కారాలపై దృష్టి పెడుతుంది. 100 జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం 232 మంది అభ్యర్థులు ఇప్పుడు 'సాల్వ్ ఫర్ టుమారో' పోటీ యొక్క తదుపరి దశకు సిద్ధమవుతారు, ఇక్కడ వారు నిపుణుల శిక్షణ మరియు మార్గదర్శకత్వం ద్వారా ప్రెజెంటేషన్ మరియు సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను కలిగి ఉంటారు. ఇది జూలై మధ్యలో ప్రారంభమయ్యే ప్రాంతీయ రౌండ్లకు సిద్ధం కావడానికి వారికి సహాయపడుతుంది."మన యువతలో అపారమైన శక్తి మరియు సానుకూల సామాజిక మార్పును నడిపించే సామర్థ్యం ఉందని శాంసంగ్ విశ్వసిస్తోంది. మా ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ కార్యక్రమం 'సాల్వ్ ఫర్ టుమారో', ఈ సంవత్సరం మొదటిసారిగా, పాఠశాల విద్యార్థులకు వారి ప్రత్యేక నైపుణ్యాలు మరియు ఆలోచనలకు అనుగుణంగా ఒక వర్గాన్ని సృష్టించింది. ఆలోచనల నాణ్యతలో మెరుగుదల వారు కలిగి ఉన్న సృజనాత్మకత మరియు వినూత్న ఆలోచనలకు నిదర్శనం, మేము ఈ సంవత్సరం మొదటి సారిగా ఉత్తరం, దక్షిణం, పశ్చిమం, తూర్పు మరియు ఈశాన్య ప్రాంతాలకు లోతుగా వెళ్లాలని నిర్ణయించుకున్నాము. దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల నుండి మేము మరింత విస్తృత ఆధారిత భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నామని నిర్ధారించుకోవడానికి, మేము కొన్ని బాగా వ్యక్తీకరించబడిన ఆలోచనలను పొందాము మరియు యువకుల నుండి వస్తున్న ప్రెజెంటేషన్లను మరియు ఆలోచన యొక్క స్పష్టతను చూడటం చాలా స్ఫూర్తినిస్తుంది" అని అన్నారు. శాంసంగ్ నైరుతి ఆసియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, ఎస్ పి చున్ అన్నారు." శాంసంగ్ ' సాల్వ్ ఫర్ టుమారో' ఈ సంవత్సరం పర్యావరణం, కమ్యూనిటీ మరియు ఇంక్లూజన్ వంటి థీమ్లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఉద్దేశపూర్వకంగా పెరిగింది. ప్రత్యేక ట్రాక్లు - యువత మరియు పాఠశాల - అన్ని పోటీ జట్లకు సమాన అవకాశాలను మరియు ఒకే తరహా పోటీ వాతావరణం అందించాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువకుల నుండి ఆలోచనలు రేకెత్తించే వినూత్న ఆలోచనలు రావడం అద్భుతంగా వుంది. శాంసంగ్ తో కలిసి, దేశంలోని స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడంలో ఉత్ప్రేరకంగా పనిచేసే తరువాతి తరంలో సమస్యలను పరిష్కరించే ఆలోచనను ప్రోత్సహించడమే మా ప్రయత్నం"అని ఐఐటి-ఢిల్లీలోనిఎఫ్ఐటిటి, ఎండి, ప్రొఫెసర్ ప్రీతి రంజన్ పాండా అన్నారు. తదుపరి దశలో ఐదు ప్రాంతాల నుండి రెండు జట్లు - ఉత్తరం, తూర్పు, పశ్చిమం, దక్షిణం మరియు ఈశాన్య - ప్రతి ట్రాక్లో ఎంపిక చేయబడి, 20 జట్లతో కూడిన జాతీయ సమూహాన్ని ఏర్పరుస్తాయి. టాప్ 20 టీమ్లు తమ సాంకేతిక మరియు సాఫ్ట్ స్కిల్స్ను మెరుగుపరచుకోవడానికి శాంసంగ్ మరియు పరిశ్రమ నిపుణుల ద్వారా కఠినమైన మెంటర్షిప్ ప్రోగ్రామ్లతో పాటు ఇంటెన్సివ్ సిరీస్ శిక్షణను పొందుతాయి. ఈ బృందాలు గురుగ్రామ్లోని శాంసంగ్ ప్రాంతీయ ప్రధాన కార్యాలయం మరియు భారతదేశం అంతటా శాంసంగ్ ఆర్ %ఒ% డి కేంద్రాలలో జరిగే 'ఇన్నోవేషన్ వాక్'కి కూడా హాజరవుతాయి.

### మహబూబ్‌నగర్‌లో గోదావరి

## ఎలక్ట్రిక్ మోటార్స్ కొత్త షోరూం



మహబూబ్ నగర్ : విద్యుత్ వాహనాల పరిశ్రమలో ప్రముఖ ఆవిష్కర్త అయిన గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ తెలంగాణలోని మహబూబ్ నగర్ లో తన తాజా షోరూంను ప్రారంభించడంతో భారతదేశం అంతటా తన విస్తరణను కొనసాగిస్తోంది. హర్ష మోటార్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కొత్త కేంద్రం ఇటీవలే ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈఓ హైదర్ ఖాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మా వినూత్న, పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను మహబూబ్ నగర్ కు తీసుకురావడానికి మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఈ కొత్త షోరూం భారతదేశంలోని అన్ని ప్రాంతాలకు స్థిరమైన మొబిలిటీని అందుబాటులో ఉంచాలనే మా నిబద్ధతకు ప్రాతినిధ్యం వహిస్తుంది. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ అందించే రవాణా భవిష్యత్తును మహబూబ్ నగర్, ఈ పరిసర ప్రాంతాల ప్రజలు స్వీకరిస్తారని మేము నమ్ముతున్నాము" అన్నారు. ఈ భాగస్వామ్యంపై హర్ష టయోటా మోటార్స్ అధినేత బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ, "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ వారితో చేతులు కలిపి వాళ్ల అసాధారణ శ్రేణి విద్యుత్ వాహనాలను మహబూబ్ నగర్ కు తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉంది. మా కొత్త షోరూం, సర్వీస్ సెంటర్ కస్టమర్లకు అసమానమైన అనుభవాన్ని అందించడానికి రూపొందింది. అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్, అత్యాధునిక సౌకర్యాలతో, కస్టమర్లకు అత్యున్నత స్థాయి సంతృప్తిని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.

### గ్యాలరీస్ లాఫెయెట్ ఫ్లాగ్షిప్

## స్టోర్లో అందుబాటులోకి యూపీఐ



ముంబై: ఈ-కామర్స్, ప్రాగ్జిమిటీ పేమెంట్స్ను సురక్షితం చేసే విభాగానికి చెందిన ఫ్రెంచ్ దిగ్గజం లైరాతో ఎన్పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపీఎల్) జట్టు కట్టింది. ప్యారిస్లోని హౌస్మాన్లో ఉన్న గాలరీస్ లాఫయెట్ ఫ్లాగ్షిప్ స్టోర్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ఆమోదయోగ్యతకు ఇది వెసులుబాటు కల్పిస్తుందని తెలియజేయడానికి ఎన్ఐపీఎల్ సంతోషిస్తోంది. సుసంపన్న సంస్కృతి, అచ్చెరువొందించే ఆర్కిటెక్చర్, ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతితో భారతీయ పర్యాటకులకు ప్యారిస్ ఫేవరెట్ పర్యాటక ప్రదేశంగా ఉంటోంది. ఈ చారిత్రక డిపార్ట్మెంట్ స్టోర్లో సురక్షితంగా, సౌకర్యవంతంగా యూపీఐ లావాదేవీలను నిర్వహించేందుకు ఈ కొత్త సదుపాయం ఉపయోగపడగలదు. అలాగే పారిస్ సందర్శన అనుభూతిని మరింతగా మెరుగుపర్చగలదు.ఈఫిల్ టవర్లో ఇప్పటికే ఆన్లైన్ టికెట్ బుకింగ్ కోసం యూపీఐ విజయవంతంగా అమలవుతోంది. తాజాగా ఎన్ఐపీఎల్-లైరా భాగస్వామ్యం కింద యూపీఐని అందుబాటులోకి తెచ్చిన రెండో ఫ్రాన్స్ దిగ్గజ వ్యాపారసంస్థగా గ్యాలరీస్ లాఫయెట్ నిలవనుంది. ఫ్రాన్స్ మరియు మొనాకోలో భారత రాయబారి శ్రీయుత జావేద్ అష్రఫ్, అలాగే గ్యాలరీస్ లాఫయెట్ సీఈవో నికొలస్ హౌజీ, లైరా గ్రూప్ చైర్మన్ అలైన్ లాకౌర్ వంటి ప్రముఖుల సమక్షంలో ప్యారిస్లో ఇందుకు సంబంధించిన ప్రకటన చేయబడింది.ప్యారిస్ను ఏటా పెద్ద సంఖ్యలో సందర్శించే భారతీయ పర్యాటకులు తమకు అనువైన పేమెంట్ విధానమైన యూపీఐని ఉపయోగించి, ప్రతిష్టాత్మకమైన గాలరీస్ లాఫయెట్ ఫ్లాగ్షిప్ స్టోర్లో చెల్లింపులు జరిపేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడగలదు. యూపీఐని అనుసంధానించడమనేది యూపీఐ ఆధారిత యాప్ల ద్వారా షాపింగ్ను సులభతరంగా చేసేందుకు, నిరాటంకంగా లావాదేవీలను నిర్వహించేందుకు సహాయకరంగా ఉంటుంది. అలాగే ప్యారిస్ సందర్శన అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది. స్టోర్లోని క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా, పారదర్శకమైన ఎక్స్చేంజ్ రేట్లతో, భారతీయ టూరిస్టులు సులభతరంగా చెల్లింపులను పూర్తి చేయొచ్చు. "ప్యారిస్లోని గ్యాలరీస్ లాఫయెట్తో భాగస్వామ్యం కుదుర్చుకోవడమనేది ప్రతిష్టాత్మకమైన స్టోర్స్లో యూపీఐ పేమెంట్స్ను అందుబాటులోకి తెచ్చేందుకు మాత్రమే కాకుండా భారతీయ పర్యాటకులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన సీమాంతర చెల్లింపుల సాధనంగా యూపీఐని మరింత వినియోగంలోకి తెచ్చేందుకు కూడా తోడ్పడగలదు. విశ్వసనీయమైన, సమర్థమంతమైన చెల్లింపు విధానంగా యూపీఐ ప్రాచుర్యం పెరగగలదని, అంతర్జాతీయ మార్కెట్లలోను మరింతగా విస్తరించగలదని విశ్వసిస్తున్నాం" అని ఎన్పీసీఐ ఇంటర్నేషనల్ సీఈవో రితేష్ శుక్లా తెలిపారు.

### మహిళా ఎంట్రప్రెన్యూర్లకు

## సాధికారతకుసీహెర్ ప్రోగ్రాంను ఆవిష్కరణ

ముంబై: ఉమెన్ ఎంట్రప్రెన్యూర్షిప్ ప్లాట్ఫాం మరియు ట్రాన్స్యూనియన్ సిబిల్ కలిసి సెహెర్ పేరిట రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆవిష్కరించాయి. భారత్లోని ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక అక్షరాస్యతపరమైన కంటెంట్ను అందించేందుకు, వ్యాపార నైపుణ్యాల్లో సాధికారత కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుంది. అలాగే, తదుపరి వృద్ధి సాధించడంలో, దేశ ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగాల కల్పించడంలో అవసరమైన ఆర్థిక సాధనాలను పొందేందుకు కూడా ఇది వారికి సహాయపడుతుంది.ఉమెన్ ఎంట్రప్రెన్యూర్షిప్ ప్రోగ్రాం అనేది నీతి ఆయోగ్లో ఇన్క్యుబేట్ చేయబడిన ఒక ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య వేదిక. భారత్లోని మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అవకాశాలు లభించే వ్యవస్థను సృష్టించడం దీని లక్ష్యం. మహిళా ఎంట్రప్రెన్యూర్లకు నిధుల లభ్యతను మెరుగుపర్చేందుకు, ఈ తరహా కార్యక్రమాల్లో మొదటిదైన, వెఫైనాన్సింగ్ ఉమెన్ కొలాబొరేటివ్ ( )లో ఈ ప్రోగ్రాం భాగంగా ఉంటుంది. షీహెల్ ప్రోగ్రాంను ఉమెన్ ఎంట్రప్రెన్యూర్షిప్ మిషన్ డైరెక్టర్ మరియు నీతి ఆయోగ్ ప్రధాన ఆర్థిక సలహాదారు ఆనా రాయ్ఆ విష్కరించారు. జితేంద్ర అసాటి , డైరెక్టర్ (ఫైనాన్షియల్ ఇన్క్లూజన్), ఆర్థిక సేవల విభాగం , ఆర్థిక శాఖబీ శ్రీ సునీల్ మెహతా, చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ బీ నీరజ్ నిగమ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా . మెర్సీ ఇపావో , సంయుక్త కార్యదర్శి, ఎంఎస్ఎంఈ శాఖబీ శ్రీ రాజేశ్ కుమార్, ఎండీ మరియు సీఈవో, ట్రాన్స్యూనియన్ సిబిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు."దేశ ఆర్థిక వృద్ధికి అత్యంత ప్రాధాన్యతా రంగమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి గల ప్రధాన అవరోధాల్లో, ఆర్థికాంశాలపై అవగాహన కొరవడటం కూడా ఒకటిగా చెబుతుంటారు. వ్యాపార వృద్ధికి అవసరమైన నిధులను సకాలంలో, మెరుగ్గా పొందాలంటే తమ సిబిల్ ర్యాంకు, కమర్షియల్, క్రెడిట్ రిపోర్టు సహా ఎంట్రప్రెన్యూర్లు ఆర్థికానికి సంబంధించిన అన్ని విషయాలపైనా పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంచుకోవాలి. సమాచార అసమతౌల్యాలను అధిగమించడంలో మరియు ఎంట్రప్రెన్యూర్షిప్కు ప్రోత్సాహం, నిధులకు యాక్సెస్ పొందడం, మార్కెట్ లింకేజీలు, శిక్షణ మరియు నైపుణ్యాల అభివృద్ధి, మెంటారింగ్, నెట్వర్కింగ్, వ్యాపార అభివృద్ధి సేవలను పొందడం వంటి కీలకాంశాల్లో తోడ్పాటు అందించడం ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు సాధికారత కల్పించాలనేది మా లక్ష్యం" అని వెప్ మిషన్ డైరెక్టర్ మరియు నీతి ఆయోగ్ ప్రధాన ఆర్థిక సలహాదారు . ఆనా రాయ్ వివరించారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 జూలై 2024


## నీట్ యూజీ 2024 కౌన్సెలింగ్ వాయిదా..

డిల్లీ: వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్ను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం (జులై 6) నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. కాగా.. నీట్ కౌన్సెలింగ్ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ ఎన్టీఏ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టు లో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసివుచ్చింది. మరోవైపు, సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్టీఏ విడుదల చేసింది. ఈ క్రమంలోనే అక్రమాల ఆరోపణలపై కేంద్రం, ఎన్టీఏ శుక్రవారం సర్వోన్నత న్యాయ స్థానానికి అఫిడవిట్లు సమర్పించాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం వల్ల నిజాయతీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టు కు తెలిపింది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువులు లేనప్పుడు ఆ చర్య చేపట్టడం హేతుబద్ధం కాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై జులై 8న తదుపరి విచారణ జరగనుంది. ఈ పరిణామాల వేళ కౌన్సెలింగ్ను వాయిదా వేయడం గమనార్హం.



# విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా

● ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం ● నలబై ఐదు నిమిషాల పాటు భేటీ ● రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా పరిష్కారాలకు అన్వేషణ ● మంత్రుల కమిటీ ఏర్పాటుకు అన్ని రంగాలు సిద్ధం ● ఇరు రాష్ట్రాల నేతలకు అన్ని రంగాలపై అవగాహనకు రెడీ అవుతున్న నేతలు





హైదరాబాద్: జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో శనివారం నిర్వహించిన ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిల కీలక భేటీ ముగిసింది. దాదావు గంటా నలబై ఐదు నిమిషాల పాటు వీరి భేటీ కొనసాగింది. పది ఏళ్లుగా పరిష్కారం కాని రాష్ట్ర విభజన సమస్యలపై పరిష్కారానికి ఏపీ, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని భేటీలో నిర్ణయించారు. మంత్రులతో ఓ కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని రెండు రాష్ట్రాల సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. మంత్రుల కమిటీలో తెలంగాణ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉండే అవకాశం ఉంది.

షెడ్యూల్ 9, 10లోని అంశాలపై చర్చించారు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా పరిష్కారం చూడాలని భావిస్తున్నారు. మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. భేటీ ముగిసిన తరువాత రెండు రాష్ట్రాల సీఎంలు, వారి బృందం డిన్నర్ చేస్తున్నట్లు సమాచారం. డిన్నర్ అనంతరం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో భేటీకి సంబంధించిన నిర్ణయాలు వెల్లడించారు.

సీఎంల భేటీ ప్రారంభానికి ముందు ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ రచించిన నా గొడవ పుస్తకాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గిఫ్ట్ ఇచ్చారు. చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన నా గొడవ పుస్తకం హాట్ టాపిక్గా మారింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల సీఎంల కీలక భేటీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుతో పాటు సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీ నుంచి చంద్రబాబు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, రాష్ట్ర సీఎస్ నీరభ్ కుమార్ పాల్గొన్నారు. గత పదేళ్లుగా పరిష్కారం కాని సమస్యలపై రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని తాజా భేటీలో చర్చించి కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంతడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్దన్రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు.

ప్రధానంగా చర్చించిన అంశాలివే..

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు
విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు
ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు
పెండింగ్ విద్యుత్తు బిల్లులు
విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాలు
ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు
హైదరాబాద్లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్కు కేటాయించే అంశం
లేబర్ సెస్ పంపకాలు
ఉద్యోగుల విభజన అంశాలు

ఆ భవనాలు ఇవ్వండి

అయితే తెలంగాణలో ఉన్న కొన్ని భవనాలను.. ఆంధ్రప్రదేశ్కు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు.. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విజ్ఞప్తికి రేవంత్ రెడ్డి అంగీకరించలేదని సమాచారం. తెలంగాణలో ఉన్న స్థిరాస్తులను ఏపీకి ఇచ్చే ప్రసక్తి లేదని.. రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న భవనాలన్నీ తెలంగాణకు మాత్రమే చెందుతాయని స్పష్టం చేసినట్లు సమాచారం. కానీ అర్జీ పెట్టుకుంటే తెలంగాణలో భూమి కేటాయించే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారని సమాచారం. ఢిల్లీలో ఏపీ భవన్ తరహాలో తెలంగాణలో ఓ భవనాన్ని నిర్మించుకునేందుకు పర్మిషన్ ఇస్తామని రేవంత్ రెడ్డి అంగీకరించినట్లు తెలుస్తోంది.

చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీని స్వాగతించిన పురంధేశ్వరీ

ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరీ స్వాగతించారు. ప్రజా భవన్లో జరుగుతోన్న ఈ భేటీతో తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న పలు అంశాలు పరిష్కారం కానున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.


విద్యుత్ బకాయిలపై ఇరు రాష్ట్రాలు చర్చ

హైదరాబాద్లోని కొన్ని భవనాలను ఇవ్వాలన్న ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తిని తెలంగాణ తోసివుచ్చినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్లోని స్థిరాస్తులను ఏపీకి ఇచ్చేది లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారని అంటున్నారు. అవసరమైతే ఢిల్లీలోని ఏపీ భవన్ తరహాలో హైదరాబాద్లో భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తామని చెప్పారు. భూమి కోసం ఏపీ అర్జీ పెట్టుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది.

చంద్రబాబు, రేవంత్ రెడ్డిల సమావేశం ముగిసింది. అయితే సమావేశంలో తెలంగాణ పలు డిమాండ్లను ఏపీ ముందు ఉంచినట్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి. తమకు రూ.24 వేల కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించాలని ఏపీ కోరగా... తెలంగాణ నిరాకరించిందని అంటున్నారు. అలాగే, హైదరాబాద్లోని ఆస్తులను ఇచ్చేందుకు నిరాకరించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు గ్రామాలు... ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తమపట్నంలను తమకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు నుంచి సానుకూల స్పందన వచ్చినట్లుగా తెలుస్తోంది.

ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూల్ 9, 10లో పేర్కొన్న ఆస్తుల పంపకాలపై, విభజన చట్టంలో పేర్కొనని సంస్థల పంపకాలు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, పెండింగ్ విద్యుత్ బిల్లులు, విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి ఏపీలో పదిహేను ప్రాజెక్టులు నిర్మించగా... ఇందుకు సంబంధించిన అప్పులపై, ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చులు, చెల్లింపులపై చర్చించారని సమాచారం. ఉద్యోగుల విభజన అంశాలపై కూడా చర్చించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుడిగా కే కేశవరావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కే కేశవరావుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుడిగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయన కొనసాగనున్నారు. కే కేశవరావుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేకే తన రాజ్యసభ సభ్యత్వానికి గురువారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కడ్ను కలిసి స్వయంగా రాజీనామా లేఖ అందించారు. ఒకపార్టీ నుంచి పదవి పొంది మరో పార్టీలో చేరినప్పుడు రాజీనామా చేయడం నైతిక బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందుకే రాజీనామా చేసినట్టు కేకే వివరించారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కేకే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కేకే పదవీకాలం ముగిసేందుకు ఇంకా రెండేండ్ల సమయం ఉన్నది. దీంతో పీసీసీ చీఫ్ పదవి ఆశించి భంగపడిన నేతలు, ఎంపీ ఎన్నికల్లో టికెట్ దక్కని సీనియర్ నాయకులు ఆ సీటుపై ఆశలు పెట్టుకున్నారు. అయితే, వీరి ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు. సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది, ఏఐసీసీ అధికార ప్రతినిధి అభిషేక్ మనుసింఘ్వీకి ఆ సీటు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

## మృతి చెందిన కార్మికులకు అండగా ఉంటా

● దామోదర్ రాజనర్సింహ ● చందాపూర్ ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు ● ప్రమాదంలో 5గురు మృతి ● ఒక్కో కుటుంబానికి 41 లక్షల నష్ట పరిహారం ఇప్పించిన మంత్రి రాజనర్సింహ ● అంత్యక్రియలకు ఒక్కో కుటుంబానికి లక్ష చొప్పున వ్యక్తిగత సాయం అందజేత ● గాయపడిన వారికి మెరుగైన చికిత్స



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలోని చందాపూర్ ఫార్మా పరిశ్రమలో జరిగిన పేలుడులో 5గురు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. మృతి చెందిన ఒక్కో కార్మిక కుటుంబానికి 41 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని సంస్థ యాజమాన్యంతో మాట్లాడి చెక్కులను అందజేశారు .మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటానని భరోస ఇచ్చారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు మెరుగైన నష్టపరిహారాన్ని అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి దామోదర్ రాజనర్సింహకి కార్మిక కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులో ని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల సంగారెడ్డి జిల్లాలోని చందాపూర్ గ్రామంలో ఎస్ బి ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో ప్రమాదవశాత్తు జరిగిన రియాక్టర్ల పేలుడులో మృతి చెందిన 5గురు కార్మికుల కుటుంబాలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గతంలో ప్రకటించిన ఒక్కో కార్మిక కుటుంబానికి 41 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని సంస్థ ఎండి పి హెచ్ సుబ్బారావుతో కలిసి కంపెనీ బ్యాంక్ చెక్కులను ,మైనర్లకు ఫిక్స డిపాజిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఎస్ బి ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో మృతి చెందిన 5గురు కుటుంబాలకు గతంలో ప్రకటించిన 41 లక్షల రూపాయల నష్టపరిహారం ను కార్మికుల కుటుంబాలకు నేడు అందజేయడం జరిగిందన్నారు. వీటితో పాటు ప్రమాదంలో చనిపోయిన కార్మికుల అంత్యక్రియలకు ఒక్కో కార్మిక కుటుంబానికి 1లక్ష రూపాయలను వ్యక్తిగతంగా, సానుభూతితో స్వయంగా అందజేయడం జరిగిందన్నారు. అలాగే, ఇదే ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఫార్మా కంపెనీలో పేలుడులో చనిపోయిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు జరిగిన నష్టానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుభూతితో ఓదార్చారు. కార్మికుల కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్మికుల పక్షాన నిలిచి మెరుగైన నష్టపరిహారాన్ని అందించటం లో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి దామోదర్ రాజనర్సింహకి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభినవ్ పాల్గొన్నారు.

# జూలై 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు



### 23న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్

డిల్లీ: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు.

2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరువు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.

# అగ్నివీరుల వయోపరిమితిని పెంచాలి

● సర్వీస్ పొడిగింపుపై ఆర్మీ వర్గాల్లో చర్చ ● వెల్లడించిన సైనిక అధికారులు



డిల్లీ: అగ్నిపథ్లో చేరేవారి వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని, నాలుగేళ్ల తర్వాత కనీసం 50శాతం మంది అగ్నివీర్లను కొనసాగించాలని కేంద్రాన్ని సైన్యం కోరనున్నట్లు తెలుస్తోంది. సైనికుల నియామకం కోసం అగ్నిపథ్ పథకం రెండు సంవత్సరాల క్రితం అమల్లోకి వచ్చింది. అయితే ప్రతిపక్షాలు, ఆర్మీ అభ్యర్థులు దీనిని వ్యతిరేకించారు. అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే సైన్య నియామకం చేపట్టాలని దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. నిరసనల మధ్య రెండేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. 17నుంచి 21 సంవత్సరాల వయసున్న యువతీ యువకులు మాత్రమే అగ్నివీర్లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రం పేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకున్న అగ్నివీర్లకు ఎటువంటి ఆర్థిక సాయం, పెన్షన్ సౌకర్యాలు ఉండవు. వారిలో 25శాతం మందిని మరో 15 సంవత్సరాల పాటు రెగ్యులర్ సర్వీస్లో కొనసాగిస్తారు.

అగ్నివీర్లుగా నియమించిన వారిలో కేవలం 25శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరి కొంతమందిని కూడా తిరిగి సర్వీస్లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తి మొత్తంలో ఉపయోగించుకోవాలి అని నేవీ విశ్రాంత అధికారి కేబీ సింగ్ తెలిపారు.

ఇటీవల లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్లోని నౌషేరాలో జరిగిన ల్యాండ్మైన్ పేలుడులో మరణించిన అగ్నివీర్ తండ్రికి ఎటువంటి పరిహారం అందలేదని మండిపడ్డారు. అగ్నివీర్ తండ్రి వీడియోను విడుదల చేశారు. అగ్నివీరులకు అమరవీరుల హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. అయితే సైన్యం దీనిపై వివరణ ఇచ్చింది. పరిహారంలో కొంత భాగాన్ని అగ్నివీర్ అజయ్ కుమార్ బంధువులకు చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో పంపిణీ చేస్తామని పేర్కొంది.

# బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

● బోనాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు మంజూరు ● తెలంగాణ బోనాల దశాబ్ది ఉత్సవాల పేరుతో నిర్వహణ ● దేవాలయ కమిటీలకు చెక్కుల పంపిణీ ● ఉజ్జయినీ మహంకాళి బోనాలలో పాల్గొననున్న సిఎం రేవంత్ రెడ్డి ● భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు ● దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో



తెలంగాణ,బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ యేడాది ఆషాఢ బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ బోనాల దశాబ్ది ఉత్సవాలు పేరుతో బోనాల జాతరను నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. బోనాల జాతర నిర్వహణకు అడగగానే రూ. 20 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.జిహెచ్ఎంసి పరిధిలో ఆషాఢ బోనాల ఉత్సవాలను నిర్వహించే అమ్మవారి దేవాలయాల కమిటీలకు బోనాల నిర్వహణా ఖర్చుల నిమిత్తం ఈ రోజు బేగంపేటలోని టూరిజం ప్లాజాలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పలు ఆలయ కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోనాల జాతర పోస్టర్ ను, తేదీల వారీగా ఆయా దేవాలయాల్లో నిర్వహించే బోనాల జాతర వివరాలను తెలిపే బోనాల జాతర క్యాలెండర్ ను, వీడియో సాంగ్ ను, బోనాల చరిత్ర, సంస్కృతి, పరిణామక్రమం, క్రతువులను తెలుపుతూ సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ బోనాల పై రాసిన బోనాలు పుస్తకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ బోనాల జాతరలో పాల్గొంటారని మంత్రి సురేఖ ప్రకటించారు. మంత్రులు ఆయా దేవాలయాల్లో బోనాలు సమర్పిస్తారని తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుని భద్రంగా ఇండ్లకు చేరేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సాగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఆయా దేవాలయాల పరిధిలో అమ్మవార్ల మహిమలు, దేవాలయ ప్రాశస్త్యాన్ని తెలిపేలా ఎల్ఈడి తెరల పై ప్రదర్శనలు, ప్రజలకు కనులవిందు కలిగించేలా లేజర్ షో లు వుంటాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం బోనాల నిర్వహణకు 15 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఈ యేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 కోట్ల రూపాయలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భక్తులు లక్షలాదిగా హాజరయ్యే ఆషాఢ బోనాల ఉత్సవాలను విజయవంతంగా చేపట్టేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి అన్నారు. దేవాలయాల ప్రాంతాల్లో నివసించే స్థానిక ప్రజలు ఈ దిశగా సహకారం అందించాలని పిలువునిచ్చారు. ఆలయ కమిటీలు ప్రజలను కలుపుకుపోవాలని, బాగా కష్టపడి బోనాల ఉత్సవాలను జయప్రదం చేయాలని సూచించారు. దేవాలయాలకు సమీపంలోని ప్రైవేట్ హాస్పటల్స్, ఫైర్ స్టేషన్ లతో నిరంతరం కాంటాక్ట్ లో ఉంటూ సహాయ, సహకారాలు పొంది విధంగా ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. బోనాలకు ఎంతమంది హాజరైనా ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాల కల్పన విషయంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సాగుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు విశ్వవ్యాప్తం చేస్తున్న బోనాల ఉత్సవాలను దిగ్విజవంతంగా చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనాలు పుస్తక రచయిత, సాంస్కృతిక శాఖ డైరక్టర్ డా. మామిడి హరికృష్ణ, బోనాల జాతర వీడియో సాంగ్ రూపకల్పనలో పాలుపంచుకున్న బృందాన్ని మంత్రులు, అధికారులు శాలువాలతో సత్కరించారు.

# ఇదేనా మీ పాంచ్ న్యాయ్?

● ఫిరాయింపుదార్లతో రాజీనామా చేయించి ఎన్నికల్లోకి వెళ్లే దమ్ముందా? ● ఉప ఎన్నికలొస్తే అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం ● బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాల్సిందే ● బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది ● నిరుద్యోగులకు ఉద్యోగాల్లేవు... కాంగ్రెసోళ్లకు మాత్రం ఉద్యోగాలొచ్చాయ్ ● ఇరు రాష్ట్రాల సీఎంల భేటీని స్వాగతిస్తున్నాం ● గోతికాడ నక్కలా ఎదురు చూసే వాళ్లకు ఛాన్స్ ఇవ్వొద్దు ● పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టి ● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఒక పార్టీ నుండి గెలిచి ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రజా ప్రతినిధులను అనర్హులుగా చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ పత్ర్ పేరుతో ఇచ్చిన హామీ ఏమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులు, అవినీతి, అక్రమాలు, హామీల మోసం విషయంలో కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు తేడా ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ నిజంగా పాంచ్ న్యాయ్ పత్ర్ కు కట్టుబడి ఉంటే కాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలందరి చేత రాజీనామా చేయించి ఎన్నికల్లో పోటీ చేయించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లోకి 26 మంది ఎమ్మెల్యేలు ఫిరాయించబోతున్నారని వార్తలొస్తున్నాయని, వారందరితో రాజీనామా చేయించి ఎన్నికల్లోకి వెళితే... ఆ సీట్లన్నీ బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. బీజేపీలోకి రావాలనుకునే ఎమ్మెల్యేలంతా రాజీనామా చేసి చేరాల్సిందేనని స్పష్టం చేశారు. గతంలో హుజూరాబాద్, మునుగోడు ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ విచ్చేసిన బండి సంజయ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా ముచ్చటిస్తూ విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు.

చేస్తున్నట్లుంది. రాష్ట్రంలో బీజేపీ గెలిచిన ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడం లేదు. నిధుల పంపిణీ బాధ్యత అక్కడ ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు అప్పగించడం దుర్మార్గం. ప్రజా తీర్పును, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. కాంగ్రెస్ మాదిరిగానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తే... వాళ్ల పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించాలి. ఇకనైనా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు ఎమ్మెల్యేలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. నిధుల కేటాయింపు జరపాలని కోరుతున్నా. స్థానిక సంస్థల్లో అనేక సమస్యలున్నాయి. గ్రామపంచాయతీలకు బిల్లుల పేరిట దాదాపు రూ.3 వేల కోట్ల బకాయిలివ్వాలి. మాజీ సర్పంచులు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆ బిల్లుల చెల్లించాలి. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడొచ్చినా బీజేపీ గెలుపు ఖాయం.

జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో గొడవపై....

జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలను ప్రస్తావించిన బీజేపీ కార్పొరేటర్లపై ఎంఐఎం నేతలు దాడి చేయడం హేయమైన చర్య. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వత్తాసు పలకడం ఎంఐఎం నేతలకు అలవాటైంది. అందుకే రైవంత్ రెడ్డితో ఒవైసీ కుమ్మక్కై దాడులకు పాల్పడుతున్నారు. ఎంఐఎం ఒక ప్రాంతానికే పరిమితమైన పార్టీ. బీజేపీ తలుచుకుంటే ఎంఐఎం నేతలు బయట తిరగలేరు. నాకు మంత్రి పదవిచ్చి చేతులు కట్టేశారు.



# ప్రతి ఇంటికీ మంచి నీరు అందించాలి

## రక్షిత మంచినీటిపై మంత్రి సీతక్క కీలక నిర్ణయాలు

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్తో అన్ని ఆవాసాలను అనుసంధానం చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగిలిపోయిన అన్ని ఆవాసాలకు రక్షిత మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అడవుల్లో నివసించే ప్రజలకు సైతం కుళాయి నీళ్లు అందించాలని ఆదేశించారు. అడవుల్లో విద్యుత్ లైన్లు వేసేందుకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని, అడవుల్లో ఉన్న ఆవాసాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి బోర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. నీటి సోర్స్ పాయింట్లు దగ్గర్లో ఉండేలా చూసుకోవా లన్నారు. గ్రామపంచాయతీల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్ర పరచాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటినీ వినియోగించే విధంగా ప్రజలకు నమ్మకం కలిగించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కాగా.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై బడ్జెట్ సన్నాహక సమావేశం ఈరోజు(శనివారం) నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నివేదించారు. గత బడ్జెట్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.23 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. చేయూత కింద పింఛన్ల మొత్తాన్ని పెంచాలని పీఆర్ అండ్ ఆర్డీ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. చేయూత పథకం కోసం 22 వేల కోట్లు అవసరం అవుతాయని అంచన వేశారు. ప్రస్తుతం ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. గ్రామీణ రహదారుల బడ్జెట్ను రెట్టింపు చేయాలని ప్రతిపాదించారు. మహిళా స్వయం సంఘాల లోన్ బీమా, ప్రమాద బీమా కోసం అవసరమైన నిధులను బడ్జెట్లో కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధి ఉందా?

● సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులతో చర్చలు జరపాలి ● ప్రభుత్వ ఖాళీలు గుర్తించి.. పూర్తిగా భర్తీ చేయాలి
● ఉద్యమకారులపై నిరంకశత్వం సరికాదు ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణలో ఉద్యమకారులతో చర్చించి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కరించాలని ఉద్యమించే వారిపై నిరంకుశంగా వ్యవహరించడం కాదని, వారి డిమాండ్లు పరిశీలించి, అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు శనివారం బీసీ భవన్లో నిరుద్యోగుల సమావేశం జరిగింది. రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, అనంతయ్య, జిల్లపల్లి అంజి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు చాలా తక్కువగా యున్నది. బీఈడీ చేసిన వాళ్ళు 4లక్షలకు పైగా యున్నారు. కాని పోస్టులు చాలా తక్కువ 2200 మాత్రమే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యున్నవి. వీటిని పెంచాలని అన్నారు. 75శాతం ప్రమోషన్ల ద్వారా ఇవ్వరాదని దీనిని 25 శాతంకు తగ్గించాలని, మిగతా డైరెక్ట్ రికట్ మెంట్ కోటా కింద భర్తీ చేయాలని కోరారు. గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలను పెంచాలని కోరారు.

ప్రస్తుతం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకే డీఎస్సీ ప్రకటించారు. టీచర్ పోస్టులు సంఖ్య కూడా తక్కువగా వేశారు. సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తారు. వాస్తవంగా ఎన్ని ఖాళీలు యున్నవి లెక్కించాలని, గత 10 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు? ఎంత మంది ప్రమోషన్లు పొందారు. ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. లెక్కించి భర్తీ చేయాలని అన్నారు. పూర్తి స్థాయి టిచర్ పోస్టులు భర్తీ చేస్తే ప్రభుత్వ పాటశాల వ్యవస్థను బలోపేతం చేస్తే విద్యాప్రమాణాలు పెరిగి విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నైపుణ్యం గల మానవ వనరులుగా సమాజాభివృద్ధికి తోడ్పడుతారు. విద్యార్థులను తీర్చి దిద్దితే, వారిలో ఉన్న సృజనాత్మక శక్తి, తెలివి తేటలకు సాన పెడితే గొప్ప ఇంజినీర్లు, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, సంఘ సంస్కర్తలుగా విలువ గల రాజకీయ నాయకులుగా తయరవుతారు. అప్పుడు దేశ శీఘ్ర గతిన అభివృద్ధి చెందుతుందన్నారు.

విద్యా, వైద్యం ప్రతి విద్యార్థికి ఇవ్వాలని రాజ్యాంగం ఆదేశించిన 76 సంవత్సరాల కాలంలో ఇప్పటికీ ఆ ఆశయం నెరవేరలేదన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటే వారిలో దాగివున్న జ్ఞానం - ప్రతిభ బయటకు వస్తాయని దీని మూలంగా దేశంలో ప్రగతి పథంలో నడుస్తుందని భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని అన్నారు.

ప్రపంచంలో ఏ దేశంలో 100శాతం విద్యావంతులు ఉంటారో ఆ దేశాలు అగ్ర దేశాలుగా తయారైనన్నారు.

పటిష్టమైన భారత జాతి నిర్మాణానికి, సమర్థవంతమైన సామాజిక, ఆర్థిక వ్యవస్థ అవసరం. సమగ్రమైన విద్యా వ్యవస్థ ద్వారా జ్ఞాన సమాజం తద్వారా సమర్థవంతమైన ఆర్థిక, రాజకీయ సామజిక పరిపాలన వ్యవస్థలను నిర్మించగలదు. కానీ భారతదేశంలో పటిష్టమైన వ్యవస్థల నిర్మాణానికి అనేక రకాల మూఢనమ్మకాలు, కులాలు అవాంఛనీయ శక్తులుగా ఎదిగాయి. ఈ అవాంఛనీయ శక్తులలో ప్రధానంగా కుల వ్యవస్థ మొత్తం జాతి పైన నిర్దాక్షిణ్యమైన, విచ్ఛిన్నకర ప్రభావాన్ని చూపిస్తూనే ఉందన్నారు. దీనిని నిర్మూలించాలటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలి. విద్యా ద్వారానే కుల నిర్మూలన జరుగుతుంది. ముడ విశ్వాసాలు, మూడనమ్మకాలు తొలగిపోతాయి. అజ్ఞానం, అంధకారం, అమాయకత్వం నుంచి ప్రజలను విముక్తి చేసి ఒక విజ్ఞాన వంతమైన, శాస్త్రీయ జ్ఞానం తో కూడిన సమాజం ను నిర్మాణం చేయగలమని కృష్ణయ్య తెలిపారు.

# నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. పంచాయతీరాజ్శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారని. వారిని అలాగే వదిలేస్తే సమాజం ఇబ్బందిపడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాది మంది బీటెక్ పూర్తి చేసి.. స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని.. ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు విదేశాల్లో స్థిరపడుతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను హైదరాబాద్కే పరిమితం చేయకుండా మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు.. వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో వివరాలు సేకరించాలని ఆదేశించారు. హైదరాబాద్లోని సాఫ్ట్వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతుందా? అన్న విషయాన్ని నిర్ధారించుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ఐదురోజులు వర్షాలు

● తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
● పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను జారీ చేసిన వాతావరణ శాఖ అధికారులు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ విభాగం అధికారులు ఎల్లో అలెర్ట్ను జారీ చేశారు. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల్లో వానలుపడే సూచనలున్నాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్తో పాటు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇక గడిచిన 24గంటల్లో ఉమ్మడి ఆదిలాబాద్తో పాటు కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, సంగారెడ్డి, హైదరాబాద్ పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది

# బస్సులో పురుడుపోసిన మహిళా సిబ్బందికి సన్మానం

## చిన్నారికి జీవితకాలపు ఉచిత బస్ పాస్ ప్రకటన





తెలంగాణ,బ్యూరో ప్రతినిధి : ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు.

బస్సులో జన్మించిన చిన్నారికి టీజీఎస్ ఆర్ టిసి బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.హైదరాబాద్ లోని ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్ లో ఎక్కారు. బహదూర్ పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. డెలివరీ అనంతరం మెరుగైన వైద్యం కోసం బస్సులోనే సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో స్పందించి సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ సరోజ, డ్రైవర్ ఎంఎం అలీ సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. వారు చాకచక్యంగా వ్యవహరించడంతోనే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, ముషీరాబాద్ డీఎం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సీఎంలు కలవడం శుభసూచకం

● విభజన హామీల అమలుకే ఈ భేటీ
● బీఆర్ఎస్ నేతలు రాజకీయంగా వాడుకోవాలనుకోవడం దుర్మార్గం ● కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: రాష్ట్ర విభజన నేపథ్యంలో పరిష్కారం కానీ సమస్యలపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంతడ్డి.. ప్రజాభవన్లో భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాద్లో స్పందించారు. ఇలా ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీ శుభసూచకమని తెలుగు రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రాలు విడిపోయినా.. అన్నదమ్ముల వలె విభజన హామీల పరిష్కారం కానీ అంశాలు పరిష్కారం కోసం ఈ చర్చ జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమ అందరికీ అర్థమవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాట్లాడుతుంటే.. దీనిని రాజకీయంగా ఉపయోగించుకొని బురద చల్లాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ.. కేసీఆర్తోపాటు ఆయన పరివారానికి నచ్చడం లేదన్నారు. గత ముఖ్యమంత్రులు కేసిఆర్, జగన్లు పదేళ్లు స్వార్థ రాజకీయాల తప్ప.. సమస్యల పరిష్కారం కోసం కనీసం చర్చ కూడా చేయలేదని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గుర్తు చేశారు. అలాగే నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తా అని సీఎం కేసిఆర్ గతంలో చెప్పారన్నారు. అయితే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారని.. మరి ఆ విషయాన్ని నేడు ఇంతగా రచ్చ చేయడం చూస్తుంటే.. హంతకులే సంతాపం తెలిపినట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతల వైఖరిపై తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుందన్నారు. ఆంధ్రా నుంచి రావాల్సిన వాటా వదిలిపెట్టి ఇక్కడి సంపద అక్కడికి బీఆర్ఎస్ నేతలు తరలించారని ఆరోపించారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఇప్పటికైనా ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇరు రాష్ట్రాల సీఎంలా భేటీని వివాదం చేయాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిపై మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక, భూ దోపిడీ చేసిందని.. ఆ పార్టీ ప్రజా సమస్యలపై ఎప్పుడు ఆలోచన చేయలేదన్నారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను.. కుక్కలు చింపిన విస్తరి చేశాడంటూ కేసీఆర్పై తీన్మార్ మల్లన్నా ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. కేసిఆర్ పార్టీ దినదిన గండం అన్నట్లు సాగుతుందన్నారు. కేసిఆర్ గతంలో చేసిన పాపాలను సీఎం రేవంత్ రెడ్డి కడగాల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో సీఎంలు కేసిఆర్, జగన్లు చీకటి భేటీ లయ్యేవారన్నారు. ప్రతి దానిలో కేసిఆర్ కుటుంబం రాజకీయ ప్రయోజనాలు చూస్తుందన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల ప్రయోజనాలు చేస్తున్నారని వివరించారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల తరువున తీన్మార్ మల్లన్న ధన్యవాదాలు తెలిపారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆదర్శప్రాయులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వ్యవస్థ ఆదర్శ నాయకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల సురభి రవీందర్రావు అన్నారు. శనివారం శ్యాం ప్రసాద్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదినోత్సవ సందర్భంగా జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల, సురభి రవీందర్ రావు ఎల్ నరేందర్ రెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి సిహెచ్ స్రవంతి లు పాల్గొని శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ ధర్మానికి ప్రతీకగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కొనసాగాలని తెలిపారు భారతీయ జనతా పార్టీ సైదాంతిక సిద్ధాంతాలను డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ రూపొందించినదని ఈ సందర్భంగా తెలిపారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం కృషి చేస్తూనే ఆయన ఆశించిన నేపథ్యాన్ని సమాజానికి భారతీయ జనతా పార్టీ శ్రేణులు సూచించాలని తెలిపారు శ్యాంప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళితే ఆదర్శ సమాజం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు శ్రీహరి యాదవ్, రాష్ట్ర యువ మోర్చా నాయకులు ఏ సాయి కుమార్, డివిజన్ బిజెపి నాయకులు కే వేణు, బిజెపి నాయకులు ఏ గోపాలరావు, డి రేణుక, డివిజన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి రాహుల్తే, చంద్రశేఖర్ బుల్లెట్ శీను వర్మ అంజి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు మొక్కలు నాటి సమాజానికి మెరుగైన ఆదర్శవంతమైన మెసేజ్ ఇచ్చారు.

# చేనేత వస్త్రాలు కొనుగోలు చేద్దాం నేత వృత్తిని కాపాడుకుందాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చేనేత వస్త్రాలు కొనుగోలు చేద్దాం నేత వృత్తిని కాపాడుకుందాం అన్న లక్ష్యంతో వివర్స్ వెల్ఫే ట్రస్ట్ మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం సంయుక్తా ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ ఎక్స్పో ను నిర్వహిస్తున్నట్లు వీవర్స్ వెల్ఫే ట్రస్ట్ చైర్మన్ బర్రింకల మధుసూదన్ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప సదా శివం, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్ లు శనివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత పరిశ్రమ సంక్షోభంలో ఉన్నదని అతి ప్రాచీనమైన చేనేతను కాపాడుకోవాల్సిన సామాజిక బాధ్యత అన్ని వర్గాల పైన ఉన్నది కావున అందరూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి వాటిని ధరించాలని కోరారు దేశ స్వతంత్ర సంగ్రామంలో కీలక భూమిక పోషించిన మరియు మహాత్ముడు చెరుకని ఆయుధంగా మలుచుకొని స్వాతంత్ర సాధించిన ఈనాడు పెరిగిన ధరలు , చేనేత డిజైన్లను కాపీ కొట్టి వాటిని విక్రయిస్తూ చేనేతరంగాన్ని నిర్వీర్యం చేస్తున్న అటువంటి మార్కెటింగ్ శక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు . ఈ ఎక్స్పోను రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖామత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు సుమారు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి సహకార సంఘాలు మరియు చేనేత కళాకారులు దాదాపుగా 45 స్టాళ్లలు ఈనెల 12 13 14 తేదీలలో పద్మశాలి భవన్ నారాయణగూడలో ఏర్పాటు చేయనున్నట్లుతెలిపారు అన్ని రకాల చీరలు మరియు చేనేత ఉత్పత్తులు అందరికీ సరసమైన ధరలు అందుబాటులో ఉంటాయని ఎందుకనగా నేరుగా చేనేత ఉత్పత్తిదారుల నుండి వస్తాయి కనుక సరసమైన ధరల్లో అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు పర్యావరణాన్ని కాపాడే చేనేత వస్త్రాలను ధరించాలని విజ్ఞప్తి చేశారు ఈ దేశ సంస్కృతికి మూలమైన చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఆసన్నమైనదని ఇలాంటి సంక్షోభ సమయంలో ఈ వృత్తిని కాపాడాలని చేనేత ఎక్స్పోను ఏర్పాటు చేశామని అందరూ కూడా ఆ విధంగా ఆలోచించి ఈ సంస్కృతికి మూలమైన ఈ చేనేత వృత్తిని కాపాడాలని పాల్గొన్న వక్తులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ , ఏబిపిఎస్ కోశాధికారి కొక్కుల దేవేందర్ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ మాచర్ల రామచందర్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ చిన్నిపొట్ల స్వప్న కోశాధికారి నోముల రేఖ, ఏపీపీఎస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బాసాని పద్మ , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి గుర్రం శ్రావణ్, మహిళ విభాగ సభ్యులు భైరి అమరావతి , కటకం మౌనిక , వుకిపాటి ప్రణీత , ఆడెపు శాంతి , పేరాల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటమి భయంతోనే సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడంలేదు

## బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదని బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి తెలిపారు. లోకల్ బాడీలు లేకపోతే కేంద్రం నుంచి నిధులు రావని తెలిసినా కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లె బాట కార్యక్రమానికి వెళ్లాలన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులతో పల్లె ప్రగతిని నడుపుతోందన్నారు. కాంట్రాక్టర్లు, మంత్రుల కంపెనీలకు ఇవ్వడానికి నిధులు ఉంటాయని.. పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఇవ్వడానికి చేతులు రావని మహేశ్వర రెడ్డి విమర్శించారు. ఎంబీ రికార్డ్ అయిన 12 వందల కోట్ల రూపాయల సర్పంచ్ బిల్లులు ఇంత వరకు రాలేదని.. మిడ్ డే మీల్స్ కార్మికులకు కూడా ఏడు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని మహేశ్వరరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీలో తెలంగాణకు చిన్న నష్టం జరిగినా ఊరుకునేది లేదన్నారు. తెలంగాణ స్పీకర్ కనబడటం లేదని.. ఆయనకు పంపించిన రిజిస్టర్ పోస్టులు తిరిగి వస్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ అడ్రస్ తప్పని.. కావాలనే తిప్పిపంపుతున్నట్లు తెలుస్తోందని మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్పీకర్ తప్పించుకుని తిరిగినా కూడా అసెంబ్లీ సమావేశాల్లో దొరుకుతారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపైన ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తుడు


## రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కశ్మీర్కు ప్రత్యేక అధికారాలు, స్వయం ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించి, ఆర్టికల్ 370 రద్దు కోసం ఉద్యమించి, దేశ సమైక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ గారు అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, థో ప్రధాన్, థో నిషాన్ నహీ ఛలేంగే అంటూ నినదిస్తూ, నెహ్రూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సైద్ధాంతిక కట్టుబాట్లకు అనుగుణంగా అఖండ భారత్ కోసం పోరాటం చేశారని కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370 ను తొలగించి జమ్మూ కాశ్మీర్ను భారతదేశంలో కలపడం ద్వారా దేశాన్ని ఒక బలమైన ఐక్య దేశంగా చూడాలనే డాక్టర్ ముఖర్జీ కలను సాకారం చేసిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలను ఎండగట్టారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ మహనీయుడి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు, కాసం వెంకటేశ్వర్లు గారు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ గారు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అవ్వడంపై రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ స్పందించారు. రెండు రాష్ట్రాల సీఎంలు విభజన సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాజకీయాలు అనేవి కేవలం ఎన్నికల వరకేనని, అన్ని రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని నరంద్ర మోదీ గారు కట్టుబడి ఉన్నారని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ లేఖ రాస్తున్నట్లు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు, మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకుంటూ భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. ఆఖండ భారత నిర్మాణం కోసం దోహదపడ్డ మహనీయుల త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ, నేటి తరానికి, భావితరాలకు వారి జీవిత చరిత్రను తెలియజేసేలా బిజెపి పలు కార్యక్రమాలు చేపడుతోంది. అతి పిన్న వయస్సులోనే శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1934లో కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్-ఛాన్సలర్ అయ్యారు.. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పశ్చిమ బెంగాల్ ఏకమొత్తంగా తూర్పు పాకిస్తాన్లో కలవకుండా, భారతదేశంలో విలీనం చేసేందుకు కృషి చేశారు. ముఖర్జీ చొరవతోనే అక్కడి హిందువులు సురక్షితంగా జీవిస్తున్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జ్ఞాపకార్థం దేశ వ్యాప్తంగా పర్యావరణాన్ని పరిరక్షించుకుని, భావితరాలకు ఆరోగ్య వంతమైన సమాజాన్ని అందించేలా భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తతమతల్లిపేరుతో మొక్కలు నాటేకార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొంటున్నారు.

# పాతబస్తీలో అమిత్ షాపై కేసు

## ఉపసంహరించుకున్న పోలీసులు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి ఎన్నికల ప్రచారంలో కోడ్ ఉల్లంఘించారనే కారణంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాపై నమోదైన కేసును శనివారం చార్మినార్ పరిధిలోని మొఘల్ పురా పోలీసులు ఉపసంహరించారు. ఉద్దేశపూర్వకంగా కోడ్ ఉల్లంఘన జరగలేదని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు వివరించారు. మే 1వ తేదీన పాతబస్తీలో హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవిలతకు మద్దతుగా అమిత్ షా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ సభలో మాధవి లత మాట్లాడుతుండగా.. వేదికపైకి ఇద్దరు బాలికలు వచ్చారు. అమిత్ షా ఆ చిన్నారులను తన వద్దకు రమ్మంటూ సైగ చేయడంతో.. ఆ చిన్నారులు షా వద్దకు వెళ్లారు. ఓ చిన్నారి చేతిలో ఉన్న బ్యానర్పై కమలం పువ్వు గుర్తు.. మరో ఇద్దరు చిన్నారుల చేతిలో ఆప్ కీ బార్ 400 సీట్లు అనే ప్లకార్డ్లు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఎన్నికల నియమాలను ఉల్లంఘించారంటూ బీజేపీ నేతలపై కాంగ్రెస్ పార్టీ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిని పరిశీలించిన ఈసీ.. విచారణ జరపాలంటూ హైదరాబాద్ పోలీసు కమిషనర్కు ఆదేశాలు జారీ చేసింది. దీంతో మొఘల్ పుర పీఎస్లో సెక్షన్ 188 ఐపీసీ క్రింద కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 - యమాన్ సింగ్, ఏ2 - హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత, ఏ3 - కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ఏ4 - రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, ఏ5 -ఎమ్మెల్యే రాజసింగ్ తో పాటు పలువురి పై కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసు కొట్టివేశారు.

# బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా కైర్ స్టార్మర్

## ఎన్నికల్లో 26 మంది భారత సంతతి గెలుపు

## భారత్‌తో కొనసాగిస్తామని వెల్లడి




బ్రిటన్ పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు అనుగుణంగానే గురువారం ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయంతో విజయం సాధించింది. లేబర్ పార్టీ నుంచి ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ గెలుపొందారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీకి సంపూర్ణ ఆధిక్యం దక్కింది. ఈ పార్టీ మెజార్టీ మార్క్‌ను దాటి 360కి పైగా స్థానాలను సొంతం చేసుకోగా.. భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లు దాటింది. సునాక్ మరో దఫా ఎంపీగా విజయం సాధించారు. బ్రిటన్ ను 14 ఏళ్ల పాటు అప్రతిహతంగా ఏలిన కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి ఓటమి తప్పలేదు. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాలి. ముందస్తు అంచనాలలో లేబర్పార్టీ 410 స్థానాలు గెలుస్తుందని, కన్జర్వేటివ్ పార్టీ 131 సీట్లకే పరిమితమవుతుందని తెలిపాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ 400స్థానాల్లో, కన్జర్వేటీవ్ పార్టీ 121స్థానాల్లో ఆధిక్యత చాటాయి. రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌ఎల్పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫేన్, ప్లయిడ్ కమ్రి వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీ పడ్డారు. కన్జర్వేటీవ్ పార్టీకి ప్రజాదరణ ఉన్నప్పటికి తరచూ ప్రధానులు మారడం, ప్రభుత్వ నిర్ణయాలపై సొంత నేతల నుంచి విమర్శలు వ్యక్తమవడంతో ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రతికూలంగా మారాయి.ఇదే సమయంలో ప్రధాని రిషి సునాక్పైన కూడా వ్యతిరేకత తలెత్తింది. ఎన్నికల ప్రచారంలో అస్థిర ప్రభుత్వాన్ని దించేయాలని లేబర్ పార్టీ బలంగా ప్రచారం చేసింది.

ప్రధాన మంత్రి సునక్ ఓటమి తర్వాత కీర్ స్టార్మర్ ఇప్పుడు బ్రిటన్ కొత్త ప్రధాన మంత్రి అయ్యారు. . లేబర్ పార్టీ 14 సంవత్సరాల తర్వాత బ్రిటన్లో అధికారంలోకి వచ్చింది. భారతదేశం-బ్రిటన్ మధ్య సంబంధాల అంశంపై చర్చ జరుగుతోంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ దాదాపు స్థిరంగా ఉన్నాయి. రిషి సునక్ పదవీకాలంలో కూడా సంబంధాలు బాగానే ఉన్నాయి. రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో వాణిజ్యం ఒక ముఖ్యమైన అంశంగా ఉంది. రెండు దేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కోరుకుంటున్నాయి. 2022-23లో రెండు దేశాల మధ్య వాణిజ్యం 20.36 బిలియన్ డాలర్లు కాగా, 2023-24 నాటికి అది 21.34 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్యం అంశం బ్రిటన్లోని రెండు పార్టీల ఎజెండాలో ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కన్జర్వేటివ్ పార్టీ మేనిఫెస్టోలో 'భారత్తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటాం, సాంకేతికత, రక్షణ రంగంలో భారత్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాం' అని పొందుపరిచారు. చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న స్కాచ్ విస్కీపై సుంకాన్ని శాశ్వతంగా తొలగించడం గురించి మ్యానిఫెస్టోలో ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చల ద్వారా భారతదేశంలో బ్రిటిష్ వస్తువులపై సుంకాన్ని తగ్గించాలనే డిమాండ్ కూడా ఉంది.

### భారతదేశంతో సంబంధాలపై

బ్రిటన్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న కైర్ స్టార్మర్.. తమ పార్టీ అధికారంలోకి వస్తే, భారత్తో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేస్తామని, అందులో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా ఉంటుందని తన మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు. బ్రిటీష్ మాజీ ప్రధానమంత్రి కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు బోరిస్ జాన్సన్.. అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంతో స్వేచ్ఛా



వాణిజ్య ఒప్పందానికి 2022 దీపావళికి గడువు విధించారు. కానీ ఇది సాధ్యం కాలేదు. దీనికి సంబంధించి.. లేబర్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కన్జర్వేటివ్లను లక్ష్యంగా చేసుకుంది. దీనికి సంబంధించి తమ పార్టీ బలంగా ఉందని నిరూపించేందుకు ప్రయత్నించింది. బ్రిటన్ ప్రధానిగా కీర్ స్మార్టర్ ఎన్నికైతే భారత్ తో ఇప్పటికే కన్సర్వేటివ్ ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కొనసాగనుంది. కాశ్మీర్పై భారత వ్యతిరేక వైఖరి కారణంగా మాజీ నాయకుడు కార్బిన్ హయాంలో కొంతవరకు దూరమైన భారతీయులతో లేబర్ పార్టీ సంబంధాల్ని తిరిగి పునరుద్ధరించేందుకు స్టార్మర్ పనిచేశారు. ఇది మారిన లేబర్ పార్టీ అని, భారత్ తో ప్రజాస్వామ్యం, ఇతర ఆకాంక్షల విషయంలో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తామని స్టార్మర్ తాజాగా ప్రకటించారు. ఇవన్నీ భారత్ కు అనుకూలించే అంశాలే.

### కొత్త అధ్యాయాన్ని ప్రారంభిద్దాం

ఎన్నికల్లో ఘన విజయం అనంతరం లేబర్ పార్టీ ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ ప్రసంగించారు. బ్రిటన్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న ఆయన తన మద్దతుదారులతో మాట్లాడుతూ ప్రజల తీర్పు మనపై పెద్ద బాధ్యతను ఉ ంచిందన్నారు. కొత్త అధ్యాయాన్ని ప్రారంభిద్దామని, దేశ పునరుద్ధరణ దిశగా పని మొదలు పెడదాం" అని పిలుపునిచ్చారు. 14 ఏళ్ల తర్వాత ఈ దేశ భవిష్యత్తు మళ్లీ కన్పిస్తోందని వ్యాఖ్యానించారు. మీ అందరికి కృతజ్ఞతలని, మన దేశాన్ని మీరు మార్చారని వ్యాఖ్యానించారు.

### ఎవరీ కీర్ స్టార్మర్

కీర్ స్టార్మర్ మాజీ మానవ హక్కుల న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, మ్యూజీషియన్ కూడా. ఆయన వయసు ప్రస్తుతం 61 ఏళ్లు. గత 50 ఏళ్లలో ఈ వయసులో బ్రిటన్ ప్రధానమంత్రి అయిన వ్యక్తిగా స్టార్మర్ నిలిచారు. అంతేగాక పార్లమెంటు ఎన్నికైన తొమ్మిదేళ్లలోనే ప్రధానమంత్రి పదవి చేపడుతుండటం మరో విశేషం. సెప్టెంబరు 2, 1962న జన్మించిన కీర్.. రోడ్నీ స్టార్మర్, లండన్ శివార్లలో ఒక ఇరుకైన ఇంట్లో బాల్యాన్ని గడిపాడు. నిరుపేద కుటుంబం. తండ్రి పనిముట్ల తయారీ కార్మికుడు. తల్లి నర్సు. నలుగురు సంతానంలో రెండోవాడు. కుటుంబాన్ని నిరంతరం అప్పుల బాధ వెంటాడేది. దాంతో ఫోన్ బిల్లును తప్పించుకునేందుకు దాన్ని నెలల తరబడి వాడకుండా పక్కన పెట్టే పరిస్థితి! "కార్మికునిగా ఫ్యాక్టరీలో తన తండ్రి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. అతనికి ముగ్గురు తోబుట్టువులు. లీడ్స్, ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో న్యాయ విద్యను అభ్యసించాడు. అనంతరం వామపక్ష ప్రభావాలు, డిఫెండింగ్ ట్రేడ్ యూనియన్లు, మెక్డొనాల్డ్స్ వ్యతిరేక కార్యకర్తలు, విదేశాల్లోని ఖైదీల మరణ శిక్షలు వంటి వాటిపై దృష్టి సాధించాడు. అనంతరం మానవ హక్కుల న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించాడు. తొలుత 2003లో ఉత్తర ఐర్లాండ్ లోని పోలీసులు- మానవ హక్కుల చట్టంలో చిన్న ఉద్యోగంలో చేరాడు. అయిదేళ్ల తర్వాత లేబర్ పార్టీకి చెందిన గోర్డాన్ బ్రౌన్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో ఇంగ్లాండ్ అండ్ వేల్సు పబ్లిక్ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్గా నియమితుడయ్యాడు.

### సుదీర్ఘకాలం న్యాయవాద వృత్తిలో..

రాజకీయాల్లోకి రాకముందు న్యాయవాద వృత్తిలో సుదీర్ఘకాలం కొనసాగారు. ఆయన ఆధునిక రాజకీయ నాయకులకు భిన్నంగా ఉంటారనే పేరు ఉంది. ఈ ఎన్నికల్లో బ్రిటన్లో రాజకీయాలను తిరిగి సేవలోకి తీసుకురావాలి.. పార్టీ కంటే దేశం ముందు అనే ప్రధాన నినాదాలతో ప్రచారంలో ముందుకు సాగారు. గత 14 ఏళ్లలో కన్జర్వేటివ్ పార్టీ అయిదుగురు ప్రధానులను మార్చిన తీరును ఆయన ప్రచారంలో దుయ్యబట్టారు. ప్రజలు ప్రజలు మార్పును కోరుకుంటే లేబర్ పార్టీకి ఓటు వేయాలని ఎన్నికల్లో ప్రచారం చేశారు. తమ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ ఆరోగ్య సేవ పైన తమ దృష్టి ఉంటుందని చెప్పారు. యూకే భారత్ సంబంధాలను బలోపేతం చేయడం తన విదేశాంగ విధానం ఎజెండాలో కీలక అంశమని గతంలో స్మార్టర్ తెలిపారు. భారత్తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఒకటైన భారత్తో సంబంధాలను పెంచుకోవాలనే ఆశయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు



### భారత్ పై కీర్ స్టార్మర్ ప్రభావం ?

బ్రిటన్ ప్రధానిగా కీర్ స్మార్టర్ ఎన్నికైతే భారత్ తో ఇప్పటికే కన్సర్వేటివ్ ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కొనసాగనుంది. దీన్ని కొనసాగిస్తామని ఇప్పటికే మ్యానిఫెస్టోలో లేబర్ పార్టీ ప్రకటించింది. కాశ్మీర్పై భారత వ్యతిరేక వైఖరి కారణంగా మాజీ నాయకుడు కార్బిన్ హయాంలో కొంతవరకు దూరమైన భారతీయులతో లేబర్ పార్టీ సంబంధాల్ని తిరిగి పునరుద్ధరించేందుకు స్టార్మర్ పనిచేశారు. ఇది మారిన లేబర్ పార్టీ అని, భారత్ తో ప్రజాస్వామ్యం, ఇతర ఆకాంక్షల విషయంలో సన్నిహిత సంబంధాలు కొన సాగిస్తామని స్టార్మర్ తాజాగా ప్రకటించారు. ఇవన్నీ భారత్ కు అనుకూలించే అంశాలే.

### వేణుగానంలో నిపుణుడు

స్టార్మర్కు సంగీతంలో లోతైన ప్రవేశముంది. చాలాకాలం పాటు శాస్త్రీయ శిక్షణ తీసుకున్నారు. ఫ్లూట్, పియానో, వయోలిన్ అద్భుతంగా వాయిస్తారు. కాలేజీ రోజుల్లో ఆయన వేణుగానాన్ని అలా వింటూ ఉండిపోయేవాళ్లమని నాటి మిత్రులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. కాలేజీ రోజుల్లో స్టార్మర్ ఎంతో చురుకైన ఫుట్బాల్ ఆటగాడు కూడా. 2007లో విక్టోరియా అలెగ్జాండర్ను పెళ్లాడారు. ఆమె నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్హెచ్ఎస్)లో ఆక్యుపేషనల్ థెరపిస్ట్. వారికి ఒక కొడుకు, కూతురున్నారు.

### అధికార మార్పిడి ప్రభావం

బ్రిటన్లో రిషి సునాక్ సారథ్యంలోని కన్జర్వేటివ్ల ఓటమి చవిచూసి లేబర్ పార్టీ గద్దెనెక్కడంతో ఈ అధికార మార్పిడి ప్రభావం భారత్పై ఎలా ఉండనుందన్న చర్చ జోరందుకుంది. దానికి భారత వ్యతిరేక, పాక్ అనుకూల పార్టీగా పేరుండటమే ఇందుకు కారణం. 1997లో బ్రిటన్ రాణి ఎలిజబెత్%-%2 భారత పర్యటనకు వచ్చారు. పాలక లేబర్ పార్టీ సలహా మేరకు ముందుగా పాకిస్తాన్లో ఆగడమే గాక, 'ఇరు దేశాలూ కశ్మీర్పై విభేదాలను పరిష్కరించుకో'వాలని పాక్ గడ్డ నుంచి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు తాను మధ్యవర్తిత్వం వహిస్తానంటూ బ్రిటన్ విదేశాంగ మంత్రి రాబిన్ కుక్ నోటి దురుసు ప్రదర్శించడంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది. దీనిపై భారత్ భగ్గుమనడమే గాక, బ్రిటన్ను థర్డ్ రేట్ దేశంగా నాటి ప్రధాని ఐకే గుజ్రాల్ ఛీత్కరించుకునేదాకా వెళ్లింది.

### క్వీన్ ఎలిజబెత్ 2 చేత నైట్ ర్యాంక్ బిరుదు



2008 నుంచి 2013 మధ్య వరకు ఎంపీలు తమ ఖర్చులను దుర్వినియోగం చేయడం, జర్నలిస్టుల ఫోన్ హ్యాకింగ్, ఇంగ్లాండ్లో యువత అల్లర్ల వంటి విచారణలను ఆయన పర్యవేక్షించాడు. తన పనితనంతో క్వీన్ ఎలిజబెత్ 2 చేత నైట్ ర్యాంక్ బిరుదు పొందారు. 50 ఏళ్ల వయసులో కీర్ స్టామర్ రాజకీయాల్లోకి రావడం గమనార్హం. 2015 నార్త్ లండన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ, పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు.స్టార్మర్కు వివాహం కాగా భార్య పేరు విక్టోరియా, ఆమె నేషనల్ హెల్త్ సర్వీస్లో అక్యుపేషనల్ థెరపిస్టా పనిచేస్తుంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం వరకు పనిలో నిమగ్నమయ్యే కీర్.. శని, ఆదివారాలు మాత్రం పూర్తిగా కుటుంబానికి కేటాయిస్తాడు.



2024 యూకే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన, మాజీ హెూం సెక్రటరీ సుయెల్లా బ్రేవర్మాన్ సంచలనం రేపారు. కన్జర్వేటివ్ పార్టీ పరాజయాన్ని మూటగట్టుకున్నప్పటికీ తన ఎంపీ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఫేర్హామ్ అండ్ వాటర్లూవిల్లే నియోజకవర్గం నుండి విజయం సాధించారు. లేబర్కు చెందిన గెమ్మా ఫర్నివాల్పై 6,000 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2015 నుండి ఆమె ఫారెహామ్కు ఎంపీగా ఉన్నారు . అక్టోబర్ 2022-నవంబర్ 2023 వరకు హెూం సెక్రటరీగా పనిచేశారు. తన విజయం గత 14 సంవత్సరాలుగా కన్జర్వేటివ్ పార్టీ పనితీరుపై ప్రజలకు ఆమె క్షమాపణలు చెప్పారు. వాగ్దానాలను నిలబెట్టు కోలేకపోయిందనీ, కన్సర్వేటివ్ పార్టీ ప్రజల్ని నిరాశపరిచిందని వ్యాఖ్యానించారు. పార్టీ తన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### ఓటమికి బాధ్యత వహిస్తున్నా: ప్రధాని రిషి సునాక్



బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఓటమిని ప్రధాని రిషి సునాక్ అంగీకరించారు. ఈ పరాజయానికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్కు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుందని, అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుందని సునాక్ తెలిపారు. ఫలితాల అనంతరం తన సొంత నియోజకవర్గం రిచ్మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్లోని పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని క్షమించమని కోరుతూ, ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించారు. గత 14 ఏళ్లుగా బ్రిటన్లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్లక్రితం ప్రధానిగా రిషి సునాకో ఎన్నికై.. ఈ పదవి చేపట్టిన తొలి భారత సంతతి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. వలసల కట్టడి, ఇతర అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల ప్రచారం సమయంలోనూ సునాక్ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణల్లో సునాక్, ఆయన కన్జర్వేటివ్ పార్టీ రేటింగ్లు పడిపోతూ వచ్చాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా కన్జర్వేటీవ్ పార్టీ ఘోర ఓటమి పాలైంది.

### బ్రిటన్ ఎన్నికల్లో 26 మంది భారత సంతతి ఎన్నిక

బ్రిటన్ లో తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కన్సర్వేటివ్ లు ఓటమిపాలయినా ఇప్పటి వరకు ప్రధానిగా ఉన్న రిషీ సునాక్ తో పాటు పలువురు భారత సంతతి వారు ఈ ఎన్నికల్లో గెలుపొందారు. ఈసారి బ్రిటన్ ఎన్నికల్లో మొత్తం 107 మంది భారతీయ మూలాలున్న నేతలు పోటీ చేశారు. వీరిలో 26 మంది గెలిచారు.

ప్రస్తుతం బ్రిటన్ పార్లమెంట్ లో కేవలం 15 మంది మాత్రమే భారతీయ మూలాలున్న ఎంపీలున్నారు. దీంతో పోలిస్తే మరో 11 మంది ఈసారి అదనంగా ఎన్నికై నట్లయింది. అంతే కాదు బ్రిటన్ లో బ్రిటీష్ ఇండియన్ల ప్రభావం ఏ స్థాయిలో ఉందో ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. గత ఎన్నికల్లో లేబర్ పార్టీకి వ్యతిరేకంగా ఓటేసిన బ్రిటీష్ ఇండియన్లు ఈసారి మాత్రం ఆ పార్టీకి అండగా నిలిచారు.

650 మంది సభ్యులున్న హౌస్ ఆఫ్ కామన్స్ కు జరిగిన ఎన్నికల్లో పలువురు భారతీయ మూలాలున్న వారు గెలుపొందారు. ఇందులో రుషీ సునాక్ తో పాటు ప్రీత్ కౌర్ గిల్, ప్రీతీ పటేల్, గగన్ మొహీంద్రా, కనిష్కా నారాయణ్, నవేందు మిశ్రా, లీసా నందీ ఉన్నారు. సువెల్లా బ్రేవర్మెన్, శివానీ రాజా, తమన్ జీత్ సింగ్ థేసీ ఉన్నారు. వీరిలో పలువురు లేబర్ పార్టీ నేతలు కూడా ఉన్నారు. వీరంతా హౌస్ ఆఫ్ కామన్స్ లో అడుగుపెట్టబోతున్నారు.









## ఫైనల్ మ్యాచ్ వేదికపై ఆదిత్య ఠాక్రే వ్యాఖ్యలు.. బదులిచ్చిన బీసీసీఐ

టీ20 వరల్డ్ కప్పు కైవసం చేసుకుని సొంతగడ్డపై అడుగుపెట్టిన టీమ్‌ఇండియాకు ముంబయి ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. క్రికెట్ అభిమానులతో ముంబయి సముద్ర తీరం జనసంద్రంగా మారింది. దీనిపై హర్షం వ్యక్తం చేసిన శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే.. భవిష్యత్తులో భారత్లో జరగనున్న ఐసీసీ ప్రధాన టోర్నీల ఫైనల్ మ్యాచ్లకు ముంబయి వేదిక కావాలన్నారు. వాటిని ఇక్కడే నిర్వహించాలని బీసీసీఐని కోరారు. ఆదిత్య వ్యాఖ్యలపై తాజాగా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. టీమ్‌ఇండియాపై ముంబయి ప్రజలు చూపిన అభిమానానికి సంతోషిస్తున్నాం. అయితే.. ప్రధాన టోర్నీల ఫైనల్ మ్యాచ్ల కోసం దేశంలోని అన్ని వేదికలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుంది. ఫైనల్ మ్యాచ్ ఎక్కడ జరగాలనేది పూర్తిగా బీసీసీఐ విధానాలకు సంబంధించిన అంశం. ఒక్క నగరానికే ప్రాధాన్యత ఇవ్వాలని అనుకోదు. 1987లో వన్డే వరల్డ్ కప్ కోల్కతాలో జరిగింది. ఆ ప్రాంతాన్ని అదృష్టంగా భావిస్తాం. కానీ, ఫైనల్ మ్యాచ్ ఒక్క నగరంలో మాత్రమే జరగాలని భావించదు అని శుక్లా పేర్కొన్నారు.

ప్రతి మ్యాచ్ కీలకమే..

మాకు ప్రతి మ్యాచ్ కీలకమే. గతంలో ముంబయి వేదికగా సెమీ ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్లు జరిగాయి. అహ్మదాబాద్ మైదానంలోనూ లక్ష మందికి పైగా కూర్చునేందుకు సౌకర్యం ఉంటుంది. మ్యాచ్ ఎక్కడ జరగాలో స్టేడియం సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. అయితే.. ముంబయి ఎప్పుడూ మేం ప్రాధాన్యతనిచ్చే జాబితాలో ఉంటుంది అని శుక్లా వివరించారు.

## టీమిండియా 102 ఆలౌట్...

# జింబాబ్వే సంచలన విజయం

## 116 పరుగుల లక్ష్యఛేదనలో చేతులెత్తేసిన టీమిండియా



- హరారేలో నేడు తొలి టీ20 మ్యాచ్
- కలసికట్టుగా కదంతొక్కిన జింబాబ్వే బౌలర్లు
- చెరో మూడు వికెట్లు తీసిన తెండాయ్ చతారా, కెప్టెన్ సికిందర్ రజా

హరారే: టీ20 ప్రపంచకప్పు సాధించిన టీమ్ ఇండియాకు జింబాబ్వే షాక్ ఇచ్చింది. విజయోత్సాహాల నుంచి బయటపడక ముందే పరాజయాన్ని రుచి చూపించింది. ఐదు టీ20ల సిరీస్లో భాగంగా హరారే () వేదికగా జరిగిన తొలి మ్యాచ్లో జింబాబ్వే ఘన విజయం సాధించింది. 13 పరుగుల తేడాతో భారత్ను ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 19.5 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటయ్యింది.

గిల్, సుందర్ పోరాడినా..

బ్యాటింగ్ ప్రారంభించిన భారత్కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్లోనే బ్రియాన్ బెన్నెట్ బౌలింగ్లో అభిషేక్ శర్మ (0) పరుగులేమీ చేయకుండానే వెనుదిరిగాడు. కెప్టెన్ శుభ్మన్ గిల్ (31; 29 బంతుల్లో 5x4) తొలి డౌన్లో వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ (7)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. అయితే.. ముజరబాని బౌలింగ్లో షాట్కు ప్రయత్నించి ఇన్నోసెంట్ కైయాకు క్యాచ్ ఇచ్చి గైక్వాడ్ పెవిలియన్కు చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్ (2), రింకూ సింగ్ (0), ధ్రువ్ జురెల్ (7) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. సగం ఓవర్ల వరకు క్రీజులో నిలదొక్కుకున్న గిల్ను సికిందర్ బౌల్డ్ చేశాడు. చివర్లో వచ్చిన రవి బిష్ణోయ్ (9), అవేశ్ ఖాన్ (16; 12 బంతుల్లో 3x4) వాషింగ్టన్ సుందర్ (27; 34 బంతుల్లో 1x4, 1x6) పోరాడినా ఫలితం లేకపోయింది. జింబాబ్వే బౌలర్లలో సికిందర్ రజా, తెండాయ్ చెటార చెరో 3 వికెట్లు పడగొట్టగా... బెన్నెట్, ముజరబాని, జొంగ్వే, వెల్లింగ్టన్ తలో వికెట్ తీశారు.

సమష్టిగా జింబాబ్వే..

అంతకుముందు జింబాబ్వే సమష్టిగా రాణించింది. ఓపెనర్ ఇన్నోసెంట్ కైయా (0) డకౌట్గా వెనుదిరిగినప్పటికీ.. వెస్లీ మధ్వీర (21), బ్రియాన్ బెన్నెట్ (22), సికందర్ (17), డియోన్ మైయర్స్ (23), క్లైవ్ మదాండే (29★) కీలక ఇన్నింగ్స్ ఆడారు. క్యాంప్బెల్ (0), వెల్లింగ్టన్ (0) జొంగ్వే (1) నిరాశ పరిచినప్పటికీ.. మిగతా ఆటగాళ్లంతా రాణించడంతో జింబాబ్వే మోస్తరు స్కోరు సాధించింది. భారత్ బౌలర్లలో రవి బిష్ణోయ్ 4 వికెట్లు పడగొట్టగా.. వాషింగ్టన్ సుందర్ 2, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్ చెరో వికెట్ తీశారు. టార్గెట్ చిన్నదే అయినా.. గిల్ మినహా.. టీమ్ ఇండియా కీలక బ్యాట్స్మెన్లంతా వరుసగా పెవిలియన్కు క్యూ కట్టడంతో భారమంతా లోయర్ ఆర్డర్పై పడింది. దీంతో భారత్కు ఓటమి తప్పలేదు.

## ఎన్నో హెచ్చుతగ్గులు చూశా.. నన్ను గేలిచేశారు



దిల్లీ: టీ20 ప్రపంచకప్లో (20 ) విజయఢంకా మోగించిన రోహిత్ సేన.. ప్రధాని మోదీ నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా టీమ్‌ఇండియా హార్దిక్ పాండ్య ప్రధానితో మాట్లాడుతూ.. గత కొద్దినెలలుగా తాను ఎదుర్కొన్న అనుభవాన్ని వెల్లడించాడు. క్రికెట్ అభిమానుల నుంచి ఎదురైన వ్యతిరేకత గురించి చెప్పాడు. మోదీతో సంభాషించిన వీడియో ప్రస్తుతం వైరల్గా మారింది. అందులో ఏముందంటే..

గత ఆరు నెలల్లో ఎన్నో జరిగాయి. హెచ్చుతగ్గులను చవిచూశా. కొందరు నన్ను గేలిచేశారు. వీటన్నింటికి నేనిచ్చే సమాధానం ఆటతోనే ఉండాలని భావించా. అందుకోసం నేను దృఢంగా ఉండాలని, కష్టపడి పనిచేయాలని నమ్మాను. ఎలాంటి పరిస్థితి అయినా పోరాడడం ఆపకూడదని నమ్ముతాను. నాకు కెప్టెన్, జట్టు నుంచి మద్దతు అందింది. ఫైనల్ మ్యాచ్లో చివరి ఓవర్లో బౌలింగ్ చేసే అవకాశం లభించింది. సూర్యకుమార్ క్యాచ్ తర్వాత మేం సంబరాలు చేసుకున్నాం. మళ్లీ వెంటనే డౌట్ వచ్చి.. ఇంతకీ క్యాచ్ పట్టావా? లేదా? సూర్యను అడిగాం అంటూ మైదానంలో జరిగిన విషయాన్ని చెప్పగానే మోదీ సహా అందరూ నవ్వేశారు. అది గేమ్ ఛేంజర్గా మారిందని, జట్టు ఒత్తిడిని తగ్గించిందని తెలిపారు.

మాటలు పడిలేచిన కెరటం... పాండ్య

టీ20 ప్రపంచకప్పు భారత్ గెల్చుకోవడంలో కీలక పాత్ర పోషించాడు హార్దిక్. బ్యాటింగ్, బౌలింగ్లో రాణించాడు. ఈ మెగా టోర్నీలో నిలకడగా బౌలింగ్ చేసి 8 మ్యాచుల్లో 11 వికెట్లు తీశాడు. 151.57 స్ట్రయిక్ రేట్తో 144 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. దీనికి ముందు ఐపీఎల్లో అతడి ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రోహిత్ స్థానంలో హార్దిక్కు ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ అప్పజెప్పడంతో ఆ జట్టు, హిట్మ్యాన్ అభిమానులు తీవ్ర అసంతృప్తి ప్రదర్శించారు. అతడి సారథ్యంలో జట్టు కూడా పేలవ ప్రదర్శనతో చివరి స్థానంలో నిలిచింది. వ్యక్తిగతంగానూ హార్దిక్ విఫలమైన సంగతి తెలిసిందే. ప్రపంచకప్ ప్రదర్శనతో తిట్టిననోళ్లే పొగుడుతున్నాయి.

## నువ్వు ఒక్కసారి కూడా వరల్డ్ కప్ గెలవలేదు..

### మైకెల్ వాన్‌కు రవిశాస్త్రి గట్టి కౌంటర్



టీ20 వరల్డ్ కప్ టోర్నీ నిర్వాహకులు భారత్కు అనుకూలంగా వ్యవహరించారని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై భారత మాజీ కోచ్ రవిశాస్త్రి స్పందిస్తూ గట్టి కౌంటర్ ఇచ్చాడు. ఇటీవల జరిగిన టీ20 వరల్డ్ కప్ విజేతగా టీమ్‌ఇండియా నిలిచింది. సెమీ ఫైనల్లో రోహిత్ సేన.. ఇంగ్లాండ్ను ఓడించి ఫైనల్కు చేరిన విషయం తెలిసిందే. దీంతో 2022 సెమీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. బార్బడోస్లో జరిగిన ఫైనల్ మ్యాచ్లో దక్షిణాఫ్రికాను భారత జట్టు మట్టికరిపించి టీ20 ప్రపంచ కప్పి చేజిక్కించుకుంది.

దక్షిణాఫ్రికాతో జరిగిన మరో సెమీస్లో అఫ్గానిస్థాన్ ఓటమిపాలైన అనంతరం వాన్ మాట్లాడాడు. టోర్నమెంట్ షెడ్యుల్ను ప్రస్తావిస్తూ.. నిర్వాహకులు భారత్కు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపించాడు. అఫ్గాన్ ఆటగాళ్లు సెమీస్ కోసం ట్రినిడాడ్కు వెళ్లాల్సిన విమానం నాలుగు గంటలు ఆలస్యమైందని తెలిపాడు. దీంతో వారికి ప్రాక్టీస్ చేసే సమయం కూడా దొరకలేదన్నాడు. ఐసీసీ.. భారత్కు అనుకూలంగా వ్యవహరించిందని వాన్ ఆరోపించడంపై రవిశాస్త్రి గట్టిగానే స్పందించాడు. మైకెల్ వాన్ ఏది పడితే అది మాట్లాడుతాడు. అతని మాటలను భారత్లో ఎవరూ పట్టించుకోరు. సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్ ఎందుకు విఫలమైందనే దానిపై అతడు దృష్టిపెడితే మంచిది. భారత్ నాలుగు ట్రోఫీలు సాధించింది. ఇంగ్లాండ్ రెండు సార్లు కప్పు గెలిచింది. కానీ, మైకెల్ వాన్ ఒక్కసారైనా ప్రపంచ కప్ సాధించలేదు అని రవిశాస్త్రి కౌంటర్ ఇచ్చాడు.

## అంబానీ సంగీత్ వేడుకలో రోహిత్ శర్మ..

## కన్నీటి పర్యంతమైన నీతా అంబానీ!



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా సంగీత్ కార్యక్రమం నిర్వహించగా.. రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీ20 ప్రపంచకప్ విజేతలు, ముంబై ఇండియన్స్ ప్లేయర్స్ అయిన రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలకు అరుదైన గౌరవం లభించింది. సంగీత్ వేడుక వేదికపైకి ఈ ప్రపంచకప్ విజేతలను నీతా అంబానీ సాదరంగా ఆహ్వానించగా.. అక్కడున్న ప్రముఖులంతా చప్పట్లతో వారిని అభినందించారు. దాంతో ఆ ప్రాంగణమంతా టీమిండియా నినాదాలతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా వారి విజయాన్ని ప్రశంసిస్తూ నీతా అంబానీ కన్నీటి పర్యంతమయ్యారు.

# సెమీస్‌లో అర్జెంటీనా



హూస్టన్: కోపా అమెరికా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా సెమీఫైనల్కు దూసుకెళ్లింది. శుక్రవారం హోరాహోరీగా సాగిన క్వార్టర్స్ పోరులో పెనాల్టీ షూటౌట్లో మెస్సి బృందం 4–2 గోల్స్తో ఈక్వెడార్ను ఓడించింది. నిర్ణీత సమయంలో స్కోరు 1–1తో సమమైంది. 35వ నిమిషంలో లిసానోర్డ్ బంతిని నెట్లోకి పంపి అర్జెంటీనాకు ఆధిక్యాన్ని అందించాడు. అక్కడి నుంచి ఈక్వెడార్ కూడా స్కోరు సమం చేయడానికి గట్టిగానే పోరాడింది. 62వ నిమిషంలో లభించిన పెనాల్టీ కిక్కు రోడగ్రో వృథా చేసి ఈక్వెడార్ను నిరాశపరిచాడు. మ్యాచ్ ఇంజురీ సమయంలోకి వెళ్లడంతో అర్జెంటీనాదే విజయంగా కనిపించింది. కానీ చివరి సెకన్లలో కెవిన్ గోల్ కొట్టి స్కోరు సమం చేశాడు. దీంతో మ్యాచ్ పెనాల్టీ షూటౌట్కు మళ్లింది. షూటౌట్లో తొలి ప్రయత్నంలో మెస్సి బంతిని బార్కు కొట్టడంతో అర్జెంటీనా ఒత్తిడిలో పడింది. కానీ జులియన్, అలెక్సిస్, గొంజాలో, ఒటాండీ సఫలం కావడంతో అర్జెంటీనా విజయాన్ని అందుకుంది. ఈక్వెడార్ తరఫున జాన్, జార్డీ మాత్రమే గోల్స్ కొట్టగలిగారు. అర్జెంటీనా గోల్కీపర్ మార్టినెజ్ మెరుపు డైవ్లతో రెండు షాట్లను ఆపి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

స్విస్తో ఇంగ్లాండ్ క్వార్టర్స్ నేడే

రాత్రి 9.30 నుంచి

డసెల్డార్ఫ్ (జర్మనీ): యూరో ఫుట్బాల్ టోర్నీలో మరో ఆసక్తికర పోరు! క్వార్టర్ఫైనల్లో స్విట్జర్లాండ్తో ఇంగ్లాండ్ తలపడబోతోంది. ప్రీక్వార్టర్స్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇటలీని ఇంటికి పంపిన స్విస్ జట్టు జోరు మీదుంది. కానీ మేనేజర్ సౌత్గేట్ సారథ్యంలో ఓ పెద్ద టోర్నీలో ఇప్పటికే మూడుసార్లు క్వార్టర్స్కు వచ్చిన ఇంగ్లాండ్ రెండింట్లో గెలిచింది. ఓ మేజర్ టోర్నీలో మూడోసారి మాత్రమే క్వార్టర్స్కు వచ్చిన స్విస్.. ఈసారి మరో అడుగు ముందుకేయాలనే ఉత్సాహంతో ఉంది. రాత్రి 12.30కు ఆరంభమయ్యే మ్యాచ్లో తుర్కియేతో నెదర్లాండ్స్ ఢీకొంటుంది.

# చరిత్ర మారలేదు



గత 36 ఏళ్లలో ప్రపంచకప్ సహా ఏ టోర్నీలోనూ జర్మనీ చేతిలో ఓటమే ఎరుగని చరిత్ర స్పెయిన్ది. కానీ ఈసారి యూరోలో జర్మనీ నిలకడ చూసి.. స్పెయిన్కు దీటుగానే నిలుస్తుందని, గెలిచినా ఆశ్చర్యం లేదని అన్నారు విశ్లేషకులు. జర్మనీపై మళ్లీ స్పెయిన్దే పైచేయి యూరో సెమీస్లోకి ప్రవేశం 119వ నిమిషంలో మెరినో మెరుపు గోల్ హాంబర్గ్ గత 36 ఏళ్లలో ప్రపంచకప్ సహా ఏ టోర్నీలోనూ జర్మనీ చేతిలో ఓటమే ఎరుగని చరిత్ర స్పెయిన్ది. కానీ ఈసారి యూరోలో జర్మనీ నిలకడ చూసి.. స్పెయిన్కు దీటుగానే నిలుస్తుందని, గెలిచినా ఆశ్చర్యం లేదని అన్నారు విశ్లేషకులు. అయితే పోటీ అయితే బాగానే ఇచ్చింది కానీ.. విజయాన్ని మాత్రం రుచి చూడలేకపోయింది జర్మనీ. ప్రత్యర్థిపై ఆధిపత్యాన్ని, టోర్నీలో అజేయ రికార్డును కొనసాగిస్తూ స్పెయిన్ యూరో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. రెండు మేటి జట్ల మధ్య పోరు అంచనాలకు తగ్గట్లే సాగింది. ఇరు జట్లూ అత్యంత హోరాహోరీగా తలపడ్డాయి. ఆటగాళ్లు ప్రాణం పెట్టి పోరాడారు. అయితే చివరికి ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ స్పెయినే 2–1తో పైచేయి సాధించింది. సొంతగడ్డపై జర్మనీకి గుండెకోత తప్పలేదు. నిర్ణీత సమయంలో 1–1తో సమమై స్కోరు ఇంకో నిమిషంలో అదనపు సమయం ముగియనుండగా కూడా అలాగే ఉండడంతో.. ఫలితం షూటౌట్లోనే తేలుతుందని అంతా అనుకున్నారు. కానీ అదనపు సమయం ముగియబోతుండగా.. మైకెల్ మెరినో అద్భుతం చేశాడు. 119వ నిమిషంలో ఓల్మో అందించిన క్రాస్ను హెడర్తో అద్భుత రీతిలో గోల్ పోస్టులోకి నెట్టేసిన మెరినో స్పెయిన్ను సంబరాల్లో ముంచెత్తాడు. చివరి గోల్లో తన వంతు పాత్ర పోషించడమే కాక.. 51వ నిమిషంలో గోల్తో ఓల్మో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. స్టార్ ఆటగాడు పెడ్రి గాయంతో వైదొలగడంతో 8వ నిమిషంలో సబ్స్టిట్యూట్గా వచ్చిన ఓల్మో.. కుడి వైపు నుంచి యమాల్ అందించిన చక్కటి పాస్ను సద్వినియోగం చేస్తూ 15 మీటర్ల దూరం నుంచి మెరుపు వేగంతో కొట్టిన షాట్కు జర్మనీ గోల్ కీపర్ నుంచి సమాధానం లేకపోయింది. జర్మనీ తరఫున ఏకైక గోల్ను 89వ నిమిషంలో ఫ్లోరియన్ విజ్ సాధించాడు.

ఓటమి లేకుండా క్వార్టర్స్ చేరిన రెండు ఉత్తమ జట్ల మధ్య మ్యాచ్ అంచనాలకు తగ్గట్లే ఆరంభం నుంచి రసవత్తరంగా సాగింది. రెండో నిమిషంలోనే అవకాశం సృష్టించుకున్న స్పెయిన్ ఆధిక్యంలోకి వెళ్లేలా కనిపించింది కానీ.. పెడ్రి బాక్స్ అవతలి నుంచి కొట్టిన షాట్ను న్యూర్ అడ్డుకున్నాడు. ఆ తర్వాత ఇరు జట్లు గట్టిగానే గోల్ దాడులు చేశాయి. స్పెయిన్ ఎక్కువ అవకాశాలు సృష్టించుకున్నప్పటికీ.. జర్మనీ రక్షణ శ్రేణి గొప్ప నైపుణ్యం చూపించడంతో గోల్ నమోదు కాలేదు. 8వ నిమిషంలో క్రూస్ ఢీకొట్టడంతో కింద పడ్డ స్టార్ ఆటగాడు పెడ్రి.. నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడడం స్పెయిన్కు ఎదురు దెబ్బ తగిలినట్లయింది. కానీ అతడి స్థానంలో వచ్చిన ఓల్మో ఆ లోటును కనిపించనివ్వలేదు. 35వ నిమిషంలో అతను గోల్ కోసం గట్టి ప్రయత్నమే చేశాడు. 23 మీటర్ల నుంచి ఓల్మో కొట్టిన బలమైన షాట్ను న్యూర్ ఎడమ వైపు దూకుతూ అద్భుతంగా ఆపాడు. మరోవైపు ప్రత్యర్థి గోల్ పోస్టుపై జర్మనీ తక్కువ దాడులే చేసినా.. ఆ జట్టే మొదట ఆధిక్యంలోకి వెళ్లేలా కనిపించింది. స్టార్ ఆటగాడు హావర్ట్జ్కు గోల్ చేయడానికి రెండు మంచి అవకాశాలు లభించాయి. 21, 35 నిమిషాల్లో అతడి షాట్లను స్పెయిన్ గోల్కీపర్ సైమన్ సమర్థంగా అడ్డుకున్నాడు. ప్రథమార్ధం గోల్ లేకుండా ముగిసిపోగా.. ద్వితీయార్ధం ఆరంభమైన కొన్ని నిమిషాలకే ఓల్మో గోల్తో స్పెయిన్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత స్కోరు సమం చేసేందుకు జర్మనీ ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆ జట్టు ఆశలు నీరుగారిపోతున్న సమయంలో ఫ్లోరియన్ విజ్ స్కోర్ చేశాడు. జట్టంతా సమష్టిగా కదిలి ఈ గోల్ సాధించింది. సహచరుడి నుంచి కుడివైపు బంతిని అందుకున్న కిమిచ్ తలతో దాన్ని ఫ్లోరియన్ విజ్ వైపు నెట్టగా.. అతను తన ముందున్న స్పెయిన్ డిఫెండర్లకు, గోల్ పోస్టు ముందున్న సైమన్కు చిక్కకుండా కళ్లు చెదిరే రీతిలో గోల్ కొట్టాడు. దీంతో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్లక తప్పలేదు. ఆధిక్యం కోసం తర్వాత ఇరు జట్లూ తీవ్రంగా ప్రయత్నించినా.. ఫలితం లేకపోయింది.


# ప్రీక్వార్టర్స్‌లో బదోసా



లండన్: స్పెయిన్ అమ్మాయి పౌలాబదోసా వింబుల్డన్లో దూసుకెళ్తోంది. మూడో రౌండ్లో ప్రత్యర్థి నుంచి కాస్త పోటీ ఎదురైనా నిలిచిన ఆమె ఈ టోర్నీలో ప్రీక్వార్టర్స్లో ప్రవేశించింది. శుక్రవారం మహిళల సింగిల్స్ మూడో రౌండ్లో అన్సీడెడ్ బదోసా 7–6 (8–6), 4–6, 6–4తో 14వ సీడ్ కసత్కినా (రష్యా)పై గెలిచింది. తొలి సెట్లో ప్రత్యర్థి నుంచి కాస్త ప్రతిఘటనను ఎదుర్కొన్న బదోసా.. ఆ తర్వాతి నుంచి విజృంభించి ఆడింది. కీలక సమయాల్లో బ్రేక్లు సాధించి విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలో 44 విన్నర్లు కొట్టింది. ఏడోసీడ్ పౌలిని (ఇటలీ) కూడా ముందంజ వేసింది. రెండో రౌండ్లో ఆమె 7–6 (7–4), 6–1తో ఆండ్రెస్క్యూ (కెనడా)ను ఓడించింది. తొలి సెట్ను టైబ్రేకర్ వరకు తీసుకెళ్లిన ఆండ్రెస్క్యూ.. రెండో సెట్లో పౌలిని ధాటికి తేలిపోయింది. మరో మ్యాచ్లో కొకోగాఫ్ (అమెరికా) 6–4, 6–0తో కర్టాల్ (బ్రిటన్)ను చిత్తు చేసి ప్రీక్వార్టర్స్లో అడుగుపెట్టింది. వోజ్నియాకి (డెన్మార్క్), కొలిన్స్ (అమెరికా) కూడా రెండో రౌండ్ దాటారు. వోజ్నియాకి 6–3, 2–6, 7–5తో లెలా ఫెర్నాండెజ్ (కెనడా) ఆట కట్టించగా.. కొలిన్స్ 6–3, 6–4తో గాల్ఫి (ఇటలీ)ని ఓడించింది.

అల్కరాస్ ముందుకు: టైటిల్ ఫేవరెట్ కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్) వింబుల్డన్లో చెమటోడ్చాడు. చాలా కష్టంగా ప్రీక్వార్టర్స్లో అడుగుపెట్టాడు. అయిదు సెట్ల పాటు సాగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో అల్కరాస్ 5–7, 6–2, 4–6, 7–6 (7–2), 6–2తో టియాఫో (అమెరికా)ను అధిగమించాడు. తొలి సెట్ నుంచే అల్కరాస్కు ప్రత్యర్థి నుంచి గట్టిపోటీ ఎదురైంది. టియాఫో ఎక్కడా తగ్గకపోవడంతో సెట్ టైబ్రేకర్కు వెళ్తుందేమో అనిపించింది. కానీ 12వ గేమ్లో అల్కరాస్ సర్వీస్ బ్రేక్ చేసిన టియాఫో సెట్ గెలిచాడు. కానీ అల్కరాస్ పుంజుకున్నాడు. తన శైలిలో దూకుడుగా ఆడి సెట్ గెలిచి నిలిచాడు. ఆ తర్వాతి రెండు సెట్లలో ఇద్దరూ చెరొకటి గెలవడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే అయిదో సెట్లో విజృంభించిన అల్కరాస్ ప్రత్యర్థికి ఎక్కువ అవకాశం ఇవ్వలేదు. 5–2తో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన అతడు.. ఎనిమిదో గేమ్లో సర్వీస్ నిలబెట్టుకుని విజయాన్ని అందుకున్నాడు. ఈ మ్యాచ్లో అల్కరాస్ 16 ఏస్లు, 55 విన్నర్లు కొట్టాడు. మరోవైపు దిమిత్రోవ్ (బల్గేరియా), టామీ పాల్ (అమెరికా) కూడా ప్రీక్వార్టర్స్ చేరారు. పదో సీడ్ దిమిత్రోవ్ 6–3, 6–4, 6–3తో మోన్ఫిల్స్ (ఫ్రాన్స్) పోరాటానికి తెరదించగా.. పన్నెండో సీడ్ పాల్ 6–3, 6–4, 6–2తో బబ్లిక్ (కజకిస్థాన్)పై గెలిచాడు. జ్వెరెవ్ (జర్మనీ) 6–2, 6–1, 6–4తో గిరాన్ (అమెరికా)పై నెగ్గి మూడో రౌండ్ చేరాడు. పురుషుల డబుల్స్లో యుకి బాంబ్రి–ఒలివెటి (ఫ్రాన్స్) జంట పోరాటం ముగిసింది. రెండో రౌండ్లో యుకి ద్వయం 6–4, 4–6, 3–6తో క్రావిట్జ్–పయిట్జ్ (జర్మనీ) జంట చేతిలో ఓడింది.

# ఇద్దరు సీఎంల భేటీలో తెలుగు చిత్ర పరిశ్రమ సమస్యలపై చర్చించాలి




ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో సమావేశమవుతున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలపై వారు చర్చించనున్నారు. ఈ సమావేశంలో తెలుగు చిత్ర పరిశ్రమ సమస్యలను సైతం పరిష్కరించేలా చర్చ జరగాలని కోరారు టీఎఫ్ సీసీ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్. ఈ మేరకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు గారు, రేవంత్ రెడ్డి గారు సమావేశమై ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చలు జరపడం ఆహ్వానించదగ్గ విషయం. ఇదే సందర్భంలో తెలుగు చిత్ర పరిశ్రమ గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగాలని కోరుకుంటున్నాను. ఒక సీనియర్ నిర్మాతగా, దర్శకుడిగా నేను వారి దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురావాలని భావిస్తున్నా. తెలుగు సినిమా పరిశ్రమలో యూఎఫ్ వో, క్యూబ్ వంటి డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్ల రేట్లు నిర్మాతలకు భారంగా మారాయి. ఇతర రాష్ట్రాల్లో రెండు మూడు వేలు ఉన్న యూఎఫ్ వో, క్యూబ్ రేట్లు మన దగ్గర పది నుంచి పదిహేను వేల దాకా వసూలు చేస్తున్నారు. ఇండస్ట్రీలోని కొందరు పెద్దలు ఈ కంపెనీలకు అడ్వైజర్లుగా ఉండి ఈ వ్యాపారానికి సపోర్ట్ చేస్తున్నారు. ప్రపంచం గర్వించేలా ఎదుగుతున్న తెలుగు సినిమాకు మాత్రం ఇతర రాష్ట్రాల కంటే క్యూబ్, యూఎఫ్ వో ఎక్కువ వసూలు చేస్తున్నాయి. దీనిపై గతంలో నేను నిరాహారదీక్ష చేశాను. అయినా మార్పు రాలేదు. గతంలో 50 వేలకు ఒక ప్రింట్ చొప్పున పది ప్రింట్లు కొంటే నిర్మాతకు అదే సరిపోయేది. చిన్న సినిమాలకు థియేటర్స్ దొరకడం లేదు. మెయిన్ సెంటర్స్ లో థియేటర్స్ కు రెంట్ సిస్టమ్ ఉంది. ఇది చిన్న నిర్మాతలకు తమ సినిమాల రిలీజ్ టైమ్ లో ఇబ్బందిగా మారుతోంది అన్నారు.



# 'డార్లింగ్' కంప్లీట్ ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్ ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో నిర్మాత చైతన్య రెడ్డి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ముందుగా మీకు కంగ్రాట్స్. హను-మాన్‌తో పెద్ద సక్సెస్ ని అందుకున్నారు. నిర్మాతగా జర్నీ ఎలా వుంది?**

థాంక్ యూ. హనుమాన్ పీపుల్ సక్సెస్. మేము ఫలితం ఆశించకుండా మా ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు గొప్ప విజయాన్ని ఇచ్చారు. ఈ రోజుకి కూడా చాలా మంది 'సన్డేస్ వస్తే మా పిల్లలు హనుమాన్ తప్పకుండా చూస్తారు' అని చెబుతుంటారు. ఇది దేవుడు మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాం.

**హనుమాన్ తర్వాత డార్లింగ్ లాంటి స్క్రిప్ట్ చేయడం ఎలా అనిపించింది ?**

ఇది హనుమాన్ రిలీజ్‌కి ముందే షూట్ కూడా స్టార్ట్ అయిపోయింది. ఈ సబ్జెక్ట్ కి డైరెక్టర్, ప్రొడ్యూసర్ ముందు కనెక్ట్ అయ్యారు. వాళ్ళది లవ్ మ్యారేజ్, మాది లవ్ మ్యారేజ్. మ్యారేజ్ అయి పద్నాలుగేళ్ళ తర్వాత లైఫ్ చాలా రొటీన్ అయిపోతుంది. సినిమాకి వెళ్ళడం కూడా ఒక పనిగా చూస్తాం. మొదట్లో ఎలా వున్నాం.. పిల్లలు వచ్చాక జీవితంలో బిజీ అయిపోయిన తర్వాత ఎలా ఉంటున్నాం.. ఈ పాయింట్ డైరెక్టర్ అశ్విన్ చెప్పినప్పుడు చాలా కనెక్ట్ అయ్యాం. కంటెంట్ విన్న వెంటనే ఓకే అన్నాం. ఈ జనరేష్ కి అర్ధమేయ్యేలాగ హ్యూమర్, ఫన్ ఎలిమెంట్స్ తో ఫ్యామిలీ, యూత్ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా తీర్చిదిద్దాం. 'డార్లింగ్' అందరికీ కనెక్ట్ అయ్యే ఎంటర్ టైనర్.

**ఈ కథకు ప్రియదర్శి, నభా నటేష్ తీసుకోవడానికి కారణం?**

హీరోకి చాలా ఇన్నోసెంట్, సింపుల్ బ్యాక్ గ్రౌండ్ వుండాలి. హీరోయిన్ హైఫై, సోషల్ లైఫ్ యాక్టివ్ గా వుండాలి. హీరో హీరోయిన్ కి ఈక్వెల్ ఇంపార్టెన్స్ వుండే క్యారెక్టర్స్. ఈ పాత్రలకు ప్రియదర్శి, నభా పెర్ఫెక్ట్ యాప్ట్ ని భావించాం. ఈ పాత్రలలో లీనమావ్వడానికి రిహర్శల్స్ కూడా చేశారు. చాలా హార్డ్ వర్క్ చేశారు.

**డార్లింగ్ చాలా క్యాచి టైటిల్ కదా ?**

మొదట వైదిస్ కొలవరి అనే టైటిల్ అనుకున్నాం. అయితే హనుమాన్ సక్సెస్ తర్వాత మాకు టైటిల్ ప్రాముఖ్యత తెలిసింది. వైదిస్ కొలవరి అంటే కేవలం యూత్ కే అర్ధమౌతుంది. తర్వాత కొన్ని టైటిల్స్ అనుకున్నాం. చివరికి డార్లింగ్ కి ఫిక్స్ అయ్యాం. అయితే డార్లింగ్ పేరుతో ఇప్పటికే సినిమా వుంది. అప్పుడు వై దిస్ కొలవరి ని ట్యాగ్ లైన్ గా పెట్టాం. ఎమోషన్, ఎంటర్ టైన్మెంట్ బ్లెండ్ అయిన మూవీ ఇది. ఇది కంప్లీట్ ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్.

**డార్లింగ్ సబ్జెక్ట్‌కి యూనివర్సల్ అప్పీల్ వుంది. హనుమాన్ నిర్మాతలుగా మీరు పాన్ ఇండియా పరిచయం అయ్యారు. ఈ సినిమాని కేవలం తెలుగుకే పరిమితం చేయడానికి కారణం ?**

మొదట తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులకు నచ్చి ఆదరిస్తే.. ఇంకా పెద్ద కాస్ట్ తో రీమేక్ చేయాలనే ఆలోచన వుంది.

## 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' సాంగ్



వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్ పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ సాంగ్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ప్రేమించానే పిల్లా సాంగ్ ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి బీట్స్ తో లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఎట్రాక్షన్ ని తీసుకొచ్చాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. మల్లికార్జున్ ఎన్ డీవోపీ గా, అవినాష్ గుర్లింక ఎడిటర్ గా పని చేస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని సమకూరుస్తున్నారు. బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. రాజేష్ రామ్ బాల ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

# అందాల 'ఓ భామ'కి పుట్టిన రోజు శుభాకాంక్షలు



జో సినిమాతో పరిచయమై యువత హృదయాలు దోచుకున్న మాళవిక మనోజ్. ఇప్పుడు సుహాస్ సరసన ప్రేమకథా చిత్రం అయిన 'ఓ భామ అయ్యో రామ'లో నటిస్తుంది. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే మొదలైంది. వి ఆర్ట్స్ అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తళ్లపు రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడుగా చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్న మాళవిక మనోజ్ పుట్టినరోజు కావడంతో తనకి విషెస్ చెప్తూ, చిత్ర యూనిట్ ఒక పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఒక కొలనులో పింక్ కలర్ పడవ మీద తామర పువ్వుల మధ్యలో హీరోయిన్ మాళవిక మనోజ్ క్యూట్‌గా నుంచున్న ఫోస్ ని రిలీజ్ చేశారు. మరో సారి ఈ అందాల భామ యువత హృదయాలను దోచుకోవడానికి తెలుగులో 'ఓ భామ అయ్యో రామ'తో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# "కలి" టీజర్



యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటించిన సినిమా "కలి". ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్రరెడ్డి సమర్పణలో "రుద్ర క్రియేషన్స్" సంస్థ నిర్మించింది. శివ శేషు రచించి దర్శకత్వం వహించారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ డ్రామా కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ తుది దశకు చేరుకుంది. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా టీజర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్.

## టైమ్స్ స్క్వేర్ మీద 'బంగారు బొమ్మ' సందడి

టాలెంట్‌ను ప్రదర్శించేందుకు ప్రస్తుతం ఎన్నో మార్గాలు, సాధనాలున్నాయి. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు. యంగ్ యాక్టర్స్, మ్యూజిషియన్స్, ఆర్ట్ మీద ఫ్యాషన్ ఉన్న వాళ్లంతా కూడా రకరకాల మాధ్యమాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ప్రస్తుతం ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌కు ఎక్కువగా క్రేజ్ ఉంటోంది. స్టార్ హీరో, హీరోయిన్లు సైతం ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌పై దృష్టి పెడుతున్నారు. తెలుగులో ఇండిపెండెంట్ ఆల్బమ్స్ తక్కువగా వస్తుంటాయి. ఎం.సి.హరి, ప్రొజాక్‌లు నటించిన బంగారు బొమ్మ అనే ఇండిపెండెంట్ ఆల్బమ్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ పాటను ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ విడుదల చేశారు. ఈ పాటను ఎం.సి.హరి, ప్రొజాక్‌లు రాయడమే కాకుండా స్వయంగా ఆలపించారు. వేదం వంశీ ఈ పాటను కంపోజ్ చేశారు. ఈ క్రేజీ ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రణీత్ నెకురి నిర్మించారు. ఈ ఆల్బమ్‌లోని విజువల్స్, కాన్సెప్ట్ అన్నీ కూడా బాగున్నాయి. ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం చంద్రబోస్ మాట్లాడుతూ.. ' బంగారు బొమ్మ అనే ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను ఎం.సి.హరి, ప్రొజాక్‌లు రాయడమే కాకుండా స్వయంగా ఆలపించారు. వేదం వంశీ బాణీ కట్టారు. ప్రస్తుతం ఇలాంటి ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌కి ఎక్కువగా క్రేజ్ ఏర్పడింది అని అన్నారు.



# "బడ్డీ" నుంచి 'ఫీల్ ఆఫ్ బడ్డీ'



అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. జూలై 26న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'ఫీల్ ఆఫ్ బడ్డీ' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను హిప్ హాప్ తమిళ కంపోజ్ చేసి ఐరా ఉడుపితో కలిసి పాడారు. సాయి హేమంత్ లిరిక్స్ అందించారు. 'చూసాలే ఊసాలే నాలో నీ కలనే...దాచాలే దాచాలే నాలో ఆ కలనే..అంటూ హార్ట్ టచింగ్ గా ఈ పాట సాగుతూ ఆకట్టుకుంది.

# దేశీ బార్బీ డాల్

ఖుషీ కపూర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయన్‌గా ఎంట్రీ ఇవ్వడానికి ముందే అమ్మడు ఫాలోయింగ్ లోపీక్స్ కి చేరేలా ఉంది. ఇప్పటికే అమ్మడి ఖాతాలో మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇదంతా హీరోయిన్ కాక ముందే..ఇక నటిగా ఎంట్రీ ఇచ్చిన తర్వాత మామ్ ఇమేజ్ తో ఇంకే స్థాయికి రీచ్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టా అనేది బాలీవుడ్ భామలకు ప్రచారం పరంగా ఓ వెపన్ లా మారిపోయింది. ఈజీగా తమని తాము ఎలా ప్రచారం చేసుకోవాలో? తెలివైన భామలుగా వాళ్లను చెప్పొచ్చు. ఇప్పటికే ఖుషీ హాట్ హాట్ అందాలతో ఎన్నో ఫోటోలను పోస్ట్ చేసింది. వాటిలో సంప్రదాయ షూట్లు వెతికితే దొరకడం కష్టం. అలాటి ఖుషీ కపూర్ నుంచి ఊహించని ట్రీట్ అందేసింది. తాజాగా అమ్మడు పింక్ సారీలో పరిమళించిన తీరు చూస్తే వావ్ అనాల్సిందే. ఆ రేంజ్ లో ఖుషీ కవ్వించేస్తోంది. పింక్ సారీపై మ్యాచింగ్ బ్లౌజు ధరించి ఆ చీరకే వన్న తీసుకొచ్చింది. పింక్ డిజైన్ పై సన్నని మెరుపు మరింత అందంగా ప్రొజెక్ట్ చేస్తుంది. ఇక బ్లౌజ్ ని రెగ్యులర్ డిజైన్ కి భిన్నంగా డిజైన్ చేసింది. స్లీవ్స్ ని కవర్ చేస్తూ షోల్డర్ ని ఫ్రీ చేసింది. నెక్..చెవులకు ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ మరింత అందంగా మలిచాయి. మొత్తంగా ఖుషీ నుంచి ఇదొక ఫ్రెష్ ఫీల్ నిండిన పిక్ అనొచ్చు. గతంలోనూ చీరందంలో మురిపించింది. కానీ పింక్ సారీ ప్రత్యేకత ఎంతైనా ఆ రంగుకే సొంత కదా. ప్రస్తుతం ఖుషీ కపూర్ నటిగా బిజీ అవుతుంది. కరణ్ జోహార్ బ్యానర్ లోనే అమ్మడు హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తోంది.





**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**